తులసీ రామాయణం
1008 పంక్తులలో
(సంక్షిప్త రామచరితమానస్)

సంపాదకులు
ఓంప్రకాష్ గుప్తా
అనువాదకులు
సి. కామేశ్వరి
ఆర్. ఉమా

శ్రీ రామ చరిత భవన్
హుస్టన్, యు. ఎస్. ఎ.

తులసీ రామాయణం
1008 పంక్తులలో
(సంక్షిప్త రామచరితమానస్)

సంపాదకులు

ఓంప్రకాష్ గుప్తా

అనువాదకులు

సి. కామేశ్వరి

ఆర్. ఉమా శర్మ

శ్రీ రామ చరిత భవన్,
హ్యూస్టన్, యు. ఎస్. ఎ.

ప్రకాశకులు

శ్రీ రామ చరిత భవన్
హుస్టన్, యు. ఎస్. ఎ.

Publisher
Shri Ram Charit Bhavan
12436 FM 1960 W. Pmb#140,
Huston, TX 77065

© 2023 తులసి రచించిన రామచరితమానస్ లోని అంశాలు తప్ప మిగతా అన్ని అంశాల పైన ప్రకాశకుల వద్దకు సర్వాధికారాలు సురక్షితముగా ఉన్నవి.

ప్రథమ సంస్కరణ 2023

ISBN: 978-1-960627-01-8

పుస్తకంలోని సమస్త అధికారాలు సంపాదకులు వద్దకు భద్రపరిచి ఉన్నాయి. పుస్తకం కానీ పుస్తకంలోని ఎ అంశమైనా కానీ పునః ప్రస్తుతీకరణ కు స్వీకృతి లేదు. యాంత్రికముగా కానీ ఎలక్ట్రానిక్ మాధ్యమములో కానీ, ఎలాంటి సమాచారము స్వీకరించటానికి లిఖితపూర్వకంగా ఆదేశం పొందకుండా చేయడానికి వీలు లేదు. కేవలం సమీక్షకులు మాత్రమే సమీక్షకు సంబంధించిన అంశాలను దృఢపరుచుకోగలరు.

సమర్పణ

ఈ సంకలనాన్ని నేను నా స్వర్గీయ తండ్రిగారైన శ్రీ కళ్యాణ్ ప్రసాద్ రాంజీలాల్ అగర్వాల్ మరియు నా తల్లి త్రివేణి గార్ల చరణ కమలాలలో సమర్పించుకుంటున్నాను. వారు ఇరువురు రాముని భక్తులు. వారు ఇప్పుడు మన మధ్యలో లేకున్నా వారి వల్ల కలిగిన రామ భక్తి నాకు సదా ప్రేరణ కలిగిస్తూ ఉంటుంది.

ఓంప్రకాష్ గుప్తా

అనువాదకులుగా మా అనుభవం - రెండు మాటల్లో

గోస్వామి తులసీదాసు గారు నాలుగు వందల యాభై సంవత్సరాల పూర్వం శ్రీ రామచరితమానస్ ను రచించారు. వాల్మీకి ద్వారా రచించబడిన శ్రీ రామాయణం తులసీదాసు గారి రామచరితమానస్ కి ప్రేరణ అని చెప్పాలి. తులసీదాస్ గారు రామాయణాన్ని అవధి భాషలో రచించారు. ఆ కాలంలో అవధి భాషలో రచించిన ఆ గ్రంథాన్ని చదివిన ప్రజలు శ్రీరాముని ఆదర్శంగా భావించసాగారు.

కాలం పరివర్తన చెంది మనము ఈ నాడు 21వ శతాబ్దం లో అడుగు పెట్టాము. సాంకేతిక ప్రగతి భాటలో ఎంతో వృద్ధి చెందుతున్న మనము, తాంత్రిక పరమైన ఆలోచనలు పెంచుకుని వాటి వల్ల ముఖ్యంగా మన నైతిక విలువలు, సంస్కృతి దెబ్బ తినే పరిస్తితిని చేరుకున్నాము. ఈ ముప్పు నుంచి భూమండలాన్ని రక్షించేందుకు ఎంతో మంది మహానుభావులు తనదైన రీతిలో మార్పు కొరకు ప్రయత్నించసాగారు. ఇదే సందర్భంలో మన ముందుకు వచ్చారు – "శ్రీ ఓంప్రకాష్ గుప్తా" గారు శ్రీరాముని ప్రేరణతో గోస్వామి తులసీదాసు రచించిన రామాయణం యొక్క సంక్షిప్త రూపాన్ని రచించారు. ముందు తరం వారు ఈ సంక్షిప్త రామాయణాన్ని చదివి, బ్రహ్మ స్వరూపుడైన శ్రీరాముని కథను తెలుసు కొనడానికి, అర్థం చేసుకోవడానికి, ప్రయత్నిస్తారన్నది సత్యము.

ఈ పుస్తకాన్ని తెలుగు రూపం లోనికి అనువదించు సౌభాగ్యం దొరకడం శ్రీరామునికి మా మీద ఉన్న కృప వల్ల మాత్రమే సాధ్యమైంది. అంతేకాక ఓం గారికి మా పట్ల ఉన్న విశ్వాసం కూడా ఇందుకు కారణం అని చెప్పాలి. వారు మమ్మల్ని, ఈ మహత్తర యజ్ఞం లో వినియోగించి నందుకు ఇది మాకు దొరికిన ప్రసాదం గా భావిస్తూ మా సంతోషాన్ని వ్యక్తం చేసుకుంటున్నాము. జయ్ శ్రీరామ్!

సి. కామేశ్వరి, హైదరాబాద్
ఆర్. ఉమా శర్మ, బెంగళూరు

ప్రస్తావన

సత పంచ చౌపాయి మనోహర జని జో నర ఉర ధరై.
దారుణ అబిద్య పంచ జనిత బికార శ్రీ రఘుబర హరై.

(మానస్ 7.130.X15-X16)

ఎవరైతే ఐదు లేక ఏడు చౌపాయిలను హృదయంగం చేసుకుంటారో, వారికి ఐదు రకాల అవిద్యలు నుండి వచ్చే వికారాల నుండి శ్రీ రాముడు ముక్తి ని కలిగిస్తాడు.

రామచరితమానస్ చివరిలో గోస్వామి ఈ చౌపాయిని ప్రస్తావించారు. 'సత్ పంచ్' అనే పదానికి, విద్వాంసులు తమ ఆలోచనల ప్రకారముగా విశ్లేషణ చేశారు. సత్ పంచ్ కు అనేక అర్థాలు ఉన్నాయి, అందులో ఒకటి ఏడు ఐదు. తులసీదాస్ బహుశా, ఏ వ్యక్తి అయినా రామచరితమానస్ ఐదు లేక ఏడు పంక్తులను హృదయంలో ధరిస్తే అన్ని రకమైన దోషాలు నుండి ముక్తి పొందుతాడు, అని అన్నారు. రాబోయే కాలంలో మనుషులకు రామచరితమానస్ సంపూర్ణముగా చదివే సమయం దొరక్కపోతే, కనీసం ఐదు లేక ఏడు పంక్తులను చదివి తమ జీవితాన్ని మలచుకోవచ్చని, ఆయన ముందు చూపు తో తెలుసుకున్నారు.

గోస్వామి గారి ఈ పంక్తుల తో ప్రేరణ పొంది, మానవుడు తీరికలేక ఉన్నాడు, ఒకవేళ సంక్షిప్త రామాయణం లభ్యం అవుతే ఆధునిక సమాజానికి, రాబోయే కాలంలో అది ఉపయోగ కరముగా ఉంటుందని నేను మనసులో అనుకున్నాను. ఈ ఆలోచన పరిణామమే మీ సేవలో ఈ తులసీదాస్ 1008 పంక్తుల లో క్లుప్తంగా ప్రస్తావించాను. గీతా ప్రెస్ ద్వారా ప్రచురించ బడ్డ రామచరితమానస్ లో12,587 పంక్తులు ఉన్నాయి. (ఇందులో సంస్కృతంలో రాసిన శ్లోకాల లెక్క లో లేవు). అందువల్ల ఈ మానస్ మూల పుస్తకము కు ఎనిమిది శాతమే. పాఠకులు తమ జీవితంలో కొంత తీరిక చేసుకో గలిగి దీన్ని చదువుతారు అని నేను ఆశిస్తున్నాను. ఈ సంకలనం లో 1008 పంక్తులను జతపరిచి దానికి అతి సరళమైన తెలుగు అనువాదాన్ని ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకం చివరిలో శ్రీరామాయణ హరతి, శ్రీ రాముని స్తుతి, పుస్తకంలో వచ్చిన పాత్రుల సంక్షిప్త వివరణ కూడా ఇవ్వడం జరిగింది.

రామచరితమానస్ లోప్రతి పదము లక్ష-కోటి సార్లు వ్రాయడము, చదవడము జరిగాయి. అందుకు ప్రతి పదము ఒక మంత్రముగా భావించవచ్చు. లక్షల కొద్ది వర్ణాలు,

వెయ్యికు పైన పంక్తుల నుండి కొన్నిటినే ఎలా జతపర్చాలి, అది కూడా ఒక సవాలే. ఈ సంకలనంలో దిగువ మాటలను విశేషంగా దృష్టిలో పెట్టుకోవడం జరిగింది:

1. మానస్ కథలో జరిగిన ముఖ్య ఘట్టాల క్రమము భద్రముగా ఉండాలి.
2. యథా ప్రకారముగా ముఖ్య సంఘటనలు క్లుప్తముగా నైనా చెప్పగలగాలి.
3. ప్రసంగాల మధ్య సంబంధాలు యథాప్రకారంగా ఉండి, కథ నిర్విరాముగా ఉండాలి.
4. ప్రతి 7-8 చౌపాయి తరువాత ఒక దోహా, సోర్ఠా ఉండాలి.
5. ఇంకో ఛందస్సు (దోహా, చౌపాయి, సోర్ఠా కా కుండా) ప్రయోగ బడితే దాని వెంటనే ఇంకో దోహా/ సోర్ఠా రావాలి.

పాఠకుల బృందాని కి చేతులు జోడిస్తు ఒక విన్నపం చేస్తున్న, ఈ సంక్షిప్త రామాయణాన్ని గోస్వామి తులసీదాస్ గార్ల చే రచించిన రామచరితమానస్ కి పర్యాయంగా భావించవద్దు. నా దృష్టిలో రామచరితమానస్ కి సాటి లేదు. ఈ సంక్షిప్త రామాయణం ప్రేరణతో మీరు సంపూర్ణ రామచరితమానస్ ని చదివి ఆస్వాదిస్తారని నా ఒక చిన్న ఆశ. ఈ పుస్తకం ద్వారా మీ మనసులో రామచంద్రుని జీవన గాథను విస్తృతంగా చదవాలనే జిజ్ఞాస కలగాలని, ఈ పుస్తకం ఒక్క ముఖ్య ఉద్దేశం.

ఈ సంక్షిప్త రామాయణాన్ని సంకలించాలనే నా ప్రేరణకు ప్రభువు రాముడు అందించిన అదృష్టముగా భావిస్తున్నాను. తులసీ బాబా లేకుంటే రామచరితమానస్ ఉండేదే కాదు. బాబాకు కోటి-కోటి ప్రణామాలు. నేను ఆయోవా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఫిలిప్స్ లట్ గెంద్రఫ్ కు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. ఆయన నాకు రామాయణ గురువర్యులు. నా మనసులో కలిగే ప్రతి సందేహాన్ని నిస్సంకోచంగా ఆయనను అడిగితే ఆయన దానిని సద్గురువు లాగా సలహాలు అందించేవారు, తక్షణమే నాకు దిశ నిర్దేశం చేసేవారు. నా గౌరవనీయులైన భ్రాత శ్రీ సత్యదేవ్ గారికి, ఆయన రామాయణంలో ప్రగాఢ విద్వాంసుడు, ఆయనకు నేను ఎప్పటికీ ఋణపడి ఉంటాను. ఈ సంకలన మొదటి డ్రాఫ్ట్ లో ప్రతి అక్షరము ఆయన చదివి అనేకానేక అమూల్యమైన సూచనలు అందించారు. నేను పండిత్ ప్రభుదయాల మిశ్రా, తమ్ముడు శ్రీ రామ లక్ష్మణ్ గుప్తా, డాక్టర్ రామ్ గోపాల్ సింహ, శ్రీమతి ఉషా మేహరా, డాక్టర్ ఆరతి లోకేష్, శ్రీ నిరంజన్ శర్మ, ప్రొఫెసర్ గ్యాన్ ప్రకాష్ శాస్త్రి, సుశ్రీ వినీతా మిశ్రా, శ్రీమతి అల్కా ప్రమోద మరియు అనేక మిత్రులకు, నా హితేషులకు ఎప్పుడు ఋణపడి ఉంటాను, వారి సహకార సహాయోగాలు తో నేను ఈ యజ్ఞాన్ని పూర్తి చేసుకో గలిగాను. నా అన్నయ్య శ్రీ బలరామ ఠక్రాల్ గారికి విశేషంగా కృతజ్ఞతలు ఆయన హిందీ-

ఆంగ్ల డ్రాఫ్టులను పదేపదే చదివి, సమయాన్నుసారముగా తన సూచనలు అందించారు, ఈ యజ్ఞంలో వారు భాగస్వాములే.

తెలుగు అనువాదం చేసిన సి. కామేశ్వరి, ఉమా శర్మ గార్లకి అశేష ధన్యవాదాలు. చాలా ఉత్సాహముగా, సమయానికి ఈ అనువాదాన్ని వారు మన ముందుకు తీసుకువచ్చారు. శ్రీమతి మీనా రాణి గారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను, ఆమె ఇచ్చిన సలహాలు తో సకాలంలో ఈ అనువాదము మనకు లభించింది.

నా తమ్ముడైన డాక్టర్ శివప్రసాద్ అగర్వాల్ గూర్చి నేను ఎంత చెప్పినా తక్కువే, లక్ష్మణుని వలె తను నాకు అనునిత్యం సహకారాలు అందిస్తూ ఉంటాడు. ప్రభు రాముడు నీకు ఎల్లప్పుడూ సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

చివరకు సాకేత వాసులైన నా తల్లిదండ్రులకు, గురువులకు పాదాభివందనాలు చేస్తున్నాను. వారి ఆశీర్వాదం తో నేను జీవితంలో చేయదలుచుకున్నవి అన్నీ సంభవం అవుతున్నాయి. ఈ పుస్తక ప్రచురణలో అచ్చుతప్పులు లేకుండా ఉండాలని ఎంతో ప్రయత్నం చేశాను, ఒకవేళ ఏ తప్పు ఉన్న దానికి నేనే బాధ్యుడను, నన్ను క్షమించాలని నా ప్రార్ధన. 'తులసీ రామాయణం 1008 పంక్తులలో', గూర్చి మీ సలహాలు అందిస్తారని ఎదురు చూస్తూ ఉంటాను. జైసీతా [సియా] రామ!

ఓంప్రకాష్ గుప్తా
శ్రీ రామ చరిత భవన్, హుస్టన్

మానస్ వరుసకు సంజ్ఞామానం

మానస్ లోని ప్రతి వరుసకు ఒక ప్రత్యేక చిహ్నం కేటాయించబడింది, తద్వారా దానిని సులభంగా సూచించవచ్చు. ఈ సంకేతంలో మూడు భాగాలు ఉన్నాయి. మొదటి భాగం కాండ సంఖ్య, రెండవ దోహా/సోర్ఠా క్రమ సంఖ్య మరియు మూడవ వరుస సంఖ్య, మరియు పద్యాల రకాన్ని చెబుతాయి.

కాండ క్రమ సంఖ్య

1. బాల కాండ 2. అయోధ్యాకాండ 3. అరణ్యకాండ 4. కిష్కింధాకాండ
5. సుందర కాండ 6. లంకా కాండ 7. ఉత్తరకాండ

పద్యాల రకం సంఖ్య

D దోహ్, **S** సోర్ఠా, **C** చౌపాయి, **X** ఛంద

ఉదాహరణ:

1. సియా రమ్మయ సబ జగ జానీ. కరవు ప్రాణం జారీ జుగ పానీ. 1.8.C2
   ఈ వరుస బాలకాండ లోని దోహ్ 7 మరియు 8 మధ్య ఉంటుంది.
   ఈ దోహ్ 7 తర్వాత రెండవ వరుస మరియు ఇది ఒక చౌపాయి
2. సింహ రవని ఇత ఉత చితవ ధీర బిర బల పుంజ. 6.18D2
   ఈ వరుస లంకకాండ లోని 18వ దోహ్ లో రెండవ వరుస
3. ప్రణవు పవన కుమార ఖల బన పావక జ్ఞాన ఘున. 1.17.S1
   ఈ వరుస బాల కాండ లోని 17వ సోర్ఠా యొక్క మొదటి వరుస.
4. సత పంచ చౌపాయ మనోహర జని జో నర ఉర ధరై. 7.130.X15
   ఈ వరుస ఉత్తరకాండ లోని దోహ్ 129 మరియు 130 మధ్య ఉంది. ఇది దోహ్ 129 తర్వాత 15వ వరుస మరియు పద్యం.

తులసీ మానస్ మహిమ

తులసి లేకుంటే నేను, రాముని విస్మరించేవాడిని.
దేవుడు ఎదుట నిలుచున్న, గుర్తించలేకున్నవాడిని.

వేదాలను మథనం చేసి మానస్ జగత్తుకు అందించారు.
తులసి-కృప సీత అర్ధాంగి గల, ప్రభు లభ్యం అయ్యారు.

సహస్ర అష్ట పంక్తులలో, మానస్ సారాంశమును ఎదుట ఉంచాను.
నచ్చిన చొ, అదృష్టం గా భావించుకుంటాను.

ప్రభు కృప తో, మహా ప్రసాదం అందించాను.
తప్పులు ఉన్న చో సరిదిద్దుకుంటాను.

'ఓం' శరణం వేడుకుంటాను, భక్తి ప్రసాదించమంటాను.
తులసీ బాటలో నడుచుకుంటాను, కృప నాపై ఉంచమంటాను.

బాల కాండ

1 జో సుమిరత సిధి హెూయి గన నాయక కరిబర బదన. 1.0a.S1
2 కరవు అనుగ్రహ సోయి బుద్ధి రాసి సుభ గున సదన. 1.0a.S2

ఎవరిని స్మరించుకుంటే సర్వ కార్యాలు సిద్ధిస్తాయో, ఆ గణనాధుడు అందమైన గజముఖము కలిగిన వాడు, బుద్ధి కి భాండాగారము, శుభ గుణాలను ఇచ్చే వాడు, ఆ గణేష్ మహరాజ్ కృప నా పట్ల ఉండాలని కోరుకుంటున్నాను.

3 మూక హెూయి బాచాల పంగు చఢయి గిరిబర గహన. 1.0b.S1
4 జాసు కృపా సో దయాల ద్రవవు సకల కలి మల దహన. 1.0b.S2

ఎవరి కృపతో మూగివాడు వాచాలుడుకాగలడో, అవిటివాడు పర్వతారోహణ చేయగగలడో, ఈ కలియుగములో పాపాలను నాశనం చేసే, ఆ దయామయుడు నాపై దయ తలచాలి.

5 నీల సరోరుహ స్యామ తరున అరున బారిజ నయన. 1.0c.S1
6 కరవు సో మమ ఉర ధామ సదా క్షీరసాగర సయన. 1.0c.S2

నీలి కమలం వలే ఘన శ్యాముడైన, ముకుళి కృతమైన ఎరుపు కమల పువ్వు వలె నేత్రాల తో, క్షీరసాగరములో సదా శయనించే వారు, ఆ పరమపిత శ్రీ నారాయణుడు నా హృదయంలో నివశించాలి.

7 కుంద ఇందు సమ దేహ ఉమా రమన కరునా అయన. 1.0d.S1
8 జాహి దీన పర నేహ కరవు కృపా మర్దన మయన. 1.0d.S2

కుందపుష్పము, చంద్రుని వలే శ్వేత శరీరము కలిగిన వాడు, పార్వతి ప్రియుడు, దయామయుడు, దీనుల పట్ల స్నేహభావం కలిగిన వాడు, కామదేవుని మర్ధనం చేసిన శంకర భగవానుడు నాపై దయ తలచాలి.

9 బందవు గురు పద కంజ కృపా సింధు నరరూప హరి. 1.0e.S1
10 మహామోహ తమ పుంజ జాసు బచన రబి కర నికర. 1.0e.S2

నేను శ్రీ గురు చరణాలకు వందనాలు చేసుకుంటాను. ఆయన కృపా సముద్రము, మరియు మనిషి రూపంలో శ్రీకృష్ణుడు. ఆయన మాటలు, అంధకారాన్ని నాశనము చేసే సూర్యకాంతము.

11 సీయ రామమయ సబ జగ జానీ. కరవు ప్రనామ జోరి జుగ పానీ. 1.8.C2
12 కరన చహవు రఘుపతి గున గాహా. లఘు మతి మోరి చరిత అవగాహా. 1.8.C5

ఈ ప్రపంచంలో సర్వత్రా శ్రీ సీతారాములు వ్యాపించి ఉంటారు. నేను రెండు చేతులు జోడించి వారికి ప్రణామము చేసుకుంటున్నాను. నేను శ్రీ రఘునాధుని గుణాలను వర్ణించాలని అనుకుంటున్నాను కానీ నా బుద్ధి చాలా చిన్నది, ఆయన చరిత్ర అగాధము.

13 ఏహి మహ రఘుపతి నామ ఉదారా. అతి పావన పురాన శ్రుతి సారా. 1.10.C1
14 మంగల భవన అమంగల హారీ. ఉమా సహిత జేహి జపత పురారీ. 1.10.C2

ఈ కథలోని రఘునాధుని ఉదారస్వరూపం అత్యంత పవిత్రము, అది వేద పురాణాల సారాంశము. ఆయన పేరు మంగళకరము, అమంగళాన్ని దూరం చేసేది. ఉమామహేశ్వరులు ఈ నామాన్ని జపిస్తూ ఉంటారు.

15 ప్రనవు పవనకుమార ఖల బన పావక గ్యానధన. 1.17.S1
16 జాసు హృదయ ఆగార బసహిం రామ సర చాప ధర. 1.17.S2

నేను పవనపుత్ర హనుమాన కు ప్రణామము చేస్తాను, ఆయన దుష్ట రూపంలో ఉన్న వనాన్ని భస్మం చేయగలిగే స్తోమత ఉన్న అగ్నిస్వరూపుడు. ఆయన పరిపూర్ణ జ్ఞానము కలిగిన వాడు, ఆయన హృదయం అనే మందిరంలో ధనస్సు ధరించే ప్రభు రాముడు ఉంటాడు.

17 సాదర సివహి నాయి అబ మాథా. బరనవు బిసద రామ గున గాథా. 1.34.C3
18 సంబత సోరహ సై ఏకతీసా. కరవు కథా హరి పద ధరి సీసా. 1.34.C4

నేను ఆదరభావంతో శివునికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. శ్రీరామునిలో పరిపూర్ణంగా ఉన్న గుణాలను నిర్మలమైన కథను చెప్తాను. శ్రీ హరిచరణాలలో నా శిరస్సును దాల్చి సంవత్ 1631లో ఈ కథను ప్రారంభిస్తున్నాను.

19 నౌమీ భౌమ బార మధుమాసా. అవధపురీం యహ చరిత ప్రకాసా. 1.34.C5
20 రామచరితమానస ఏహి నామా. సునత శ్రవన పాయియ బిశ్రామా. 1.35.C7

చైత్రమాసము నవమి థితి, మంగళవారము, అయోధ్యలో ఒక చరిత్ర ప్రత్యక్షమైంది. అదే 'రామచరితమానస్'. ఈ చరితను విని శ్రోతలకు శాంతి కలుగుతుంది.

21 రామచరితమానసముని భావన. బిరచేవు సంభు సుహావన పావన. 1.35.C9
22 రచి మహేస నిజ మానస రాఖా. పాయి సుసమవు సివా సన భాషా. 1.35.C11

మునులకు ప్రియమైన పవిత్రమైన రామచరితమానస్ ని సాక్షాత్తు ఆ మహేశ్వరుడే రచించారు. ఈ గ్రంథము ఋషులు-మునులకు అత్యధిక ప్రియమైనది. మహేశ్వరుడు దీన్ని రచించి, తన మనసులో భద్రపరచుకున్నారు, అవకాశం దొరికినప్పుడు పార్వతీదేవికి వినిపించారు.

23 తాతేం రామచరితమానస బర. ధరేవు నామ హియ హేరి హరషి హర. 1.35.C12
24 కహవు కథా సోయి సుఖద సుహాయి. సాదర సునహు సుజన మన లాయి. 1.35.C13

శివుడు తన హృదయంలో దీన్ని జతపరుచ్చుకుని, అత్యంత ప్రసన్నంగా ఈ రచనకు 'రామచరితమానస్' అనే నామకరణము చేశారు. ఈ సుఖమైనా, అందమైన కథ నేను నీకు చెబుతాను. ఓ సజ్జనులారా! మీరు ఆదర భావం కూడిన మనస్సు తో పూర్తిగా వినండి.

25 మంగల భవన అమంగల హారీ. ద్రవవు సో దసరథ అజిర బిహారీ. 1.112.C4

మంగళ స్వరూపమైన, అమంగళన్ని హరించేవారు, దశరథ మహారాజు ప్రాంగణంలో క్రీడలు చేసేవారు, ప్రభు రాముడు నాపై కృపా దృష్టి ఉంచాలి.

26 అవధపురీం రఘుకులమని రావూ. బేద బిదిత తేహి దసరథ నావూ. 1.188.C7

ఒకప్పుడు అవధపురిలో రఘుకుల శిరోమణి దశరథుడు అనే మహారాజు ఉండేవారు. ఆయన పేరు వేదాలలో కూడా ప్రసిద్ధి గాంచింది.

27 కౌసల్యాది నారి ప్రియ సబ ఆచరన పునీత. 1.188.D1
28 పతి అనుకూల ప్రేమ దృఢ హరి పద కమల బినీత. 1.188.D2

కౌసల్య తదితర ప్రియమైన రాణులు ఎంతో పవిత్ర ఆచరణ కలిగిన వారు. వారు చాలా వినయముగా, పతికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉండేవారు, వారికి శ్రీ హరి చరణాలలో అత్యధిక ప్రేమ కలిగి ఉండేది.

29 ఏక బార భూపతి మన మాహీం. భై గలాని మోరేం సుత నాహీం. 1.189.C1

ఒక మారు రాజుకు మనసులో తనకి పుత్రులు లేరని గ్లాని భావం కలిగింది.

30 నిజ దుఖ సుఖ సబ గురహి సునాయవ్రు. కహి బసిష్ఠ బహుబిధి సముఝాయవ్రు. 1.189.C3
31 ధరహు ధీర హెూయిహహిం సుత చారీ. త్రిభువన బిదిత భగత భయ హారీ. 1.189.C4
తన సుఖదుఖాలను గురు వశిష్ఠుడికి చెప్పాడు. గురువు తనకి ఎన్నో మార్లు బోధపరిచారు. “ఓ రాజా! ధైర్యం వహించు, నీకు నలుగురు కుమారులు కలుగుతారు, వారు ముల్లోకాలలో ప్రసిద్ధి గాంచి, భక్తుల భయాన్ని దూరం చేసే వారు అవుతారు.”

32 సృంగీ రిషహి బసిష్ఠ బోలావా. పుత్రకామ సుభ జగ్య కరావా. 1.189.C5
33 ఏహి బిధి గర్భసహిత సబ నారీ. భయి హృదయ హరషిత సుఖ భారీ. 1.190.C5
అప్పుడు ముని వశిష్ఠుడు, ఋష్యశృంగి ఋషిని పిలిపించి, మహారాజ దశరథుడు తో శుభమైన పుత్రకామేష్టి యజ్ఞాన్ని నిర్వహించారు. దాని ఫలితంగా అందరూ రాణులు గర్భవతులై, హృదయంలో అత్యధిక సంతోషము కలిగి ఎంతో సుఖాన్ని పొందారు.

34 నౌమీ తిథి మధు మాస పునీతా. సుకల పచ్ఛ అభిజిత హరిప్రీతా. 1.191.C1
35 మధ్యదివస అతి సీత న ఘామా. పావన కాల లోక బిశ్రామా. 1.191.C2
పవిత్ర చైత్రమాసం శుక్లపక్షం నవమి తిథి రోజు మధ్యాహ్న సమయం లో, దేవునికి ప్రియమైన ముహూర్తం. ఆ సమయంలో ఎక్కువ చలి లేదు, ఎక్కువ ఎండలేదు. ఈ పవిత్ర సమయంలో ముల్లోకాలలో శాంతి కలిగి ఉంది.

36 భయ ప్రగట కృపాలా దీనదయాలా కౌసల్యా హితకారీ. 1.192.X1
37 హరషిత మహతారీ ముని మన హారీ అద్భుత రూప బిచారీ. 1.192.X2
38 లోచన అభిరామా తను ఘనస్యామా నిజ ఆయుధ భుజ చారీ. 1.192.X3
39 భూషన బనమాలా నయన బిసాలా సోభాసింధు ఖరారీ. 1.192.X4
ఈ సమయములో దీనులు-దుఖాత్ముల కు దయ కలిగించే మాత కౌసల్యని హితము కలిగించే కృపామయడు ప్రభువు ఉద్భవించారు. ఋషులు-మునుల మనసులో కష్టాలను హరించే ఈ అద్భుత రూపాన్ని చూసి తల్లి చాలా సంతోషించింది. మేఘ శ్యామ శరీరము నేత్రాలకు ఆనందము కలిగించింది. అస్త్ర-శస్త్రాలు కలిగిన బుఝుస్కందములు అందముగా ఉన్నాయి, వారు అనేక ఆభరణాలు, వనమాల ధరించి ఉన్నారు. ఇలాంటి శోభను కలిగిన, రాక్షసులను సంహరించే దేముడు ఉద్భవించారు.

40 బిప్ర ధేను సుర సంత హిత లీన్హ మనుజ అవతార. 1.192.D1
41 నిజ ఇచ్చా నిర్మిత తను మాయా గున గో పార. 1.192.D2

బ్రాహ్మణులూ, గోవులు, దేవతలు, సాధువుల కోసమే దేముడు మానవ రూపంలో అవతరించారు. ఆయన శరీరము ఆయన కోరికతో ఉద్భవించింది. వారు స్వయాన్న మాయా, గుణాలకు, ఇంద్రియాలకు అతీతంగా ఉన్నారు.

42 దసరథ పుత్రజన్మ సుని కానా. మానహు బ్రహ్మానంద సమానా. 1.193.C3
43 జాకర నామ సునత సుభ హెూయి. మోరేం గృహ ఆవా ప్రభు సోయి. 1.193.C5

మహారాజా దశరథుడు, పుత్ర జన్మ సమాచారము విని, బ్రహ్మానందంలో మునిగిపోయారు, మనసులో ఎన్నో ఆలోచనలు వచ్చాయి, ఎవరి పేరు వింటే మంగళకరమవుతుందో ఆ ప్రభువే నా ఇంట్లో ఉద్భవించారు అని అనుకున్నారు.

44 కైకయసుతా సుమిత్రా దోవూ. సుందర సుత జనమత భైం ఓవూ. 1.195.C1

తక్కిన రాణులు కైకేయి, సుమిత్రలు కూడా అందమైన పుత్రులకు జన్మ నిచ్చారు.

45 నామకరన కర అవసరు జానీ. భూప బోలి పఠయీ ముని గ్యానీ. 1.197.C2
46 సో సుఖ ధామ రామ అస నామా. అఖిల లోక దాయక బిశ్రామా. 1.197.C6

రాజా దశరథుడు కొన్ని రోజులు పిమ్మట నామకరణం చేయుటకు జ్ఞాని అయినా ముని వశిష్ఠుడని ఆహ్వానించారు. గురువశిష్ఠుడు అన్నారు, "ఎవరైతే సుఖాన్ని కలిగిస్తారో, ముల్లోకాలలో శాంతి కలిగిస్తాడో అతడే 'రాముడు'."

47 బిస్వ భరన పోషన కర జోయీ. తాకర నామ భరత అస హెూయీ. 1.197.C7
48 జాకే సుమిరన తేం రిపు నాసా. నామ సత్రుహన బేద ప్రకాసా. 1.197.C8

"సంసార భారాన్ని పోషించేవాడు 'భరతుడు'. ఎవరి పేరు స్మరిస్తేనే శత్రువులు నాశనం అవుతారో, వేదాలలో ప్రసిద్ధి గాంచిన, అతడే 'శత్రుఘ్నుడు' అవుతాడు."

49 లచ్చన ధామ రామ ప్రియ సకల జగత ఆధార. 1.197.D1
50 గురు బసిష్ఠ తేహి రాఖా లఛిమన నామ ఉదార. 1.197.D2

శుభ లక్షణాలు కలిగిన వాడు, రామునికి అతి ప్రియమైన సమస్త విశ్వమునకు ఆధారము, అత్యంత ఉదార స్వరూపుడైన వారికి గురువశిష్ఠులు వారు 'లక్ష్మణుడు' అని నామకరణం చేశారు.

51 బారేహి తే నిజ హిత పతి జానీ. లఛిమన రామ చరన రతి మానీ. 1.198.C3
52 భరత సత్రుహన దూన భాయీ. ప్రభు సేవక జసి ప్రీతి బడాయీ. 1.198.C4

చిన్ననాటి నుండే రాముడు తనకు హితముగా ఉంటాడని మరియు తనని స్వామిగా భావించి, లక్ష్మణుడు అతని చరణాలలో అత్యంత ప్రీతి భావము తో ఉండేవాడు. భరత శత్రుఘ్నులు, ఇరువురు స్వామి సేవకుని వలె చాలా ప్రేమ ప్రశంసలు పొంది, ప్రేమతో ఉండేవారు.

53 బాలచరిత హరి బహుబిధి కీన్హా. అతి అనంద దాసన్హ కహ దీన్హా. 1.203.C1
54 కఛుక కాల బీతేం సబ భాయీ. బడే భయే పరిజన సుఖదాయీ. 1.203.C2

రాముడు ఎన్నో రకాలుగా లీలలు చేస్తూ తన సేవకులకు అత్యంత ఆనందాన్ని కలిగించేవాడు. ఈ విధముగా కొంతకాలం జరిగిన తరువాత నలుగురు అన్నదమ్ములు పెద్దవారై కుటుంబానికి సుఖాన్ని కలిగించే వారుగా ఎదిగారు.

55 భయే కుమార జబహిం సబ భ్రాతా. దీన్హ జనేవూ గురు పితు మాతా. 1.204.C3
56 గురగృహ గయే పఢన రఘురాయీ. అలప కాల బిద్యా సబ ఆయీ. 1.204.C4

కౌమార్యం వచ్చిన తరువాత గురు, తండ్రి, తల్లి, యజ్ఞోపవీత ధారణ చేశారు. రాముడు గురు వశిష్ఠుల వారి ఆశ్రమానికి విద్యాభ్యాసం కోసం వెళ్లారు, కొద్ది సమయంలోనే ఆయన సకల విద్యలు గ్రహించారు.

57 కోసలపుర బాసీ నర నారి బృద్ధ అరు బాల. 1.204.D1
58 ప్రానహు తే ప్రియ లాగత సబ కహు రామ కృపాల. 1.204.D2

కోసలపురంలో పురుషులు, స్త్రీలు, వృద్ధులు, పిల్లలు కృపాలుడైన రఘునాథుడను ప్రాణాలు కంటే అధికంగా ప్రేమించేవారు.

59 బిస్వామిత్ర మహాముని గ్యానీ. బసహి బిపిన సుభ ఆశ్రమ జానీ. 1.206.C2
60 జహ జప జగ్య ముని కరహీం. అతి మారీచ సుబాహుహి డరహీం. 1.206.C3

వనములో జ్ఞాని విశ్వామిత్రుడు అనే నామము గల ఒక మహా ముని పవిత్రమైన ఆశ్రమము లో ఉండేవారు. అక్కడ ఋషులు-మునులు జపము, యజ్ఞము, యాగము వంటి క్రియలు చేస్తూ ఉండేవారు, కానీ వారు మారీచుడు, సుబాహు అనే రాక్షసులతో భీతి చెందేవారు.

61 దేఖత జగ్య నిసాచర ధావహి. కరహి ఉపద్రవ ముని దుఖ పావహిం. 1.206.C4
62 గాధితనయ మన చింతా బ్యాపీ. హరి బిను మరహి న నిసిచర పాపీ. 1.206.C5
యజ్ఞం జరిగేటప్పుడు రాక్షసులు పరిగెడుతూ వచ్చి ఉపద్రవాన్ని కలిగించేవారు, దానితో మునులు దుఃఖించేవారు. గాధీ పుత్రుడు విశ్వామిత్రుని మనసులో చింతించి ఈ పాపులైన రాక్షసులను హరి తప్ప వేరే వారు సంహరించలేరు అని భావించారు.

63 తబ మునివర మన కీన్హ బిచారా. ప్రభు అవతరేవు హరన మహి భారా. 1.206.C6
64 ఏహూం మిస దేఖౌం పద జాయీ. కరి బినతీ ఆనౌం దోవు భాయీ. 1.206.C7
ప్రభువు భూమిపైన భారాన్ని తొలగించుటకు అవతరించారు అని అయన మనసులో ఆలోచన కలిగింది. ఈ కారణముగా, రాజు చరణాలను దర్శించుకుని, ఇరువురు అన్నదమ్ములను ఇక్కడికి తీసుకు రావాలని, విన్నపించుకోవాలని, అనుకున్నారు.

65 బహుబిధి కరత మనోరథ జాత లాగి నహిం బార. 1.206.D1
66 కరి మజ్జన సరవూ జల గయే భూప దరబార. 1.206.D2
ఎన్నో రకమైన కోరికలు కలిగిన ఆ మునివర్యులు ఆలస్యం చేయకుండా అతి శీఘ్రముగా అయోధ్యకు చేరారు. సరయు నదీ లో స్నానం ఆచరించి, రాజా దశరధుని సామ్రాజ్యానికి చేరుకున్నారు.

67 కేహి కారన ఆగమన తుమ్హారా. కహహు సో కరత న లావవూ బారా. 1.207.C8
68 అసుర సమూహ సతావహిం మోహీ. మై జాచన ఆయవు నృప తోహీ. 1.207.C9
మహారాజు ఆయన తో అన్నారు, "మీ రాకకు ప్రయోజనము ఏమి? నేను మీకు కావాల్సినదేదో వెంటనే సమర్పించుకుంటాను." అందుకు విశ్వామిత్రుడు అన్నారు, "ఓ రాజా! రాక్షసుల సమూహము నన్ను ఇబ్బంది పెడుతున్నారు, అందుకే నేను మిమ్మల్ని ఏదో అడగాలని వచ్చాను."

69 అనుజ సమేత దేహు రఘునాథా. నిసిచర బధ మైం హోబ సనాథా. 1.207.C10
70 సుని రాజా అతి అప్రియ బానీ. హృదయ కంప ముఖ దుతి కుములానీ. 1.208.C1
"మీరు రాముని, అనుజుడైన లక్ష్మణుడను నా తో పంపించండి. వారి చేతులుగా రాక్షస సంహారం జరిగితే నేను సురక్షితంగా ఉంటాను." ముని అన్న ఆ అప్రియమైన మాటలు విని రాజు హృదయం కపించిపోయింది, ఆయన ముఖకాంతి పాలిపోయింది.

71 తబ బసిష్ఠ బహు బిధి సముఝావా. నృప సందేహ నాస కహ పావా. 1.208.C8
72 అతి ఆదర దీన్హ తనయ బోలాయ. హృదయ లాయి బహు భాంతి సిఖాయ. 1.208.C9
గురు వశిష్ఠుడు, రాజా దశరథునుకి పలు రకాలుగా బోధపరిచారు, రాజు మనసులో ఉన్న సందేహం దూరమైంది, సగౌరవంగా ఇద్దరు కుమారులను పిలిచి హృదయానికి హత్తుకొని పలు రకాలుగా బోధపరిచాడు.

73 పురుషసింహ దోవు బీర హరషి చలే ముని భయ హరన. 1.208b.S1
74 కృపాసింధు మతిధీర అఖిల బిస్వ కారన కరన. 1.208b.S2
పురుష సింహములైన ఇద్దరు వీరులు ముని భయాన్ని దూరం చేసేందుకు సంతోషముగా ఆయన వెంట వెళ్లారు. వారు కృపా సింధు, ధీర బుద్ధి కలిగిన వారు, సమస్త ప్రపంచంలో కారణానికి కారణమైన వారు.

75 చలే జాత ముని దీన్హి దిఖాయీ. సుని తాడకా క్రోధ కరి ధాయీ. 1.209.C5
76 ఏకహిం బాన ప్రాన హరి లీన్హా. దీన జాని తేహి నిజ పద దీన్హా.1.209.C6
దారిలో ముని తాటకి అనే రాక్షసిని చూపించారు, తను క్రోధపూర్వకంగా వారిని హతమార్చడానికి పరిగెత్తి వచ్చింది. రాముడు ఒకే బాణంతో తన ప్రాణాలను హరించారు. తన దీన స్థితిని తెలుసుకుని పరమపదం కలిగించారు.

77 ప్రాత కహా ముని సన రఘురాయీ. నిర్భయ జగ్య కరహు తుమ్హ జాయీ. 1.210.C1
ఆశ్రమం చేరిన తర్వాత, ప్రొద్దున్న అయినప్పుడు రాముడు మునితో అన్నారు, "మీరు ఎలాంటి భయము లేకుండా యజ్ఞాన్ని నిర్వహించండి."

78 సుని మారీచ నిసాచర క్రోహీ. లై సహాయ ధావా మునిద్రోహీ. 1.210.C3
79 బిను ఫర బాన రామ తేహి మారా. సత జోజన గా సాగర పారా. 1.210.C4
ఈ సమాచారం విన్న వెంటనే ఋషి-మునుల శత్రువు అయిన రాక్షసుడు మారీచుడు క్రోధ భరితంగా తన బృందంతో యజ్ఞామునకు విఘ్నం కలిగించాలనే ఉద్దేశంతో అక్కడికి వచ్చాడు. రాముడు ఫలంలేని బాణం తీసుకుని తనని సంహరించాడు. అందువల్ల తను 100 యోజనాలు (ఒక యోజన అనగా 8 మైళ్ళు) దూరముగానున్న సముద్రములో పడిపోయాడు.

80 పావక సర సుబాహు పుని మారా. అనుజ నిసాచర కటకు సంఘారా. 1.210.C5
81 తహం పుని కఛుక దివస రఘురాయా. రహే కీన్హి బిప్రన్హ పర దాయా. 1.210.C7

అప్పుడు అతను అగ్ని బాణము తో సుబాహు అనే రక్షాసూడను సంహరించాడు, అనుజుడైన లక్ష్మణుడు రాక్షస బృందాన్ని సంహరించాడు. కొద్ది రోజులు అక్కడ ఉండి రాముడు బ్రాహ్మణులపై కృపను దాల్చారు.

82 తబ ముని సాదర కహా బుఝాయీ. చరిత ఏక ప్రభు దేఖిఅ జాయీ. 1.210.C9
83 ధనుషజగ్య ముని రఘుకుల నాథా. హరషి చలే మునిబర కే సాథా. 1.210.C10

కొద్ధి సమయం తర్వాత ముని అన్నారు, "ఓ ప్రభు! ధనస్సు యాగం జరుగుతున్న, ఒక ఉత్సవము చూడడానికి వెళ్దాం రా." అని పిలువగా అది విన్న రామ-లక్ష్మణులు బయలుదేరారు.

84 ఆశ్రమ ఏక దీఖ మగ మాహీం. ఖగ మృగ జీవ జంతు తహం నాహీం. 1.210.C11
85 పూఛా మునిహి సిలా ప్రభు దేఖీ. సకల కథా ముని కహా బిసేషీ. 1.210.C12

దారిలో ఒక ఆశ్రమం కనిపించింది. అక్కడ పశువులు, పక్షులు, జీవ-జంతువులు లేవు. అక్కడ కేవలం ఒక శిల మాత్రమే ఉంది, దానిని చూసిన ప్రభువు దాని గురించి తెలుసుకోవాలని అనుకున్నారు. అప్పుడు మునివర్యులు ఆ విషయాన్ని విస్తృతంగా విన్నవించారు.

86 గౌతమ నారి శ్రాప బస ఉపల దేహ ధరి ధీర. 1.210.D1
87 చరన కమల రజ చాహతి కృపా కరహు రఘుబీర. 1.210.D2

ఆయన అన్నారు, "గౌతమ ముని పత్ని అయిన అహల్య శరీరము శాపముతో శిల గా మారింది. ఓ రఘువీరా! ఆమె పైన కృప కలిగించు. ఆమె అత్యంత సహనము తో మీ చరణ ధూళి కావాలి అని కోరుకుంటున్నది."

88 పరసత పద పావన సోక నసావన ప్రగట భయీ తపపుంజ సహీ. 1.211.X1
89 దేఖత రఘునాయక జన సుఖదాయక సనముఖ హోఇ కర జోరి రహీ. 1.211.X2

ప్రభు శోకములను నాశనం చేసే వాడు, అయనా పవిత్ర చరణాల స్పర్శతో, అహల్య ఒక తపో మూర్తిగా ప్రకటితమైంది. తన ఎదుట విశ్వమునకు సుఖమును కలిగించే రఘుకుల నాయకుడైన రామచంద్రుని చూసిన అహల్య చేతులు జోడించి స్థిరముగా నిల్చుని ఉంది.

90 అతి ప్రేమ అధీరా పులక సరీరా ముఖ నహిం ఆవయి బచన కహీ. 1.211.X3
91 అతిసయ బడభాగీ చరనన్హి లాగీ జుగల నయన జలధార బహీ. 1.211.X4
అత్యంత ప్రేమతో ఆమె శరీరము పులకించింది, కొద్దిగా అధైర్యం చెందింది, నోట మాట రాలేదు. తను ఎంత అదృష్టవంతురాలను, ప్రభువు చరణాల స్పర్శ దొరికింది, తన నేత్రాల నుండి అశ్రువులు ధారగా ప్రవహించాయి.

92 మై నారి అపావన ప్రభు జగ పావన రావన రిపు జన సుఖదా యీ. 1.211.X7
93 రాజీవ బిలోచన భవ భయ మోచన పాహి పాహి సరనహిం ఆయీ. 1.211.X8
తను ప్రార్థిస్తూ, "ఓ దేవ! నేనొక అపవిత్రమైన స్త్రీని, మీరు యావత ప్రపంచాన్ని పవిత్రం చేసేవారు. మీరు రావణునికి శత్రువు, మనుషులకు సుఖాన్ని కలిగించే వారు. ఓ కమలనైనా! ఈ సంసారమును భయము నుండి కాపాడేవారు, నేను మీ చరణాలలో చేరాను, నన్ను రక్షించండి, రక్షించండి."

94 ఏహి భాంతి సిధారీ గౌతమ నారీ బార బార హరి చరన పరీ. 1.211.X15
95 జో అతి మన భావా సో బరు పావా గై పతిలోక అనంద భరీ. 1.211.X16
ఈ విధముగా ఆమె పదే-పదే ప్రభువు చరణాలలో పడి కాంక్షించిన వరాన్ని పొందింది. గౌతమ ఋషి-పత్ని అయిన ఆమె, ఆనందంతో పతి ఉన్న లోకానికి చేరింది.

96 అస ప్రభు దీనబంధు హరి కారన రహిత దయాల. 1.211.D1
97 తులసిదాస సఠ తేహి భజు ఛాడి కపట జంజాల. 1.211.D2
ప్రభు రాముడు దీనబంధువు ఏ కారణం లేకుండానే దయ కలిగించేవారు. తులసీదాస్ అంటారు ఓ మూర్ఖ మనసా! ఈ కపటమైన జంజాలం నుండి బయటకు వచ్చి ఆయన భజన చేస్తే మంచిది.

98 హరషి చలే ముని బృంద సహాయా. బేగి బిదేహ నగర నిఅరాయా. 1.212.C4
99 బిస్వామిత్ర మహాముని ఆయే. సమాచార మిథిలాపతి పాయే. 1.212.C8
ప్రసన్నుడై మునులతో కలిసి నడుస్తూ-నడుస్తూ రాముడు, శీఘ్రముగా జనక్పూర్ కి చేరారు. అక్కడ మిథిలాపతి జనకునికి, మహాముని విశ్వామిత్రుడు వస్తున్న సమాచారం అందింది.

100 కీన్హ ప్రనాము చరన ధరి మాథా. దీన్హి అసీస ముదిత మునినాథా. 1.215.C1
101 భయే సబ సుఖీ దేఖి దోవు భ్రాతా. బారి బిలోచన పులకిత గాతా. 1.215.C7

జనకమహారాజు విశ్వామిత్ర మునిని కలిశారు. ఆయన చరణాలలో శిరస్సు వంచి ప్రణామం చేశారు. ముల్లోకాలకే ముని అయిన విశ్వామిత్రుడు ప్రసన్నుడై ఆశీర్వాదం ఇచ్చారు. అన్నదమ్ములను చూసి అందరు ఆనందం పొందారు. వారి నేత్రాల నుండి అశ్రువులు ధారగా ప్రవహించాయి, శరీరము పులకరించిపోయింది.

102 సమయ జాని గుర ఆయసు పాయీ. లేన ప్రసూన చలే దోవు భాయీ. 1.227.C2
103 తేహి అవసర సీతా తహ ఆయీ. గిరిజా పూజన జనని పఠాయీ. 1.228.C2

ప్రొద్దున్న పూజా సమయాన్న గురు అనుమతి తీసుకుని ఇద్దరు అన్నదమ్ములు పూలు తుంచటానికి బయలుదేరారు. అదే సమయాన్న సీత కూడా అక్కడికి వచ్చింది. ఆమె తల్లి ఆమెను పార్వతి దేవి పూజ కోసం పూలు తెమ్మని పంపించింది.

104 దేఖి సీయ సోభా సుఖు పావా. హృదయ సరాహత బచను న ఆవా. 1.230.C5
105 లతా ఓట తబ సఖిన్హ లఖాయే. స్యామల గౌర కిసోర సుహాయే. 1.232.C3

సౌందర్యవతి సీతను చూసిన రామునికి చాలా సంతోషం కలిగింది. ఆ అందాన్ని మనసులోనే ఆస్వాదించాడు, కానీ నోట మాట రాలేదు. అప్పుడు తన చెలికత్తెలు పొదలు నుండి వెనుక ఉన్న సీత కు సౌందర్య మూర్తులు, శ్యామ వర్ణం, గౌరవ వర్ణం కలిగిన ఆ రాజకుమారులను చూపించారు.

106 లతాభవన తేం ప్రగట భే తేహి అవసర దోవు భాయి. 1.232.D1
107 నికసే జను జుగ బిమల బిధు జలద పటల బిలగాయి. 1.232.D2

అప్పుడే ఆ ఇద్దరు అన్నదమ్ములు, లతల పొదల నుండి బయటికి వచ్చారు. నిర్మలమైన చంద్రుడు మేఘాల నుండి బయటికి వచ్చినట్లు కాన వచ్చింది.

108 సకుచి సీయ తబ నయన ఉఘారే. సనముఖ దోవు రఘుసింఘ నిహారే. 1.234.C3
109 గయీ భవానీ భవన బహోరీ. బంది చరన బోలీ కర జోరీ. 1.235.C4

అప్పుడు సీత మూసి-మూసి నవ్వులతో కళ్ళు విప్పింది. ఎదుట రఘుకుల సింహాలైన రాముడు లక్ష్మణుని చూసింది. తదుపరి సీత పార్వతి దేవి మందిరానికి వెళ్ళి, అమ్మ వారి చరణాలను నమస్కరించుకుని ఇట్లనెను,

110 జయ జయ గిరిబరరాజ కిసోరీ. జయ మహేస ముఖ చంద చకోరీ. 1.235.C5
111 జయ గజబదన షడానన మాతా. జగత జనని దామిని దుతి గాతా. 1.235.C6

“ఓ పర్వతాలకే రాజైన హిమాచల పుత్రిక! మహాదేవ శంకరుని ముఖారవిందానికి అయినా చకోరి, మీకు జయము కలగాలి. గజాననుడైన గణేశునకు, షట్ ముఖాలు కలిగిన కార్తికేయుని తల్లి, ఓ జగజ్జనని! మెరుపులాంటి శరీరము కలిగిన దానివి నీకు జయము.”

112 మోర మనోరథు జానహు నీకేం. బసహు సదా ఉర పుర సబహీ కేం. 1.236.C3
113 సును సియ సత్య అసీస హమారీ. పూజిహి మన కామనా తుమ్హారీ. 1.236.C7
“మీకు నా మనసు తెలుసు, నా హృదయంలో మీరు సదా నివసిస్తూ ఉంటారు.” సీత ప్రార్ధన విని, పార్వతి దేవి ఇట్లనెను, “నా ఆశీర్వాదంతో నీ కోరిక తప్పక తీరుతుంది.”

114 మను జాహిం రాచేవు మిలిహి సో బరు సహజ సుందర సావరో. 1.236.X9
115 కరునా నిధాన సుజాన సీలు సనేహు జానత రావరో. 1.236.X10
116 ఏహి భాంతి గౌరి అసీస సుని సియ సహిత హియ హరషీం అలీ. 1.236.X11
117 తులసీ భవానిహి పూజి పుని పుని ముదిత మన మందిర చలీ. 1.236.X12
“నీకు, నీ మనసుకు నచ్చిన వరుడు, శ్యామ వర్ణము గల వరుడు, సహజంగా, సులభంగా లభిస్తాడు. అతడు కరుణాధాముడు, సర్వజ్ఞుడు, మంచి శీలము కలిగిన వాడు, స్నేహాన్ని పంచేవాడు.” అని ఆ తల్లి పార్వతి ఆశీర్వదించింది. సఖీమణులతో ఉన్న సీత ఆ ఆశీర్వాదము విని ఆనందం పొందింది. తులసీదాస్ అంటారు, “తల్లి భవాని ని పదే-పదే వేడుకుని సీత ఆనందముగా రాజభవనానికి తిరిగి వెళ్ళింది.”

118 జాని గౌరి అనుకూల సియ హియ హరషు న జాయి కహి. 1.236.S1
119 మంజుల మంగల మూల బామ అంగ ఫరకన లగే. 1.236.S2
గౌరీ దేవి అనుకూలంగా ఉన్నదని తెలుసుకున్న సీత హృదయంలో చాలా హర్షించింది. దాన్ని పదాలలో వర్ణించుట అసాధ్యము. తన అందమైన, మంగళకరమైన ఎడమ భాగము, అంగాలు పులకించాయి.

120 హృదయ సరాహత సీయ లోనాయీ. గుర సమీప గవనే దోవు భాయీ. 1.237.C1
121 సుఫల మనోరథ హోహుం తుమ్హారే. రాము లఖను సుని భయే సుఖారే. 1.237.C4
అక్కడ, ఆ ఇద్దరు అన్నదమ్ములు మనసులో సీత సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ గురువు సమీపాన్న చేరారు. గురు ఇద్దరు అన్నదమ్ములను వారి కోరికలు తీరాలని ఆశీర్వాదించారు. అది విన్న రామ-లక్ష్మణులు ఆనందం పొందారు.

122 పుని మునిబృంద సమేత కృపాలా. దేఖన చలే ధనుషమఖ సాలా. 1.240.C4
123 హరషే జనకు దేఖి దోవు భాయీ. ముని పద కమల గహే తబ జాయీ. 1.244.C4
మునులతో కలిసి రాముడు యజ్ఞశాల చూసేందుకు బయలుదేరారు. జనక మహారాజు, ఇద్దరు అన్నదమ్ములను చూసి చాలా సంతోషించారు. ముని చరణ కమలాలను స్పర్శించారు, పిమ్మట రంగ స్థలం (వేదిక) వైపుకు బయలుదేరారు.

124 సబ మంచన్హ తే మంచు ఏక సుందర బిసద బిసాల. 1.244.D1
125 ముని సమేత దోవు బంధు తహ బైఠారే మహిపాల. 1.244.D2
అక్కడ ఉన్న అన్ని వేదికలల్లోకి అందమైన, ఉజ్వలంగా, విశాలంగా ఉన్న వేదిక పైన రాజు మునిని, ఆ ఇద్దరి అన్నదమ్ములను కూర్చొబెట్టారు.

126 బోలే బందీ బచన బర సునహు సకల మహిపాల. 1.249.D1
127 పన బిదేహ కర కహహిం హమ భుజా ఉఠాయి బిసాల. 1.249.D2
రాజా జనుకుడి భటులు ఒక శుభ ప్రకటన చేశారు, "ఓ రాజులారా! మేము మా భుజములను ఎత్తి మహారాజ జనకుని విశాల వాగ్దానాన్ని ఉద్ఘోషిస్తున్నాము."

128 నృప భుజబల బిధు సివధను రాహూ. గరుఅ కఠోర బిదిత సబ కాహూ. 1.250.C1
"రాజు భుజస్కంధములలోనీ బలము చంద్రుడైతే, శివ ధనుస్సు రాహు లాంటిది, అది చాలా భారమైనది, కఠోరముగా ఉండునని, అందరికీ తెలిసిన విషయమే."

129 సోయి పురారి కోదండు కఠోరా. రాజ సమాజ ఆజు జోయి తోరా. 1.250.C3
130 త్రిభువన జయ సమేత బైదేహీ. బినహిం బిచార బరయి హఠి తేహీ. 1.250.C4
"త్రిపురారి శివుని ఆ కఠోరమైన ధనస్సును (విల్లుని) ఈ సమాజంలో ఉన్న ఏ రాజైనా ఈ సుదినమున ఎత్తితే ముల్లోకాలలోని విజయం సాధించినట్టే, వారిని వేరే ఆలోచన లేకుండా నిశ్చయముగా రాజకుమారి సీత వివాహం చేసుకుంటుంది."

131 సుని పన సకల భూప అభిలాషే. భటమానీ అతిసయ మన మాఖే. 1.250.C5
132 తమకి తాకి తకి సివధను ధరహీం. ఉఠయి న కోటి భాంతి బలు కరహీం. 1.250.C7
మహారాజు జనుకుని ఈ ప్రతిజ్ఞ విని అక్కడున్న రాజులందరికి మనసులో సీతను వివాహము చేసుకోవాలనే కోరిక కలిగింది. అక్కడ ఉన్న వీరులు-అభిమానులు, మనసులోనే అందుకు సిద్ధమయ్యారు. రోషముతో వచ్చి శివధనుస్సును చూశారు, దాని మీద దృష్టి పెట్టి,

పట్టుకోటానికి ప్రయత్నించారు, పలు రకాలుగా ప్రయత్నించిన అది అసలు కదలనే కదల లేదు.

133 తమకి ధరహిం ధను మూఢ నృప ఉఠయి న చలహిం లజాయి. 1.250.D1
134 మనహుం పాయి భట బాహుబలు అధికు అధికు గరుఆయి. 1.250.D2
మూర్ఖులైన రాజులు కోపంతో ధనస్సును పట్టుకునే యత్నములో ఎత్తలేనప్పుడు సిగ్గుతో తలవంచుకుని తిరిగి పోతున్నారు. అక్కడున్న వీరులు భుజస్కందముల బలాన్ని పొందుతూ, ఆ ధనస్సు ఇంకా బరువు అయినట్టు అనిపించింది.

135 నృపన్హ బిలోకి జనకు అకులానే. బోలే బచన రోష జను సానే. 1.251.C6
136 అన జని కోవు మాఖై భట మానీ. బీర బిహీన మహీ మైం జానీ. 1.252.C3
రాజుల అవస్థ చూసి జనకుడు తనకు తాను అధైర్యం చెంది, కోపముతో ఇట్లు అన్నారు, "మీ వీరత్వం పై గర్వపడిన వీరులారా ఇక కోపగించుకోకండి, ఈ భూమిపైన ఏ ఒక్క వీరుడు లేడు, అని నాకు అవగతం అయింది."

137 రఘుబంసిన్హ మహుం జహ కోవు హోయి. తేహిం సమాజ అస కహయి న కోయీ. 1.253.C1
అప్పుడు లక్ష్మణుడు ఇట్లా అన్నాడు, "ఏ సమాజంలోనైతే రఘువంశస్తులు ఉంటారో అక్కడ ఇలాంటి మాటలు ఆడరాదు."

138 లఖస సకోప బచస జే బోలే. డగమగాని మహి దిగ్గజ డోలే. 1.254.C1
139 సకల లోక సబ భూప డేరానే. సియ హియ హరషు జనకు సకుచానే. 1.254.C2
ఆయన కోపంతో అన్నమాటలు విని భూమి కంపించింది, నాలుగు దిక్కులోని ఏనుగులు కంపించాయి. మనుషులు, రాజులు భయాందోళన చెందారు. సీత కు ఆనందం కలిగింది, జనకరాజు సంతోశించారు.

140 బిస్వామిత్ర సమయ సుభ జానీ. బోలే అతి సనేహమయ బానీ. 1.254.C5
141 ఉఠహు రామ భంజహు భవచాపా. మేటహు తాత జనక పరితాపా. 1.254.C6
ఒక శుభ గడియ చూసి విశ్వామిత్రుడు స్నేహభరితంగా రామునితో అన్నారు, "ఓ రామా! లే, శివ ధనుస్సుని సంధానం చేసి జనకునిని కష్టం నుండి నివారించు."

142 ఉదిత ఉదయగిరి మంచ పర రఘుబర బాలపతంగ. 1.254.D1

143 బికసే సంత సరోజ సబ హరషే లోచన భృంగ. 1.254.D2

అప్పుడు ఉదయగిరి లాంటి వేదిక పై రఘుకుల శ్రేష్ఠుడైన రాముడు బాల సూర్యుని వలె ఉదయించాడు. అక్కడ ఉన్న సాధువులందరూ ఈ దృశ్యం చూసి కమల పువ్వు వలె వికసించారు, వారి నేత్రాలు హర్షంతో ఆయనను తుమ్మెద లా చూస్తూ ఉన్నారు.

144 గురహి ప్రనాము మనహి మన కీన్హా. అతి లాఘవ ఉఠాయి ధను లీన్హా. 1.261.C5
145 తేహి ఛన రామ మధ్య ధను తోరా. భరే భువన ధుని ఘోర కఠోరా. 1.261.C8

రాముడు మనసులోని గురువులకు ప్రణామం చేసి అత్యంత వేగముగా విల్లుని ఎత్తాడు. తక్షణమే దాన్ని సంధానం చేశాడు, భయంకరమైన ధ్వని ముల్లోకాల్లోని వ్యాపించింది.

146 సతానంద తబ ఆయసు దీన్హా. సీతా గమను రామ పహిం కీన్హా. 1.263.C8
147 గావహిం ఛబి అవలోకి సహేలీ. సియ జయమాల రామ ఉర మేలీ. 1.264.C8

అప్పుడు గురువు శతానంద ఆజ్ఞతో సీత రాముని చెంత చేరింది. ఆ అందమైన దృశ్యాన్ని చూసిన ఆమె చెలికత్తెలు, మధుర గీతం పాడారు. సీత రాముని మెడలో వరమాల వేసింది.

148 తేహిం అవసర సుని సివ ధను భంగా. ఆయసు భృగుకుల కమల పతంగా. 1.268.C2
149 అతి రిస బోలే బచన కఠోరా. కహు జడ జనక ధనుష కై తోరా. 1.270.C3

ఈ శుభ సందర్భంలో విల్లును సంధానం చేసినప్పుడు వచ్చిన భీకరమైన శబ్దము విని భృగుకుల సూర్యుడైన పరశురాముడు కమల పువ్వు, వలే వికసించి, అక్కడికి చేరుకున్నారు. అత్యంత కోపముతో ఆయన కఠోరంగా మాట్లాడుతు అన్నారు, "ఓ మూర్ఖ జనకుడా! ఈ ధనస్సును ఎవరు సంధానం చేశారో చెప్పు?"

150 అతి డరు ఉతరు దేత నృపు నాహీం. కుటిల భూప హరషే మన మాహీం. 1.270.C5

రాజా జనకుడు భయపడి, ఏమి బదులు చెప్పాలో తోచ లేదు. అక్కడికి వచ్చిన దుష్ట రాజులందరూ మనసులో చాలా హర్షించారు.

151 సభయ బిలోకే లోగ సబ జాని జానకీ భీరు. 1.270.D1
152 హృదయ న హరషు బిషాదు కఛు బోలే శ్రీరఘుబీరు. 1.270.D2

రాముడు భీతి చెందిన వారిని, భయపడుతూ ఉన్న సీతను చూశాడు. మనసులోని ఎలాంటి భావము లేకుండా ఇట్లు అన్నాడు,

153 నాథ సంభుధను భంజనిహారా. హొఇహి కేవు ఏక దాస తుమ్హారా. 1.271.C1
154 సునహు రామ జేహిం సివధను తోరా. సహసబాహు సమ సోరిపు మోరా. 1.271.C4
"ఓ నాథా! శివ ధనుస్సు ను సంధానం చేసిన వాడు, తప్పక మీ దాసుడై ఉంటాడు." అప్పుడు పరుశురాముడు అన్నారు, "ఓ రామా! విను ఈ శివధనస్సును సంధానం చేసిన వాడు సహస్ర బాహు వలే నాకు శత్రువు అవుతాడు."

155 సుని ముని బచన లఖన ముసుకానే. బోలే పరసుధరహి అపమానే. 1.271.C6
156 బహు ధనుహీం తోరీం లరికాయి. కబహు న అసి రిస కీన్హి గోసాయిం. 1.271.C7
పరశురాముని మాటలు విన్న లక్ష్మణుడు చిరునవ్వు నవ్వేడు. అప్రియమైన మాటలు అన్నాడు, "ఓ గోసాయి! మేము చిన్నప్పుడు ఎన్నో ధనస్సులను సంధానం చేసాము కానీ, ఇతఃపూర్వము మీకు ఎప్పుడు క్రోధం కలగలేదు."

157 ఛుఅత టూట రఘుపతిహు న దోసూ. ముని బిను కాజ కరిఅ కత రోసూ. 1.272.C3
"ఈ ధనస్సును పట్టుకోగానే విరిగిపోయింది, అందులో రఘునాథుని దోషమేమిటి? ఓ ముని! మీరు అకారణంగా ఎందుకు కోపగించుకుంటున్నారు?"

158 బోలే చితయి పరసు కీ ఓరా. రే సఠ సునేహి సుభావు న మోరా. 1.272.C4
159 బాలకు బోలి బధవు నహిం తోహీ. కేవల ముని జడ జానహి మోహీ. 1.272.C5
తన పరశు ను చూస్తూ పరశురాముడు ఇట్లనెను, "ఓ మూర్ఖుడా! నీకు నా స్వభావం తెలియదు అనుకుంటాను, నేను నిన్ను బాలుడని వదిలేస్తున్న. ఓ మూర్ఖుడా! నన్ను ఒక మునినని మాత్రం అనుకుంటున్నావా?"

160 బిహసి లఖను బోలే మృదు బానీ. అహో మునీసు మహా భటమానీ. 1.273.C1
161 పుని పుని మోహి దేఖావ కుఠారూ. చహత ఉడావన ఫూంకి పహారూ. 1.273.C2
లక్ష్మణుడు చిరునవ్వుతో మృదువుగా అన్నాడు, "ఓ ముని శ్రేష్ఠుడా! మీరు మహా యోధులు. మీరు పదే-పదే పరశు ను చూపిస్తున్నారు, మీరు ఒక మారు ఊది, పర్వతాన్ని ఎత్తాలని అనుకుంటున్నారు."

162 లఖన ఉతర ఆహుతి సరిస భృగుబర కోపు కృసాను. 1.276.D1
163 బఢత దేఖి జల సమ బచన బోలే రఘుకులభాను. 1.276.D2

లక్ష్మణుని బదులు అగ్నిలో ఆహుతి గా మారింది. అది విన్న పరశురామునికి క్రోధము పెరిగింది. ఆయన పెరుగుతున్న క్రోధమును చూసి రఘుకుల శ్రేష్ఠుడు, సూర్యుడైన రామచంద్రుడు శాంతంగా పన్నీరు జల్లినట్లు ఇట్లు అన్నారు.

164 సునహు నాథ తుమ్హ సహజ సుజానా. బాలక బచను కరిఅ నహిం కానా. 1.279.C2
165 బిప్రబంస కై అసి ప్రభుతాయీ. అభయ హోయి జో తుమ్హహి డేరాయి. 1.284.C5

"ఓ నాథా! మీరు మహాజ్ఞాని, మీరు బాలుని మాటలను తప్పు పట్టకండి. విప్రవంశము మహిమ గలది, మీకు భయపడిన వాడు అభయుడు అవుతారు."

166 సును మృదు గూఢ బచన రఘుపతి కే. ఉఘరే పటల పరసుధర మతి కే. 1.284.C6
167 రామ రమాపతి కర ధను లేహూ. ఖైంచహు మిటై మోర సందేహూ. 1.284.C7

రఘునాథుని కోమలమైన, గూఢమైన మాటలు విని, పరుశురాముని బుద్ధి వికసించింది. వారు ఇట్లనెను, "ఓ రామా! ఓ లక్ష్మీపతీ! నా ధనస్సును చేత పట్టుకుని, సంధానం చేసి, నా మనసులోనున్న సందేహాన్ని దూరం చేయండి."

168 దేత చాపు ఆపుహిం చలి గయవూ. పరసురామ మన బిసమయ భయవూ. 1.284.C8
169 కహి జయ జయ జయ రఘుకులకేతూ. భృగుపతి గయే బనహి తప హేతూ. 1.285.C7

ఆయన ధనుస్సును రాముని చేతిలో ఇవ్వబోతున్నప్పుడు, అదే స్వయాన ఆయన చేతుల్లోకి వెళ్లిపోయింది. అది చూసి ఆయన చాలా ఆశ్చర్యపడ్డారు. రాముని జై-జై కారాలు చెప్పి, తపస్సు కోసం వనానికి పయనమయ్యారు.

170 జనక కీన్హ కౌసికహి ప్రనామా. ప్రభు ప్రసాద ధను భంజేవు రామా. 1.286.C5
171 మోహి కృతకృత్య కీన్హ దుహుం భాయిం. అబ జో ఉచిత సో కహిఅ గోసాయి. 1.286.C6

అప్పుడు జనకుడు ముని విశ్వామిత్రుడు కి ప్రణామము చేసి ఇట్లనెను, "మీ కృప తో రాముడు ఈ ధనస్సును సంధానం చేయగలిగాడు. ఇద్దరు అన్నదమ్ములు నన్ను కృతార్థుడిని చేశారు. ఓ స్వామి! ఇక నేను ఏమి చేయాలో ఆజ్ఞాపించండి."

172 దూత అవధపుర పఠవహు జాయి. ఆనహి నృప దసరథహి బోలాయీ. 1.287.C1
173 ముదిత రావు కహి భలేహిం కృపాలా. పఠయే దూత బోలి తేహి కాలా. 1.287.C2

మునివర్యులు ఇట్లు అన్నారు, "మీరు అయోధ్యకు దూత ను పంపి, మహారాజా దశరథుని పిలిపించండి." జనకుడు అత్యంత ఆనందముతో ఇట్లు అన్నారు, "ఓ కృపాళుడా! భలే!" తక్షణమే, తమ దూత ను అయోధ్యకు పంపించారు.

174 పహుంచే దూత రామ పుర పావన. హరషే నగర బిలోకి సుహావన. 1.290.C1
175 కరి ప్రనాము తిన్హ పాతీ దీన్హీ. ముదిత మహీప ఆపు ఉఠి లీన్హీ. 1.290.C3
వారు రాముని పవిత్రమైన నగరం అయోధ్యకు చేరుకున్నారు. ఆ అందమైన ప్రదేశాన్ని చూసి చాలా సంతోషం పొందేరు. మహారాజా దశరథుడికి ప్రణామము చేసి, జనకుని సందేశ పత్రాన్ని ఇచ్చారు. అది చూసిన రాజు అమిత సంతోషంతో స్వయాన్న అందుకున్నారు.

176 తబ ఉఠి భూప బసిష్ఠ కహుం దీన్హి పత్రికా జాయి. 1.293.D1
177 కథా సునాయీ గురహి సబ సాదర దూత బోలాయి. 1.293.D2
రాజు లేచి నిలుచుని వశిష్ఠునికి ఆ పత్రికను ఇచ్చారు, అక్కడున్న దూతలను ఆదర భావంతో పిలిచి, అన్ని విషయాలు కనుక్కున్నారు.

178 చఢి చఢి రథ బాహేర నగర లాగీ జురన బరాత. 1.299.D1
179 హెూత సగున సుందర సబహి జో జేహి కారజ జాత. 1.299.D2
గురుదేవుని అనుమతి పొందిన తరువాత, రాజు ఆజ్ఞతో, నగర సివాలలో రథాలను వివాహ ఊరేగింపుకు అలంకరించారు. అందరూ తమ-తమ రీతి లో పనులు ప్రారంభించారు, వారికి శుభ శకునాలు కలిగాయి.

180 సురన్హ సుమంగల అవసరు జానా. బరషహి సుమన బజాయి నిసానా. 1.314.C1
181 ప్రేమ పులక తన హృదయ ఉఛాహూ. చలే బిలోకన రామ బిఆహూ. 1.314.C3
దేవతలు మంచి, మంగళకరమైన అవకాశం గా భావించి, డప్పులు మ్రోగిస్తు, పుష్పాలు కురిపించారు. ప్రేమతో పులకించి, హృదయంలో ఉత్సాహం నింపుకుని రామచంద్రుని వివాహము వీక్షించడానికి బయలుదేరారు.

182 దసరథు సహిత సమాజ బిరాజే. బిభవ బిలోకి లోకపతి లాజే. 1.319.C5
183 ఏహి బిధి రాము మండపహి ఆయే. అరఘు దేయి ఆసన బైఠాయే. 1.319.C8

జనకపురి చేరి దశరధుడు తన సమాజంతో పాటు అక్కడ ఆసనం స్వీకరించారు. ఆయన వైభవం చూసి లోకపాలకులు కూడా సిగ్గుతో తలవంచుకున్నారు. రాముడు మండపం వద్దకు చేరారు, వారికి అర్ఘ్యం ఇచ్చి ఆసనం పై కూర్చో పెట్టారు.

184 సీయ సంవారి సమాజు బనాయీ. ముదిత మండపహిం చలీం లవాయీ. 1.322.C8
185 తేహి అవసర కర బిధి బ్యవహారూ. దుహుం కులగుర సబ కీన్హ అచారూ. 1.323.C8
సీతను అలంకరించి సఖీమణులు మండపం వద్దకు తీసుకువచ్చారు. ఇద్దరి కుల గురువులు ఈ సందర్భముగా పద్ధతి ప్రకారముగా, మంత్రాలతో కులాచారాలు నిర్వహించారు.

186 హెూమ సమయ తను ధరి అనలు అతి సుఖ ఆహుతి లేహిం. 1.323.D1
187 బిప్ర బేష ధరి బేద సబ కహి బిబాహ బిధి దేహిం. 1.323.D2
యజ్ఞం చేసేటప్పుడు అగ్నిదేవుడు శరీరము ధరించారు, అత్యంత ఆనందముతో ఆహుతి స్వీకరించారు. నాలుగు వేదాలు, బ్రాహ్మణ రూపంలో వచ్చి వివాహ పద్ధతులను చెప్పారు.

188 కుఅంరు కుఅంరి కల భావంరి దేహీం. నయన లాభు సబ సాదర లేహీం. 1.325.C1
189 రామ సీయ సిర సేందుర దేహీం. సోభా కహి న జాతి బిధి కేహీం. 1.325.C8
వర-కన్య అందమైన నేత్రాల కదలికలను చూసి అక్కడున్నవారందరూ నేత్ర లాభాలు పొందేరు. రాముడు సీతకు తాళి కట్టాడు, ఈ సమయంలో అక్కడున్నశోభ వర్ణనాతీతము, దాన్ని పదాలలో వర్ణించలేము.

190 ఏహి బిధి రామ బిఆహ ఉఛాహూ. సకయి న బరని సహస ముఖ జాహూ. 1.331.C8
191 బహుబిధి భూప సుతా సముఝాయీ. నారిధరము కులరీతి సిఖాయీ. 1.339.C1
ఈ విధముగా రాముని వివాహము ఒక ఉత్సవంగా జరిగింది, దాన్ని వర్ణన వేయి ముఖాల శేషనాగు కూడా చెప్పలేడు. జనకుడు తన పుత్రిక సీతకు పలు రకాలుగా మంచి మాటలు నచ్చచేప్పారు, స్త్రీ ధర్మము, కుల రీతి గూర్చి చెప్పారు.

192 సీయ చలత బ్యాకుల పురబాసీ. హెూహిం సగున సుభ మంగల రాసీ. 1.339.C3
193 చలీ బరాత నిసాన బజాయీ. ముదిత ఛోట బడ సబ సముదాయీ. 1.343.C7

సీత అప్పగింతలై వెళుతూ ఉంటే అక్కడ నగరవాస్తవ్యలు ఆందోళన చెందెరు, మంగళకరమైన శుభ సూచనలు కలిగాయి. ఢంకా నాదముతో ఊరేగింపు బయలుదేరింది. అక్కడున్న పెద్ద-చిన్న అందరు చాలా సంతోషించారు.

194 సమవు జానీ గుర ఆయసు దీన్హా. పుర ప్రబేసు రఘుకులమని కీన్హా. 1.347.C7
195 ఆయే బ్యాహి రాము ఘర జబ తేం. బసయి అనంద అవధ సబ తబ తేం. 1.361.C5
అయోధ్యకు చేరి శుభ సమయము లో గురువు వశిష్ఠులు, దశరధుని నగరంలో ప్రవేశించమని ఆజ్ఞ ఇచ్చారు. రాముడు ఇంటికి వచ్చినప్పుడు నుండి, అయోధ్యలో అన్ని రకాల ఆనందము కలగడం మొదలైంది.

196 సియ రఘుబీర బిబాహు జే సప్రేమ గావహిం సునహిం. 1.361.S1
197 తిన్హ కహుం సదా ఉఛాహు మంగలాయతన రామ జసు. 1.361.S2
రాముడు-సీత శుభ వివాహ ప్రసంగము ఎవరైతే ప్రేమతో పాడుతారో, వింటారో, వారు ఎల్లప్పుడూ ఉత్సాహంగా, ఆనందంగా ఉంటారు, ఎందుకంటే రామచంద్రుడు మంగళధాముడు అని చెప్పవచ్చు.

అయోధ్యా కాండ

198 శ్రీగురు చరన సరోజ రజ నిజ మను ముకురు సుధారి. 2.0.D1
199 బరనవుం రఘుబర బిమల జసు జో దాయకు ఫల చారి. 2.0.D2

శ్రీ గురు చరణ కమల ధూళితో నా మనసు అనే అద్దాన్ని శుభ్ర పరచి, శ్రీ రఘునాథుని నిర్మలమైన యశస్సును వర్ణిస్తాను. అది చతుర్విధ ఫల పురుషార్థాలను (ధర్మ, అర్థ, కామ, మోక్షము) ప్రసాదించును.

200 జబ తేం రాము బ్యాహి ఘర ఆయే. నిత నవ మంగల మోద బధాయే. 2.1.C1
201 సబ బిధి సబ పుర లోగ సుఖారీ. రామచంద ముఖ చందు నిహారీ. 2.1.C6

రాముడు వివాహం చేసుకొని అయోధ్య కు వచ్చినప్పటి నుండి, అక్కడ ప్రతి రోజూ శుభములు జరుగుతున్నాయి. ఆనంద ధ్వనులు మ్రోగుతున్నాయి. నగర వాసులంతా రాముని ముఖారవిందాన్ని చూసినంతనే సుఖ సంతోషాలను పొందుతున్నారు.

202 ఏక సమయ సబ సహిత సమాజా. రాజసభా రఘురాజు బిరాజా. 2.2.C1
203 రాయ సుభాయ ముకురు కర లీన్హా. బదను బిలోకి ముకుట సమ కీన్హా. 2.2.C6

ఒకమారు దశరథ మహారాజు తన సమాజము తో రాజసభ లో కూర్చుని ఉన్నారు. రాజు సహజం గా అద్దాన్ని చేతిలోకి తీసుకొని, తన ముఖాన్ని చూసుకొని తన కిరీటాన్ని సరి చేసుకున్నారు.

204 శ్రవన సమీప భయే సిత కేసా. మనహుం జరఠపను అస ఉపదేసా. 2.2.C7
205 నృప జుబరాజ రామ కహుం దేహూ. జీవన జనమ లాహు కిన లేహూ. 2.2.C8

ఆయన తన చెవుల వద్ద ఉన్న తెల్ల వెంట్రుకలను చూశారు, అవి తన వృద్ధాప్యం ఉపదేశిస్తున్నట్లు గా భావించి రాముని యువరాజు గా ప్రకటించి తన జీవితానికి, జన్మానికి సార్థకత కలిగించు కొమ్మన్నట్లు గా తెలుపుతున్నట్టు అనిపించింది.

206 యహ బిచారు ఉర ఆని నృప సుదిను సుఅవసరు పాయి. 2.2.D1
207 ప్రేమ పులకి తన ముదిత మన గురహి సునాయవు జాయి. 2.2.D2

తనువు పులకరింత పొందుతూ, మనస్సు సంతోషముగా ఉండగా, మనస్సు లో ఉన్న ఆలోచనను రాజు ఒక శుభ దినాన తన గురువైన వశిష్ఠులు వారి వద్దకు వెళ్లి చెప్పారు.

208 బేగి బిలంబు న కరిఅ నృప సాజిఅ సబుయి సమాజు. 2.4.D1
209 సుదిన సుమంగలు తబహిం జబ రాము హెూహిం జుబరాజు. 2.4.D2

గురువు ఇట్లు అన్నారు, "ఓ రాజా! ఇక మీరు ఆలస్యం చేయవద్దు, త్వరగా కావలసిన సామగ్రిని సమకూర్చ కొండి. రాముడు యువరాజు అయిన రోజు శుభదినం మరియు సర్వ మంగళం."

210 ముదిత మహిపతి మందిర ఆయే. సేవక సచివ సుమంత్రు బోలాయే. 2.5.C1
211 జౌం పాంచహి మత లాగై నీకా. కరహు హరషి హియం రామహి టీకా. 2.5.C3

రాజుగారు ప్రసన్నుడై రాజమహల్ కు బయలుదేరారు. సుమంత్రుని మరియు ఇతర మంత్రులనుద్దేశించి ఇలా అన్నారు, "మీ ఐదుగురికి సమ్మతం అయితే, హృదయం లో హర్షోల్లాసాలతో రామునికి రాజతిలకం దిద్దండి."

212 జగ మంగల భల కాజు బిచారా. బేగిఅ నాథ న లాయిఅ బారా. 2.5.C6
213 సునత రామ అభిషేక సుహావా. బాజ గహాగహ అవధ బధావా. 2.7.C3

మంత్రి అన్నారు, "మీరు విశ్వకళ్యాణం కలిగించే మాట చెప్పారు. ఓ నాథా!, ఈ కార్యాన్ని త్వరగా జరిపించండి, ఆలస్యం చేయకండి." రాముని రాజ్యాభిషేకం యొక్క సంతోషకరమైన వార్త వింటూనే అయోధ్యలో మంగళకరమైన ధ్వనులు మ్రోగాయి.

214 దీఖ మంథరా నగరు బనావా. మంజుల మంగల బాజ బధావా. 2.13.C1
215 పూఛేసి లోగన్హ కాహ ఉఛాహూ. రామ తిలకు సుని భా ఉర దాహూ. 2.13.C2

కైకేయి దాసి మంథర అలంకరింపబడిన అయోధ్యా నగరాన్ని చూసింది, నగరం నలువైపులా మ్రోగుతున్న మంగళ ధ్వనులు విని, అక్కడ ఉన్న ప్రజలను కారణం అడిగింది. రాముని రాజ్యాభిషేకం గూర్చి తెలిసి భగ్గుమని మండిపోయింది.

216 భరత మాతు పహిం గయి బిలఖానీ. కా అనమని హసి కహ హంసి రానీ. 2.13.C5

దుఃఖం తో వెంటనే భరతుని తల్లి కైకేయి దగ్గరకు వెళ్ళింది. రాణీ నవ్వుతూ అడిగింది, "నువ్వు ఎందుకు అంత దుఖఃము గా ఉన్నావు?"

217 సభయ రాని కహ కహసి కిన కుసల రాము మహిపాలు. 2.13.D1
218 లఖను భరతు రిపుదమను సుని భా కుబరీ ఉర సాలు. 2.13.D2

మౌనంగా ఉన్న మంథరను చూసి రాణీ భయ పడింది. భయపడుతూ అడిగింది, "ఓరీ! నువ్వెందుకు మాట్లాడవు? రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న మరియు దశరథ మహారాజు క్షేమంగా ఉన్నారు కదా?" ఈ మాటలు విని గూని మంథరకు మరింత దుఃఖం కలిగింది.

219 రామహి ఛాడి కుసల్ కేహి ఆజూ. జేహి జనేసు దేయి జుబరాజూ. 2.14.C2
220 జార్ఐ జోగు సుభావు హమారా. అనభల దేఖి న జాయి తుమ్హారా. 2.16.C7

"ఓ రాణీ! రాముని విడిచి ఈ రోజు మరెవ్వరు కుశలంగా లేరు, తనను మహారాజు యువరాజు చేయనున్నారు. నా స్వభావం ఈర్ష్యతో కూడినది. కానీ నీకు చెడు జరిగితే నేను చూడలేను."

221 భావీ బస ప్రతీతి ఉర ఆయి. పూంఛ రాని పుని సపథ దేవాయి. 2.19.C1
222 రామహి తిలక కాలి జౌం భయవూ. తుమ్హ కహుం బిపతి బీజు బిధి బయవూ. 2.19.C6

తెలివైనదైనా కైకేయి కి మంథర పైన విశ్వాసం కలగసాగింది, శపథము తీసుకొని జరిగిన విషయాలన్నీ తెలుసుకోసాగింది. మంథర చెప్పసాగింది, "రేపు రాముని రాజ్యాభిషేఖం అయింది అంటే నీ జీవితంలో బ్రహ్మదేవుడు కష్టాల విత్తనాలను నాటినట్లే."

223 కైకయసుతా సునత కటు బానీ. కహి న సకయి కఛు సహమి సుఖానీ. 2.20.C1
224 కాహ కరౌ సఖి సూధ సుభావూ. దాహిన బామ న జానవుం కావూ. 2.20.C7

మంథర చేదు మాటలను విని, కైకేయి భయంతో నిశ్చేష్ఠురాలు అయింది, కానీ ఏమి చెప్పలేక పోయింది. సంభాళించుకొని రాణీ అంది, "ఓ సఖీ!, నేను ఏమి చేయగలను? నా స్వభావం సరళమైనది మరియు కుడి-ఎడమల గురించి ఆలోచించని స్వభావం నాది."

225 అపనేం చలత న ఆజు లగి అనభల కాహుక కీన్హ. 2.20.D1
226 కేహిం అఘ ఏకహి బార మోహి దైఅం దుసహ దుఖు దీన్హ. 2.20.D2

"ఈ రోజు వరకు నేను మరెవ్వరి కీడును శంకించలేదు. మరి ఏ పాపం కారణంగా నాకు విధాత ఇంతటి పెద్ద దుఃఖాన్ని కలిగిస్తున్నాడు."

227 దుయి బరదాన భూప సన థాతీ. మాగహు ఆజు జుడావహు ఛాతీ. 2.22.C5
228 సుతహి రాజు రామహి బనబాసూ. దేహు లేహు సబ సవతి హులాసూ. 2.22.C6

మంథర అంది, "మహారాజు మీకు రెండు వరాలు ఇస్తానని చెప్పారు కదా, వాటిని ఈ రోజు అడిగి, మీ హృదయజ్వాలను శాంత పర్చుకోండి. మీ పుత్రుడు భరతునికి పట్టాభిషేకం మరియు రామునికి వనవాసము కావాలని అడిగి మీ సవతి సంతోషాన్ని లాక్కోవాలి."

229 కోప సమాజు సాజి సబు సోయి. రాజు కరత నిజ కుమతి బిగోయీ. 2.23.C7
230 కోపభవన సుని సకుచేవు రావూ. భయ బస అగహుడ పరయి న పావూ. 2.25.C1

రాణీ తన కోపాన్ని ప్రదర్శిస్తూ కోప భవనము లో నిద్రపోయింది. తనలో ఉన్న దుర్బుద్ధి వల్ల తనకే నష్టం అని గుర్తించలేక పోయింది. కైకేయి కోప భవనానికి వెళ్లిన విషయం విని దశరథ మహారాజు భయపడ్డారు. భయం తో అడుగులు ముందుకు పడలేదు.

231 జాయి నికట నృపు కహ మృదు బానీ. ప్రానప్రియా కేహి హేతు రిసానీ. 2.25.C8
232 బిహసి మాగు మనభావతి బాతా. భూషన సజహి మనోహర గాతా. 2.26.C7

కైకేయీ వద్దకు వెళ్లి రాజుగారు కోమలంగా ఇలా అన్నారు, " ఓ ప్రాణప్రియే! నీకు ఎందుకు కోపం వచ్చింది? సంతోషముతో మనసుకు నచ్చిన వస్తువులను అడుగు మరియు నీ అందమైన శరీరమును నగలతో అలంకరించు."

233 మాగు మాగు పై కహహు పియ కబహుం న దేహు న లేహు. 2.27.D1
234 దేన కహేహు బరదాన దుయి తేవు పావత సందేహు. 2.27.D2

కైకేయీ అంది, "ఓ ప్రియతమ! మీరు 'అడుగు-అడుగు' అని అంటారు, కానీ ఏనాడూ ఇచ్చే ప్రయత్నం చేయలేదుగా. మీరు నాకు రెండు వరాలను ఇస్తానని చెప్పారు, కాని నాకు అవి దొరికేది కూడా అనుమానమే."

235 థాతి రాఖి న మాగిహు కావూ. బిసరి గయవు మోహి భోర సుభావూ. 2.28.C2
236 రఘుకుల రీతి సదా చలి ఆయి. ప్రాన జాహుం బరు బచను న జాయి. 2.28.C4

రాజు అన్నారు, "నా వద్ద భద్ర పరిచి నీవు ఏనాడూ, ఏదీ అడుగలేదు. నా మతిమరుపు కారణముగా నాకు కూడా గుర్తు లేదు. రఘుకులం లో ని వారసత్వం గా పాటిస్తున్న రీతి కి నేను కూడా కట్టుబడి ఉన్నాను, ప్రాణం పోయినా, మాట తప్పము."

237 సునహు ప్రానప్రియ భావత జీ కా. దేహు ఏక బర భరతహి టీకా. 2.29.C1
238 తాపస బేష బిసేషి ఉదాసీ. చౌదహ బరిస రాము బనబాసీ. 2.29.C3

కైకేయీ అంది, "ఓ ప్రాణప్రియ! నా మనసుకు నచ్చే మొదటి వరముతో భరతునికి రాజ్యాభిషేకము. నా రెండవ వరము రాముడు తపస్వీ వేషం లో పరిత్యాగ భావనతో పదునాలుగు సంవత్సరాలు వనవాసం చేయాలి."

239 బోలే రావు కఠిన కరి ఛాతీ. బానీ సబినయ తాసు సోహాతీ. 2.31.C4

ఈ మాటలు విని రాజుగారు ఒక్కసారిగా భీతిచెంది ఒప్పించేందుకు ప్రయత్నముతో తన వక్షస్థలాన్ని నిటారుగా ఉంచుతూ రాణికి నచ్చచెపేందుకు ఇష్టమైన మాటలు చెప్పసాగారు,

240 లోభు న రామహి రాజు కర బహుత భరత పర ప్రీతి. 2.31.D1
241 మైం బడ ఛోట బిచారి జియం కరత రహేవుం నృపనీతి. 2.31.D2

"రాముడికి రాజ్యం పట్ల ఆశ లేదు, అతను భరతుని చాలా ప్రేమిస్తాడు. నేను పెద్ద-చిన్న అని ఆలోచిస్తూ రాజనీతి ని పాలిస్తున్నాను."

242 కహవుం సుభావు న ఛలు మన మాహీం. జీవను మోర రామ బిను నాహీం. 2.33.C2
243 మాగు మాథ అబహీం దేవుం తోహీ. రామ బిరహం జని మారసి మోహీ. 2.34.C7

"నా మనస్సు లో ఏ విధమైన మోసం, వంచన లేకుండా నిష్కల్మషమైన మనసుతో చెబుతున్నాను రాముడు లేకుండా నేను జీవించలేను. నువ్వు నా శిరస్సు అడిగినా తక్షణం ఇవ్వగలను కానీ రాముని విరహం లో నన్ను చంపకు."

244 రామ రామ రట బికల భుఆలూ. జను బిను పంఖ బిహంగ బేహాలూ. 2.37.C1

రామ-రామ అంటూ రాజ దశరథుడు రెక్కలు తెగిన పక్షిలా విలవిలలాడసాగాడు.

245 గయే సుమంత్రు తబ రావుర మాహీం. దేఖి భయావన జాత డేరాహీం. 2.38.C3
246 సచివు సభీత సకయి నహిం పూంఛీ. బోలీ అసుభ భరీ సుభ ఛూఛీ. 2.38.C8

తెల్లవారుఝామున మంత్రి సుమంత్రుడు రాజమహలు కు వచ్చాడు, కానీ అక్కడ ఉన్న ప్రతికూల పరిస్థితి ని చూసి లోనికి వెళ్ళటానికి భయపడసాగాడు. భయం కారణంగా ఏదీ అడగలేక ఉన్నాడు. అప్పుడు అశుభం తో కూడినటువంటి, శుభం లేనటువంటి కైకేయీ ఇలా అంది.

247 పరీ న రాజహి నీద నిసి హేతు జాన జగదీసు. 2.38.D1
248 రాము రాము రటి భోరు కియ కహయి న మరము మహీసు. 2.38.D2

"రాజుకు రాత్రంతా నిద్ర లేదు, దాని కారణం కేవలం భగవంతుడికి తెలుసు. రామ-రామ అంటూ తెల్లవారిపోయింది."

249 ఆనహు రామహి బేగి బోలాయీ. సమాచార తబ పూంఛేహు ఆయీ. 2.39.C1
250 కరునామయ మృదు రామ సుభావూ. ప్రథమ దీఖ దుఖు సునా న కావూ. 2.40.C3
"అందువల్ల నువ్వు త్వరగా వెళ్లి రాముణ్ణి పిలుచుకొని రా, అపుడు మిగిలిన సమాచారం అడుగవచ్చు." రాముడు కోమలమైన కరుణ కలిగిన స్వభావమున్నవాడు. అక్కడికి వచ్చి తానూ మొదటిసారిగా తన జీవితంలో కని విని ఎరుగని దుఃఖాన్ని చూసాడు.

251 మోహి కహు మాతు తాత దుఖ కారన. కరిఅ జతన జేహిం హోయి నివారన. 2.40.C5
252 దేన కహేన్హి మోహి దుయి బరదానా. మాగేవుం జో కఛు మోహి సోహానా. 2.40.C7
రాముడు కైకేయి తో అన్నాడు, "ఓ మాతా! నాకు తండ్రిగారి దుఃఖానికి కారణం చెప్పండి, దాన్ని దూరం చేసేందుకు ఉపాయాన్ని ఆలోచించగలను." కైకేయి అంది, "హే రామా! రాజుగారు నాకు రెండు వరాలు ఇచ్చారు. వాటిని నేను ఈ రోజు అడిగాను."

253 సబ ప్రసంగు రఘుపతిహి సునాయీ. బైఠి మనహుం తను ధరి నిఠురాయీ. 2.41.C4
254 భరతు ప్రానప్రియ పావహిం రాజూ. బిధి సబ బిధి మోహి సనముఖ ఆజూ. 2.42.C1
రామునికి అన్ని మాటలు వివరించి, రాణీ కైకేయి శరీరం నిష్ఠూరం నిండినట్టు కూర్చుండి పోయింది. రాముడు అన్నాడు, "నా ప్రియమైన అనుజుడు భరతుడు రాజు అవుతాడు, ఈ రోజు ఆ భగవంతుడు అన్ని రకాలుగా నాకు అనుకూలంగా ఉన్నాడు."

255 జోంన జావుం బన ఐసేహు కాజా. ప్రథమ గనిఅ మోహి మూఢ సమాజా. 2.42.C2
256 ఆయసు పాలి జనమ ఫలు పాయీ. ఐహవుం బేగిహిం హోవు రజాయీ. 2.46.C3
"ఇటువంటి మంచి పని కొరకు నేను వనవాసం వెళ్ళక పోతే, మూర్ఖుల సమాజంలో నా పేరు మొదటిలో గుర్తించబడుతుంది. మీ ఆజ్ఞ ను శిరసా వహిస్తూ, ఈ జన్మను సార్థకం చేసుకుంటాను. నేను త్వరగా వనవాసం ముగించి తిరిగి వస్తాను. నాకు ఆజ్ఞ ఇవ్వండి."

257 సమాచార తేహి సమయ సుని సీయ ఉఠీ అకులాయి. 2.57.D1
258 జాయి సాసు పద కమల జుగ బంది బైఠి సిరు నాయి. 2.57.D2
రాముని వనవాస సమాచారం తెలిసిన సీత భయపడింది. తన అత్త కౌసల్యగారి చరణాలకు నమస్కరించి తల వంచి కూర్చుండి పోయింది.

259 చలన చహత బన జీవన నాథూ. కేహి సుకృతీ సన హోయిహి సాథూ. 2.58.C3
260 కీ తను ప్రాన కి కేవల ప్రానా. బిధి కరతబు కఛు జాయి న జానా. 2.58.C4
ఆమె ఆలోచించసాగింది, ఈ రోజు నా పతి అరణ్యాలకు వెళుతున్నాడు. యే పుణ్య కర్మలవల్ల నాకు అయన సహగమనం సాధ్యపడుతుంది. ఈ శరీరము, మరియు ప్రాణము రెండూ అతనితో వెళతాయా లేక ప్రాణాలు మాత్రమేనా? ఆ బ్రహ్మదేవుడు ఏమి చేయనున్నాడు, పాలు పోవటం లేదు.

261 మాతు సమీప కహత సకుచాహీం. బోలే సమవు సముఝి మన మాహీం. 2.61.C1
రాముడు తల్లి ఎదుట చెప్పటానికి సంకోచించినా, సమయాన్ని అనుసరించి విషయాన్ని తెలిపాడు.

262 హంసగవని తుష్హ నహిం బన జోగూ. సుని అపజసు మోహి దేహియి లోగూ. 2.63.C5
263 రహహు భవన అస హృదయం బిచారీ. చందబదని దుఖు కానన భారీ. 2.63.C8
"ఓ హంసగామిని! నీకు వనగమన యోగ్యం కాదు. నువ్వు వెళ్ళటం వల్ల ప్రజలు నన్ను నిందిస్తారు. హృదయంలో ఇలా ఆలోచిస్తూ ఇంటి పట్టునే ఉండు, అరణ్యం లో చాలా ఇబ్బందులు ఉంటాయి."

264 సహజ సుహృద గుర స్వామి సిఖ జోన కరయి సిర మాని. 2.63.D1
265 సో పఛితాయి అఘాయి ఉర అవసి హోయి హిత హాని. 2.63.D2
"మంచి కోరే స్వభావముగల గురువు, మంచి ని బోధించే స్వామీ మాటలను వినని వానికి మేలు జరగదు, పశ్చాతాపముతో మనసు రగులుతుంది, హాని కలుగుతుంది."

266 మైం పుని సముఝి దీఖి మన మాహీం. పియ బియోగ సమ దుఖు జగ నాహీం. 2.64.C7
267 కహేవు కృపాల భానుకులనాథా. పరిహరి సోచు చలహు బన సాథా. 2.68.C3
సీత అంది, "ఓ నాథా ! నేను కూడా ఈ విషయము గురించి మనసులో బాగా ఆలోచించాను. భర్త వియోగం కన్నా పెద్ద దుఃఖం స్త్రీకి ఉండదు." ఈ మాట విని సూర్య వంశోద్ధారకుడు రాముడు సీతను అన్ని ఆలోచనలను మాని తనతో రమ్మని అన్నాడు.

268 సమాచార జబ లఛిమన పాయే. బ్యాకుల బిలఖ బదన ఉఠి ధాయే. 2.70.C1
269 రామ బిలోకి బంధు కర జోరే. దేహ గేహ సబ సన తృను తోరే. 2.70.C6

లక్ష్మణునికి ఈ విషయం తెలిసింది. అతను అత్యంత దుఃఖముతో రాముని వద్దకు పరిగెత్తాడు. తన రెండు చేతులు జోడించి, శరీరము ఇంటి తో ఏ మాత్రం సంబంధం లేనట్టుగా నిలబడి ఉన్న లక్ష్మణుడను, రాముడు చూసాడు.

270 మైం బన జావుం తుమ్హహి లేయి సాథా. హెూయి సబహి బిధి అవధ అనాథా. 2.71.C3
271 గురు పితు మాతు ప్రజా పరివారూ. సబ కహుం పరయి దుసహ దుఖ భారూ. 2.71.C4
రాముడు అన్నాడు, "నేను నిన్ను నాతో పాటుగా వనాలకు తీసుకొని వెళ్ళితే అయోధ్య అన్నిరకాలుగా అనాథ అవుతుంది. గురువులకు, తల్లి-తండ్రులకు మరియు సమస్త బంధు మిత్రులకు కూడా భరించలేని దుఃఖము కలుగుతుంది."

272 ఉతరు న ఆవత ప్రేమ బస గహే చరన అకులాయి. 2.71.D1
273 నాథ దాసు మైం స్వామి తుమ్హ తజహు త కాహ బసాయి. 2.71.D2
ప్రేమ నిండిన కంఠముతో రాముని చరణాలను పట్టుకుని లక్ష్మణుడు ఇలా అన్నాడు, "ఓ నాథా! మీరు నా స్వామి మరియు నేను మీ దాసుడను, మీరే నన్నువదిలిపెడితే నాకు దిక్కెవ్వరు?"

274 గుర పితు మాతు న జానవుం కాహూ. కహవుం సుభావు నాథ పతిఆహూ. 2.72.C4
275 మోరేం సబయి ఏక తుమ్హ స్వామీ. దీనబంధు ఉర అంతరజామీ. 2.72.C6
"ఓ నాథా! నాకు మీరు తప్ప గురువు, తల్లి-తండ్రులు ఎవరు తెలీదు. మీరు దీనబంధువు, అందరి హృదయాలలోని విషయాలను గుర్తించగల సమర్థులు. స్వామీ! నాకు మీరే సర్వస్వము."

276 మాగహు బిదా మాతు సన జాయీ. ఆవహు బేగి చలహు బన భాయీ. 2.73.C1
లక్ష్మణుడి ప్రార్థన విని రాముడన్నాడు, "ఓ అనుజా! వెళ్లి తల్లి ఆశీర్వాదము తీసుకొని త్వరగా రా, మనం శీఘ్రముగా వనానికి బయలు దేరాలి."

277 పూంఛే మాతు మలిన మన దేఖీ. లఖన కహీ సబ కథా బిసేషీ. 2.73.C5
278 జౌం పై సీయ రాము బన జాహీం. అవధ తుమ్హార కాజు కఛు నాహిం. 2.74.C4
లక్ష్మణుడు తన తల్లి దగ్గరకు వెళ్ళాడు. తల్లి తనయుడి మొఖంలో దీన భావము చూసి కారణం అడిగింది. లక్ష్మణుడు జరిగిందంతా వివరించాడు. తల్లి అంది, "రాముడు, సీత వనాలకు వెళుతుంటే అయోధ్యలో నీకు పని లేదు."

279 బంది రామ సియ చరన సుహాయే. చలే సంగ నృపమందిర ఆయే. 2.76.C2
280 సియ సమేత దోవు తనయ నిహారీ. బ్యాకుల భయవు భూమిపతి భారీ. 2.76.C8
తల్లి తో అనుమతి తీసుకుని లక్ష్మణుడు, రాముడు సీత ఆమె చరణాలకు నమస్కరించి దశరథ మహారాజు మహలు లోనికి వచ్చారు. సీత తో పాటుగా తన ఇద్దరు కొడుకులను వనాలకు వెళ్ళడము చూసి రాజుగారు చాలా దుఃఖపడ్డారు.

281 నాయి సీసు పద అతి అనురాగా. ఉఠి రఘుబీర బిదా తబ మాగా. 2.77.C2
282 రాము తురత ముని బేషు బనాయీ. చలే జనక జననిహి సిరు నాయీ. 2.79.C8
అప్పుడు రాముడు చాలా ప్రేమతో తన తండ్రిగారి చరణాలను స్పృశిస్తూ, నమస్కరిస్తూ అనుమతి అడిగాడు. తరువాత ముని వేషధారి గా మారి, తల్లి-తండ్రులకు నమస్కరించి బయలుదేరాడు.

283 సజి బన సాజు సమాజు సబు బనితా బంధు సమేత. 2.79.D1
284 బంది బిప్ర గుర చరన ప్రభు చలే కరి సబహి అచేత. 2.79.D2
అరణ్యానికి కావలసిన సామాగ్రి తీసుకుని, రాముడు తన భార్య సీత తో, తమ్ముడు తో కలిసి బ్రాహ్మణులకు మరియు గురువులకు ప్రణామాలను అందించాడు. వారిని అచేతనావస్తాలో విడిచి వనములకు ప్రస్థానం గావించాడు.

285 సీతా సచివ సహిత దోవు భాయీ. సృంగబేరపుర పహుంచే జాయీ. 2.87.C1
కొంత సమయం లో సీత మరియు ఇద్దరు అన్నదమ్ములు శృంగవేరపురం చేరుకున్నారు.

286 యహ సుధి గుహం నిషాద జబ పాయీ. ముదిత లియే ప్రియ బంధు బోలాయీ. 2.88.C1
287 నాథ కుసల పద పంకజ దేఖేం. భయవుం భాగభాజన జన లేఖేం. 2.88.C5
నిషాదరాజు గుహునికి రాముని ఆగమన సమాచారం అందింది. అతను తన అన్నదమ్ములతో బంధు వర్గంతో కూడి రాముని ముందు వచ్చి ఇలా అన్నాడు, "ఓ నాథా! మీ చరణ కమలములు దర్శనముతోనే నేను తరించాను. ఇపుడు గొప్ప వ్యక్తుల పట్టికలో నా పేరు కూడా చేరుతుంది."

288 లై రఘునాథహి ఠావుం దేఖావా. కహేవు రామ సబ భాంతి సుహావా. 2.89.C5
అతను రామునికి రాత్రివేళ ఉండటానికి విడిది చూపించాడు. రాముడు అతన్ని ప్రశంసిస్తూ అన్నాడు, "ఈ ప్రదేశం అన్నివిధాలుగా బహు సుందరముగా ఉన్నది."

289 బరబస రామ సుమంత్రు పఠాయే. సురసరి తీర ఆపు తబ ఆయే. 2.100.C2
290 మాగీ నావ న కేవటు ఆనా. కహయి తుమ్హార మరము మైం జానా. 2.100.C3

రెండవ రోజు రాముడు బలవంతంగా మంత్రి సుమంత్రుడిని, వెనుదిరిగి పంపి గంగా నదీ తీరానికి చేరుకున్నారు. గంగా నదీ దాటేందుకు నావను అడిగారు, కానీ తను పడవ తీసుకురాలేదు, "మీ రహస్యం అర్థ మైయింది," అని అన్నాడు.

291 ఛుఅత సిలా భయి నారి సుహాయీ. పాహన తేం న కాఠ కఠినాయీ. 2.100.C5
292 జౌం ప్రభు పార అవసి గా చహహూ. మోహి పద పదుమ పఖారన కహహూ. 2.100.C8

"మీ చరణాల ధూళి సోకి ఒక శిల స్త్రీ గా మారింది. నా పడవ చెక్కతో చేసింది, అది శిల కన్నా గట్టిది కాదు. ఓ నాధా! మీరు నదీ దాటాలంటే మొదట మీ చరణాలు కడిగెందుకు అజ్ఞాపించండి."

293 కృపాసింధు బోలే ముసుకాయీ. సోయి కరు జేంహి తవ నావ న జాయీ. 2.101.C1
294 అతి ఆనంద ఉమగి అనురాగా. చరన సరోజ పఖారన లాగా. 2.101.C7

కృపా సింధు రాముడు నవ్వుతూ అన్నాడు, "ఓ కేవట్! నీ పడవకు హాని కాకుండా ఏమి చేయాలనుకున్నా చేయి." అపుడు కేవట్ అత్యంత సంతోషంగా రాముని చరణాలను కడుగనారంభించాడు.

295 పద పఖారి జలు పాన కరి ఆపు సహిత పరివార. 2.101.D1
296 పితర పారు కరి ప్రభుహి పుని ముదిత గయవు లేయి పార. 2.101.D2

రాముని చరణాలను కడిగి ఆ నీటిని కుటుంబ సమేతముగా త్రాగి, తన పితృ దేవతలను తరింపచేసాడు, మరియు రాముని సంతోషముగా గంగా తీరం దాటించాడు.

297 కేవట ఉతరి దండవత కీన్హా. ప్రభుహి సకుచ ఏహి నహిం కఛు దీన్హా. 2.102.C2
298 పియ హియ కీ సియ జాననిహారీ. మని ముదరీ మన ముదిత ఉతారీ. 2.102.C3

కేవట్ రాముని తీరాన దించి నమస్కరించాడు. రాముడు అనుకున్నాడు ఇతనకు నేను ఏమి ఇవ్వలేదని. భర్త మనసులోని మాటను గ్రహించిన సీత సంతోషముతో తన చేతిలోని రత్నపు ఉంగరాన్ని తీసి రాముని చేతిలో పెట్టింది.

299 కహేవు కృపాల లేహి ఉతరాయీ. కేవట చరన గహే అకులాయీ. 2.102.C4
300 నాథ ఆజు మైం కాహ న పావా. మిటే దోష దుఖ దారిద దావా. 2.102.C5

రాముడు కేవట్ తో నదిని దాటించినందుకు రొక్కం తీసుకోమన్నారు, అపుడు అతడు రాముని చరణాలను పట్టుకొని ఇలా అన్నాడు, "ఓ నాథా! ఈ రోజు నాకు దొరకనిది ఇక ఏమి లేదు? నాలోని ఉన్న అన్ని లోపాలు, దుఃఖములు మరియు దరిద్రము ఈ రోజు సంపూర్ణంగా నాశనం అయ్యాయి."

301 బహుత కీన్హ ప్రభు లఖన సియం నహిం కఛు కేవటు లేయి. 2.102.D1
302 బిదా కీన్హ కరునాయతన భగతి బిమల బరు దేయి. 2.102.D2

రాముడు, సీత మరియు లక్ష్మణుడు ఎంతగా నచ్చచెప్పినా కేవట్ తనకు ఏమీ వద్దని మొండికేసాడు. అపుడు రాముడు తనకి నిర్మలమైన భక్తి ని వరంగా ప్రసాదించి అక్కడి నుండి ముందుకు బయలుదేరాడు.

303 తబ గనపతి సివ సుమిరి ప్రభు నాయి సురసరిహి మాథ. 2.104.D1
304 సఖా అనుజ సియ సహిత బన గవను కీన్హ రఘునాధ. 2.104.D2

అపుడు రాముడు గణనాధుడను మరియు శివుని స్మరిస్తూ గంగా నదికి నమస్కరించి మిత్రుడు గుహుడు, సీత మరియు లక్ష్మణుని తో అరణ్యములకు బయలుదేరాడు.

305 తబ ప్రభు భరద్వాజ పహిం ఆయే. కరత దండవత ముని ఉర లాయే. 2.106.C7
306 ఆజు సుఫల తపు తీరథ త్యాగూ. ఆజు సుఫల జప జోగ బిరాగూ. 2.107.C5

కొంత సమయం తరువాత ప్రభు రాముడు భరద్వాజ ముని ఆశ్రమానికి చేరుకున్నాడు. మునిని సాష్టాంగ ప్రణామము చేసిన వెంటనే ముని రామునిని హృదయనికి హత్తుకుని ఇలా అన్నారు, "ఓ ప్రభు! ఈ రోజు నా జపము, తపము, యోగము, త్యాగము, తీర్థ నివాసము, వైరాగ్యము సిద్ధించాయి."

307 సుని ముని బచన రాము సకుచానే. భావ భగతి ఆనంద అఘానే. 2.108.C1
308 సో బడ సో సబ గున గన గేహూ. జేహి మునీస తుమ్హ ఆదర దేహూ. 2.108.C3

ముని మాటలు విని రాముడు సంతోషించి భక్తి భావముతో, ఆనందముతో సంతృప్తి పొంది ఇలా అన్నాడు, "ఓ మునీశ్వరా! మీరు ఎవరిని ఆదరిస్తారో అతనే గొప్పవాడు. అతనిలో అన్ని సద్గుణాలు ఇమిడి ఉంటాయి."

309 రామ కీన్హ బిశ్రామ నిసి ప్రాత ప్రయాగ నహాయి. 2.108.D1
310 చలే సహిత సియ లఖన జన ముదిత మునిహి సిరు నాయి. 2.108.D2

రాముడు రాత్రి అక్కడే విశ్రమించాడు. ప్రొద్దున్న ప్రయాగరాజ యందు స్నానమాచరించి సంతోషించి మునికి నమస్కరించి సీత, లక్ష్మణుడు, గుహునితో బయలుదేరాడు.

311 ఆగే రాము లఖను బనే పాఛేం. తాపస బేష బిరాజత కాఛేం. 2.123.C1
312 ఉభయ బీచ సియ సోహతి కైసే. బ్రహ్మ జీవ బిచ మాయా జైసే. 2.123.C2
రాముడు ముందుగా నడుస్తుంటే లక్ష్మణుడు అతనిని అనుసరించాడు. తపస్విగా ఇద్దరూ బహు ముచ్చటగా కనిపిస్తున్నారు. వారి మధ్య సీత, బ్రహ్మ మరియు జీవము మధ్య మాయ వలె అగుపిస్తూ ఉంది.

313 దేఖత బన సర సైల సుహాయే. బాలమీకి ఆశ్రమ ప్రభు ఆయే. 2.124.C5
314 దేఖి పాయ మునిరాయ తుమ్హారే. భయే సుకృత సబ సుఫల హమారే. 2.126.C1
అందమైన వనాలను, సరోవరాలను, పర్వతాలను తిలకిస్తూ రాముడు వాల్మీకి ఆశ్రమానికి చేరుకున్నారు. ప్రభువు అన్నారు, "ఓ మునిరాజా! ఈ రోజు మీ చరణాలను దర్శించుకున్న మా అన్ని పుణ్య కార్యాలు సిద్ధించాయి."

315 అబ జహం రావుర ఆయసు హొయీ. ముని ఉదబేగు న పావై కోయీ. 2.126.C2
316 అస జియం జాని కహిఅ సోయి ఠావుం. సియ సౌమిత్రి సహిత జహం జావుం. 2.126.C5
"మీ ఆజ్ఞ తో, ఋషి-మునులకు ఇబ్బంది కలగని ఒక ప్రాంతము నాకు సూచించండి, అక్కడ నేను, సీత, లక్ష్మణునితో ఉంటాను."

317 పూంఛేహు మోహి కి రహౌం కహం మైం పూంఛత సకుచావుం. 2.127.D1
318 జహం న హొహు తహం దేహు కహి తుమ్హహి దేఖావౌం ఠావుం. 2.127.D2
ముని ఇలా అన్నారు, "ఓ రామా! మీరు నన్నుఎక్కడ ఉండాలని అడుగుతున్నారా? మీరు లేని స్థానము ఏదని, నేను మీకు చూపాలి. మీరు నాకు ఆ స్థానాన్ని చూపండి, తరువాత నేను మీకు ఉండటానికి ఆ స్థానమును చూపుతాను."

319 కామ కోహ మద మాన న మోహా. లోభ న ఛోభ న రాగ న ద్రోహా. 2.130.C1
320 జిన్హ కేం కపట దంభ నహిం మాయా. తిన్హ కేం హృదయ బసహు రఘురాయా. 2.130.C2
"ఎవరి మనసులో కామము, క్రోధము, మదము, అభిమానము, మోహము, లోభము, క్షోభము, రాగము, ద్రోహము, గర్వము, మాయ ఉండవో వారి హృదయాలలో మీరు నివసించండి."

321 తుమ్హహి ఛాడి గతి దూసరి నాహీం. రామ బసహు తిన్హ కే మన మాహీం. 2.130.C5
"మీరు లేని, వేరే ఆశ్రయం దొరకని వారి మనసు లో మీరు నివసించండి."

322 కహ ముని సునహు భానుకులనాయక. ఆశ్రమ కహవుం సమయ సుఖదాయక. 2.132.C2
323 చిత్రకూట్ గిరి కరహు నివాసూ. తహ తుమ్హార సబ భాంతి సుపాసూ. 2.132.C3
తరువాత ముని ఇలా అన్నారు, "ఓ సూర్యకుల తిలకమా! సమయాన్ని అనుసరించి మీకు సుఖాన్ని అందించే స్థానమును తెలుపుతాను. మీరు చిత్రకూట పర్వతం పై నివసించండి. అది మీకు అన్నివిధాలుగా అనుకూలంగా ఉంటుంది."

324 చిత్రకూట్ మహిమా అమిత కహీ మహాముని గాయి. 2.132.D1
325 ఆయి నహాయి సరిత బర సియ సమేత దోవు భాయి. 2.132.D2
తరువాత అతను చిత్రకూట పర్వతం యొక్క మహిమను వివరించారు. సీతా సమేతంగా అన్నదమ్ములిద్దరూ అక్కడికి వెళ్లి, సమీపములో ఉన్న మందాకినీ నది లో స్నానం ఆచరించారు.

326 చిత్రకూట్ రఘునందను ఛాయే. సమాచార సుని సుని ముని ఆయే. 2.134.C5
327 జబ తే ఆయి రహే రఘునాయకు. తబ తేం భయవు బను మంగలదాయకు. 2.137.C5
రాముడు చిత్రకూట పర్వతం పై నివాసము ఉన్నారు అన్న మాట తెలిసిన పిమ్మట అనేక ఋషులు-మునులు అక్కడికి వచ్చారు. రఘుకుల నాయకుడు వనములు లో నీ నివసించగా అది మంగలకరముగా మారింది.

328 కహేవుం రామ బన గవను సుహావా. సునహు సుమంత్ర అవధ జిమి ఆవా. 2.142.C4
329 అవధ ప్రబేసు కీన్హ అంధిఆరేం. పైఠ భవన రథు రాఖి దుఆరేం. 2.147.C5
తులసీదాస్ అంటారు నేను శ్రీరాముని అందమైన వనవాసాన్ని వర్ణించాను. ఇపుడు సుమంత్రుడు ఏ విధంగా అయోధ్య తిరిగి వచ్చారు అన్నది చూద్దాము. రాత్రి అవుతుండగా ఆతను అయోధ్యలో ప్రవేశించాడు. రథాన్ని ద్వారం వద్ద వదలి రాజమహల లోనికి మౌనం గా ప్రవేశించాడు.

330 అతి ఆరతి సబ పూంఛహిం రానీ. ఉతరు న ఆవ బికల భయి బానీ. 2.148.C1
331 జాయి సుమంత్ర దీఖ కస రాజా. అమిఅ రహిత జను చందు బిరాజా. 2.148.C4

దుఃఖముతోనున్న రాణులు రాముని గూర్చి అడిగారు, కానీ సుమంత్రుడి గొంతుకు మూగబోయింది తాను ఎవరికి బదులివ్వలేదు, మహారాజు కాంతి లేని చంద్రుడి వలే కానవచ్చాడు.

332 బిలపత రావు బికల బహు భాంతీ. భయి జుగ సరిస సిరాతి న రాతీ. 2.155.C3
333 హా రఘునందన ప్రాన పిరీతే. తుమ్హ బిను జిఅత బహుత దిన బీతే. 2.155.C7
మహారాజు దుఃఖముతో రకరకాలుగా విలపిస్తున్నారు. ఆ రాత్రి ఒక యుగంలా గడిచింది, రాత్రి సమయం స్తంభించినట్టు అనిపించింది. దుఃఖముతో రాజు అన్నారు, "ఓ రఘునందన! ఓ ప్రాణప్రియమైన రామా! నీవు లేకుండా ఎన్నో రోజులు జీవించాను.

334 రామ రామ కహి రామ కహి రామ రామ కహి రామ. 2.155.D1
335 తను పరిహరి రఘుబర బిరహ రావు గయవు సురధామ. 2.155.D2
పదే-పదే రామ-రామ అంటూ, రాముని వియోగంలో మహారాజు తన ప్రాణాలను విడిచి దేవలోకానికి వెళ్ళిపోయారు.

336 సోక బికల సబ రోవహిం రానీ. రూపు సీలు బలు తేజు బఖానీ. 2.156.C3
337 బిలపహిం బికల దాస అరు దాసీ. ఘర ఘర రుదను కరహిం పురబాసీ. 2.156.C5
శోకతప్తులైన రాణులందరూ మహారాజు గారి రూపము, శీలము, బలము, ప్రతాపము గూర్చి వర్ణిస్తూ దుఃఖముతో విలపిస్తూ ఉన్నారు. దాసి-దాసులు కూడా విలపించారు. అయోధ్యలోని ప్రతి ఇంట ప్రజలు విలపించసాగారు.

338 తేల నావ భరి నృప తను రాఖా. దూత బోలాయి బహురి అస భాషా. 2.157.C1
339 ధావహు బేగి భరత పహిం జాహూ. నృప సుధి కతహుం కహహు జని కాహూ. 2.157.C2
గురు వశిష్ఠులవారు పడవలో తైలమును నింపించి రాజుగారి మృతదేహాన్ని అందులో ఉంచమన్నారు. పిమ్మట దూతలను పిలిచి, "త్వరగా పరిగెత్తుకుని వెళ్లి, భరతుని తీసుకుని రండి, కానీ రాజుగారి మృత్యువు సమాచారం ఎవరికీ తెలపవద్దు." అని అన్నారు.

340 అనరథు అవధ అరంభేవు జబ తేం. కుసగున హోహిం భరత కహుం తబ తేం. 2.157.C5
341 దేఖహిం రాతి భయానక సప్నా. జాగి కరహిం కటు కోటి కలపనా. 2.157.C6
అయోధ్యలో అనర్థం మొదలైనప్పటి నుండి, భరతునికి అపశకునాలు ఎదురవుతున్నాయి. అతనికి రాత్రివేళలో చెడు కలలు పగటి పూట చెడు ఆలోచనలు వస్తూ ఉన్నాయి.

342 ఏహి బిధి సోచత భరత మన ధావన పహుంచే ఆయి. 2.157.D1
343 గుర అనుసాసన శ్రవన సుని చలే గనేసు మనాయి. 2.157.D2

భరతుడు ఈ విధంగా ఆలోచిస్తూ ఉండగా అయోధ్య నుండి దూతలు రానే వచ్చారు. గురువు ఆజ్ఞ విన్న వెంటనే, అక్కడ నుండి అయోధ్యకు బయలుదేరాడు.

344 సునహు భరత భావీ ప్రబల బిలఖి కహేవు మునినాథ. 2.171.D1
345 హాని లాభు జీవన మరను జసు అపజసు బిధి హాథ. 2.171.D2

అయోధ్య చేరిన వెంటనే అక్కడ పరిస్థితిని గమనించాడు. గురు వశిష్ఠులు దుఃఖముతో అన్నారు, "ఓ భరత! విధి చాల బలమైనది. లాభ-నష్టాలు, పుట్టుక-చావు, కీర్తి-అపకీర్తి అన్నియు ఆ బ్రహ్మదేవుడి చేతిలో ఉన్నాయి."

346 భయవు న అహయి న అబ హోనిహారా. భూప భరత జస పితా తుమ్హారా. 2.173.C6
347 రాయ రాజపదు తుమ్హ కహుం దీన్హా. పితా బచను ఫుర చాహిఅ కీన్హా. 2.174.C3

"ఓ భరత! మీ తండ్రి లాంటి రాజు వేరెవ్వరు లేరు, ఇక పైన ఉండబోరు. ఆయన నీకు రాజ సింహాసనం ప్రసాదించారు. మీ తండ్రిగారి ఆజ్ఞను నువ్వు శిరసావహించాలి."

348 సౌంపేహు రాజు రామ కై ఆయే. సేవా కరేహు సనేహ సుహాయే. 2.175.C8
349 కౌసల్యా ధరి ధీరజు కహయీ. పూత పథ్య గుర ఆయసు అహయీ. 2.176.C1

రాముడు ఎప్పుడు తిరిగి వస్తే అప్పుడు ఈ రాజ్యాన్ని అతనికి అప్పగించి స్నేహం తో అతనిని సేవించు. మాత కౌసల్య కూడా ధైర్యం చెబుతూ అంది, "ఓ పుత్రా! గురువు గారి ఆజ్ఞ తథ్యం అనగా హితకరమైనది."

350 మోహి ఉపదేసు దీన్హ గుర నీకా. ప్రజా సచివ సంమత సబహీ కా. 2.177.C1
351 హిత హమార సియపతి సేవకాయీ. సో హరి లీన్హ మాతు కుటిలాయీ. 2.178.C1

భరతుడు అన్నాడు, "గురువు గారు నాకు చక్కని ఉపదేశం ఇచ్చారు. మంత్రులు, ప్రజలందరి అభిప్రాయం కూడా ఇదే. నాకు ఏదైనా మంచి అనేది జరిగేది ఉంటె, అది శ్రీరాముని పాద సేవ మాత్రమే. మాత కైకేయి ఆ అవకాశాన్ని నా నుండి దూరం చేసింది."

352 జావు రామ పహిం ఆయసు దేహూ. ఏకహిం ఆక మోర హిత ఏహూ. 2.178.C7
353 భరతహి కహహి సరాహి సరాహీ. రామ ప్రేమ మూరతి తను ఆహీ. 2.184.C4

“నాకు అజ్ఞ ఇవ్వండి, నేను రాముని వద్దకు వెళ్తాను, ఇందులో నా శ్రేయస్సు కలదు.” అక్కడ ఉన్న వారందరూ, మీ శరీరము రాముని ప్రేమ కు నిలువెత్తు రూపము, అని భరతుని పొగడసాగారు.

354 అవసి చలిఅ బన రాము జహ భరత మంత్రు భల కీన్హ. 2.184.D1
355 సోక సింధు బూడత సబహి తుమ్హ అవలంబను దీన్హ. 2.184.D2

“ఓ భరత! మీరు మంచి మాట చెప్పారు. మనం ఖచ్చితంగా వనానికి వెళ్ళాలి. మేము అందరము శోక సాగరం లో మునిగి ఉన్నప్పుడు, మీరు మాకు చేయూతను ఇచ్చారు.”

356 సౌంపి నగర సుచి సేవకని సాదర సకల చలాయి. 2.187.D1
357 సుమిరి రామ సియ చరన తబ చలే భరత దోవు భాయి. 2.187.D2

విశ్వసనీయమైన సేవకులకు నగరాన్ని అప్పగించి, అందరికీ నమస్కరించి, సీతారాముల చరణాలను స్మరించి, ఇద్దరు అన్నదమ్ములు బయలుదేరారు.

358 నహిం పద త్రాన సీస నహిం ఛాయా. పేము నేము బ్రతు ధరము అమాయా. 2.216.C5
359 ఏహి బిధి భరత చలే మగ జాహీం. దసా దేఖి ముని సిద్ధ సిహాహీం. 2.220.C5

వారి శిరస్సుల పైన ఛత్రము కానీ, పాదాలకు పాదరక్షలు కానీ లేవు. వారి ప్రేమ, ఆచారాలు, ధర్మము, నిజమైనవి. భరతుని ఈ విధంగా బయలుదేరటం చూసి సిద్ధులు, మునులు కూడా ఆతనిని కొనియాడారు.

360 మిలహిం కిరాత కోల బనబాసీ. బైఖానస బటు జతీ ఉదాసీ. 2.224.C4
361 కరి ప్రనాము పూంఛహిం జేహిం తేహీ. కేహి బన లఖను రాము బైదేహీ. 2.224.C5

మార్గమధ్యం లో వారికి కిరాతకులు, కోల్ జాతి కి చెందిన అరణ్య వాసులు, వాన ప్రస్థ్యులు, బ్రహ్మచారులు, వైరాగ్యులు, సన్యాసులు అగుపించారు. భరతుడు వారందరినీ నమస్కరించి, “శ్రీరామడు, లక్ష్మణుడు మరియు సీత ఏ అరణ్యంలో ఉన్నారు,” అని అడిగారు.

362 తే ప్రభు సమాచార సబ కహహీం. భరతహి దేఖి జనమ ఫలు లహహీం. 2.224.C6
363 భరత దీఖ ప్రభు ఆశ్రము పావన. సకల సుమంగల సదను సుహావన. 2.239.C2

వారు రాముని సమాచారం తెలుపుతూ, భరతుని చూసి తమ జన్మ ధన్యమైనట్టు భావిస్తున్నారు. ముందుకు నడుస్తూ భరతునికి మంగళ ప్రదమైన రాముని అందమైన, పవిత్ర ఆశ్రమము కనిపించింది.

364 పాహి నాథ కహి పాహి గోసాయీ. భూతల పరే లకుట కీ నాయీ. 2.240.C2
365 ఉఠే రాము సుని పేమ అధీరా. కహుం పట కహుం నిషంగ ధను తీరా. 2.240.C8

"ఓ నాథా! రక్షించండి, రక్షించండి", అంటూ భరతుడు ఒక కొమ్మ వలే భూమి మీద వాలిపోయాడు. భరతుని కంఠ స్వరం రాముని మనసు కలచివేసింది. వారి వస్త్రాలు ఒక వైపు, ధనుస్సు ఒక వైపు, బాణాలు ఇంకో వైపు, చెల్లాచెదురుగా పడి పోయాయి.

366 బరబస లియే ఉఠాయి ఉర లాయే కృపానిధాన. 2.240.D1
367 భరత రామ కీ మిలని లఖి బిసరే సబహి అపాన. 2.240.D2

భరతుని లేపి రాముడు తన గుండెకు హత్తుకున్నాడు. భరతుడు-రాముని యి కలయిక చూసిన వారందరూ తమ లో తాము మైమరచిపోయారు.

368 తబ ముని బోలే భరత సన సబ సంకోచు తజి తాత. 2.259.D1
369 కృపాసింధు ప్రియ బంధు సన కహహు హృదయ కై బాత. 2.259.D2

అప్పుడు గురు వశిష్ఠులువారు అన్నారు, "ఓ భరతా! సందేహామును విడిచి పెట్టి కృపా సింధువు రామునకు నీ మనసులోని మాటను తెలుపు."

370 దేవ ఏక బినతీ సుని మోరీ. ఉచిత హెూయి తస కరబ బహెూరీ. 2.268.C7
371 తిలక సమాజు సాజి సబు ఆనా. కరిఅ సుఫల ప్రభు జౌం మను మానా. 2.268.C8

భరతుడు ఇలా అన్నాడు, "ఓ ప్రభు, నాదొక విన్నపము ఆలకించండి, తరువాత మీకు ఎలా సబు అనిపిస్తే అలా చెయ్యండి. నేను రాజతిలకమునకు కావలసిన సామాగ్రి తెచ్చాను. ఓ ప్రభు! మీరు దీన్ని మనస్పూర్తిగా స్వీకరించి ఈ కార్యాన్ని సిద్ధించండి."

372 నాథ భరతు పురజన మహతారీ. సోక బికల బనబాస దుఖారీ. 2.290.C4
373 ఉచిత హెూయి సోయి కీజిఅ నాథా. హిత సబహీ కర రౌరేం హాథా. 2.290.C6

రాముడు గురు వశిష్ఠులవారితో ఇలా అన్నారు, "ఓ నాథా! భరతుడు, తల్లులు మరియు అయోధ్యావాసులందరూ నా వనవాసము తో దుఃఖిస్తున్నారు. మీరు ఏది సమ్మతమో అదే చేయండి. మా అందరి శ్రేయస్సు మీకు తెలుసు."

374 బిద్యమాన ఆపుని మిథిలేసూ. మోర కహబ సబ భాంతి భదేసూ. 2.296.C7
375 రావుర రాయ రజాయసు హెూయీ. రావురి సపథ సహీ సిర సోయీ. 2.296.C8
"మీరు, మహారాజు జనుకులువారు ఉండగా నేను ఏదీ చెప్పడం సమ్మతం కాదు. మీ ఆజ్ఞను నేను శిరసా వహిస్తాను."

376 రామ సపథ సుని ముని జనకు సకుచే సభా సమేత. 2.296.D1
377 సకల బిలోకత భరత ముఖు బనయి న ఉతరు దేత. 2.296.D2
రాముని శపథం విన్న ముని వశిష్ఠులు, జనకుడు, సభాసదులందరు కుంగి పోయారు. ఎవ్వరు ఏమీ చెప్పలేక, భరతుని వైపు చూడసాగారు.

378 సభా సకుచ బస భరత నిహారీ. రామబంధు ధరి ధీరజు భారీ. 2.297.C1
379 కరి ప్రనాము సబ కహ కర జోరే. రాము రావు గుర సాధు నిహెూరే. 2.297.C5
సభలో భయాందోళనను చూసిన భరతుడు ధైర్యము వహించాడు. పిదప అందరిని నమస్కారించి, రాముడు, జనకుడు మరియు ముని శ్రేష్ఠులందరితో ఇలా విన్నవించుకున్నారు.

380 ప్రభు పితు బచన మోహ బస పేలీ. ఆయవు ఇహాం సమాజు సకేలీ. 2.298.C5
381 సోక సనేహ కి బాల సుభాయే. ఆయవు లాయి రజాయసు బాయే. 2.300.C1
"నేను మీ మాటలు, తండ్రిగారి మాటలను ఉల్లఘించి, సమాజాన్ని తోడు తీసుకొని వచ్చాను. నేను శోకము, స్నేహము, బాల స్వభావముతో, ఆజ్ఞను తిరస్కరించి ఇక్కడికి వచ్చాను."

382 తబహుం కృపాల హేరి నిజ ఓరా. సబహి భాంతి భల మానేవు మోరా. 2.300.C2
383 కృపాసింధు సనమాని సుబానీ. బైఠాయే సమీప గహి పానీ. 2.301.C7
"ఓ కృపాలు! మీరు మీ వైపుగా ఆలోచిస్తూ అన్నిరకాలుగా నాకు మేలు కలిగేలా చేశారు." కృపాసింధు తన మృదు మాటలతో, భరతుని ఆదరభావముతో చెయ్యి పట్టుకుని దగ్గర కూర్చుండపెట్టుకున్నారు.

384 కరమ బచన మానస బిమల తుమ్హ సమాన తుమ్హ తాత. 2.304.D1
385 గుర సమాజ లఘు బంధు గున కుసమయ కిమి కహి జాత. 2.304.D2

రాముడన్నారు, "ప్రియమైన భరతా! కార్య నిర్వాహణము లో, వాక్ పరిపాలనలో, నిర్మలమైన మనస్తత్వములో నీకు నీవే సాటి. ఈ ప్రతికూల పరిస్థితిలో, గురువుల సమాజములో, అందరి ఎదుట, నా చిన్న తమ్ముని గుణాలను ఎలా వర్ణించగలను?"

386 తుమ్హహి బిదిత సబహీ కర కరమూ. ఆపన మోర పరమ హిత ధరమూ. 2.305.C3
387 సో తుమ్హ కరహు కరావహు మోహూ. తాత తరనికుల పాలక హోహూ. 2.306.C3

"ఓ భరతా! నీకు నీ కర్తవ్యాలు, నా కర్తవ్యాలు, మనకు హితకరమైన ధర్మము గురించి తెలుసు. నీవు ఆజ్ఞ అనుసరిస్తూ, నన్ను నా ధర్మాన్ని అనుసరించని, సూర్య వంశం పాలకుడిగా వర్ధిల్లు."

388 సో బిచారి సహి సంకటు భారీ. కరహు ప్రజా పరివారు సుఖారీ. 2.306.C5
389 జాని తుమ్హహి మృదు కహవు కఠోరా. కుసమయ తాత న అనుచిత మోరా. 2.306.C7

"మంచి అలోచనలతో, ప్రతికూల పరిస్థితులలో సహనం వహిస్తూ, ప్రజలను, కుటుంబాన్ని సుఖంగా కాపాడు. ఓ అనుజా! నువ్వు కోమలమైన మనసు గలవాడవు, ఇది తెలిసి కూడా నేను నీకు చాలా కఠినమైన మాటను చెబుతున్నాను. కష్టాలలో ఇలా జరగడం సహజమే. నేను ఏదీ తప్పు చెప్పటం లేదు."

390 హోహిం కుఠాయ సుబంధు సుహాయే. ఓడిఅహిం హాథ అసనిహు కే ఘాయే. 2.306.C8
391 పితు ఆయసు పాలిహిం దుహు భాయీ. లోక బేద భల భూప భలాయీ. 2.315.C4

"ప్రతికూల పరిస్థితులలో, సొదరలు ఒకరికి ఒకరు సహాయ పడతారు, వజ్ర దాడిని కూడా నిలిపే ధైర్యం సంపాదిస్తారు. మనము తండ్రిగారి ఆజ్ఞను పాటించాలి, ఎందుకంటే రాజు శ్రేయస్సు తో లోకమునకు వేదాలకు మంచి కలుగుతుంది."

392 అస బిచారి సబ సోచ బిహాయీ. పాలహు అవధ అవధి భరి జాయీ. 2.315.C6
393 బంధు ప్రబోధు కీన్హ బహు భాంతీ. బిను అధార మన తోషు న సాంతీ. 2.316.C2

"మిగతా ఆలోచనలను అన్ని విడిచి, నేను వనవాసం ముగించి వచ్చేవరకు అయోధ్యను పరిపాలించు." ఈ విధంగా తమ్ముడు భరతునికి నచ్చజెప్పాడు. కానీ ఏ విధమైన ఆసరా దొరకనందున భరతునికి సంతోషం, శాంతి కలుగలేదు.

394 ప్రభు కరి కృపా పాంవరీం దీన్హీం. సాదర భరత సీస ధరి లీన్హీం. 2.316.C4
395 భరత ముదిత అవలంబ లహే తేం. అస సుఖ జస సియ రాము రహే తేం. 2.316.C8

రాముడు దయ తలచి భరతుని కి తన పాదుకలను ఇచ్చాడు. వాటిని భరతుడు అత్యంత ఆదరభావముతో తన శిరస్సున ధరించాడు, అందువల్ల తనకు సాక్షాత్తు సీతరాములు, తనతో ఉన్నట్లు అనిపించింది.

396 లఖనహి భేంటి ప్రనాము కరి సిర ధరి సియ పద ధూరి. 2.318.D1
397 చలే సప్రేమ అసీస సుని సకల సుమంగల మూరి. 2.318.D2

లక్ష్మణుడిని కలిసి, నమస్కారము చేసి, సీత పాదధూళిని తల మీద ధరించి, సమస్త మంగళకరమైన ఆశీర్వాదాలు విని, వారి ప్రేమ ను పొందుతూ అక్కడి నుండి బయలుదేరాడు.

398 హృదయ రాము సియ లఖన సమేతా. చలే జాహిం సబ లోగ అచేతా. 2.320.C7
399 ప్రభు గున గ్రామ గనత మన మాహీం. సబ చుపచాప చలే మగ జాహీం. 2.322.C2

అందరు తమ-తమ మనసులలో సీత, రామ-లక్ష్మణులను తలుస్తూ అత్యంత దుఃఖముతో అయోధ్యకు బయలుదేరారు. ప్రభు గుణగణాలను మనసులోనే స్మరిస్తూ అందరు మార్గాన్ని అనుసరించారు.

400 సచివ సుసేవక భరత ప్రబోధే. నిజ నిజ కాజ పాయి సిఖ ఓధే. 2.323.C1
401 నందిగావ కరి పరన కుటీరా. కీన్హ నివాసు ధరమ ధుర ధీరా. 2.324.C2

అయోధ్యకు చేరిన భరతుడు మంత్రులకు సేవకులకు వారు చేయవలసిన పనులను గూర్చి వివరించారు. వారు వారి పనులలో నిమగ్నమయ్యారు. ధర్మన్ని అనుసరిస్తూ ధైర్యవంతుడైన భరతుడు నందిగ్రామం లో ఒక కుటీరాన్ని నిర్మించి ఉండసాగాడు.

402 నిత పూజత ప్రభు పాంవరీ ప్రీతి న హృదయ సమాతి. 2.325.D1
403 మాగి మాగి ఆయసు కరత రాజ కాజ బహు భాంతి. 2.325.D2

భరతుడు ప్రతి రోజు పాదుకలను పూజించేవాడు, వారు ప్రేమను భద్ర పరచుకో లేకున్నరు. పాదుకల ఆజ్ఞ పొంది పనులు నిర్వహించేవాడు.

404 భరత చరిత కరి నేము తులసీ జో సాదర సునహిం. 2.326.S1
405 సీయ రామ పద పేము అవసి హెూయి భవ రస బిరతి. 2.326.S2

ఎవరైతే భరతుని చరిత్ర నియమ-నిష్టలతో వింటారో వారికి సీతా-రామ చరణాల పట్ల ప్రేమ కలుగునని తులసీదాస్ అంటారు.

అరణ్య కాండ

406 రఘుపతి చిత్రకూట్ బసి నానా. చరిత కియే శ్రుతి సుధా సమానా. 3.3.C1

చిత్రకూట పర్వతమందు నివసించే సమయంలో రఘునాధుడు చేసిన మహత్కార్యములను వినడానికి చాలా ప్రియమైనవి.

407 బహురి రామ అస మన అనుమానా. హెూయిహి భీర సబహిం మోహి జానా. 3.3.C2
408 సకల మునిన్హ సన బిదా కరాయీ. సీతా సహిత చలే ద్వౌ భాయీ. 3.3.C3

కొన్ని రోజుల తరువాత రాముడు మనుషులు తన గురించి తెలుసుకుంటున్నారు అని గ్రహించాడు. ఇక్కడికి తండోపతండాలుగా ప్రజలు వస్తారు. అందువల్ల ఋషి-మునుల నుండి అనుమతి పొంది లక్ష్మణుడు మరియు సీతతో కలసి పయణము అయ్యారు.

409 అత్రి కే ఆశ్రమ జబ ప్రభు గయవూ. సునత మహాముని హర్షిత భయవూ. 3.3.C4
410 అనుసుయియా కే పద గహి సీతా. మిలీ బహెూరి సుసీల బినీతా. 3.5.C1

అప్పుడు ప్రభు అత్రి ఋషి ఆశ్రమానికి చేరుకున్నాడు, మహాముని చాలా సంతోషించారు. సుశీల మరియు వినమ్రమైన సీత ఋషి-పత్నీ అనసూయ చరణాలకు నమస్కరించింది.

411 దిబ్య బసన భూషన పహిరాయే. జే నిత నూతన అమల సుహాయే. 3.5.C3
412 కహ రిషిబధూ సరస మృదు బానీ. నారిధర్మ కఛు బ్యాజ బఖానీ. 3.5.C4

అనసూయ సీతను దివ్యమైన వస్త్రములు, ఆభరణముల తో అలంకరించింది, అవి నిత్యము నూతన, స్వచ్ఛముగా, నిర్మలంగా ఉండేవి. తరువాత ఋషి-పత్నీ తన కోమలమైన స్వరముతో స్త్రీల ధర్మాములను తెలియచేసింది.

413 సును సీతా తవ నామ సుమిరి నారి పతిబ్రత కరహి. 3.5b.S1
414 తోహి ప్రానప్రియ రామ కహివు కథా సంసార హిత. 3.5b.S2

"హే సీతా! విను, నీ పేరు తలచి స్త్రీలు పతివ్రత ధర్మాన్ని అనుసరిస్తారు. నీకు రాముడు ప్రాణాలు కన్నా ప్రియమైన వాడు, నేను చెప్పిన ఈ పతివ్రతా ధర్మము కేవలం ప్రపంచానికి మేలు జరగాలని మాత్రమే చెప్పాను."

415 ముని పద కమల నాయి కరి సీసా. చలే బనహి సుర నర ముని ఈసా. 3.7.C1

అత్రి ముని చరణాలకు నమస్కరించి, దేవతలు, మానవులు, ఋషి-మునులకు స్వామి అయినా శ్రీరాముడు అరణ్యానికి బయలుదేరాడు.

416 మిలా అసుర బిరాధ మగ జాతా. ఆవతహీం రఘువీర నిపాతా. 3.7.C6

417 పుని రఘునాథ చలే బన ఆగే. మునిబర బృంద బిపుల సంగ లాగే. 3.9.C5

మార్గమధ్యం లో విరాధుడు అనే రాక్షసుడు ఎదురు పడిన వెంటనే రాముడు వధించాడు. ఎంతో మంది శ్రేష్ఠ ఋషులు వారి తో తోడైయారు.

418 అస్థి సమూహ దేఖి రఘురాయా. పూఛీ మునిన్హ లాగి అతి దాయా. 3.9.C6

419 నిసిచర నికర సకల ముని ఖాయే. సుని రఘుబీర నయన జల ఛాయే. 3.9.C8

మార్గమధ్య లో రాముని ఎదుట పడి ఉన్న ఎముకల రాశిని చూసి, ఋషి-మునులను అందుకు కారణం అడిగాడు. రాక్షసుల ద్వారా మునులను చంపి తినబడిన కళేబరాల సంగతి తెలిసిన రాముని నేత్రాలు నుండి అశ్రువులు ప్రవహించాయి.

420 నిసిచర హీన కరవు మహి భుజ ఉఠాయి పన కీన్హ. 3.9.D1

421 సకల మునిన్హ కే ఆశ్రమన్హి జాయి జాయి సుఖ దీన్హ. 3.9.D2

ఆజానుబాహుడు ప్రభు భూమి పైన ఉన్న రాక్షసులందరినీ హత మారుస్తాను అని వాగ్దానము చేశారు. ఋషి-మునుల ఆశ్రమాలను దర్శించి వారికి సుఖాన్ని కలిగించారు.

422 ముని అగస్తి కర సిష్య సుజానా. నామ సుతీఛన రతి భగవానా. 3.10.C1

423 మన క్రమ బచన రామ పద సేవక. సపనేహుం ఆన భరోస న దేవక. 3.10.C2

మహర్షి అగస్త్యుడి శిష్యుడు సుతీక్షణుడు అనే ఒక జ్ఞానశీలుడైన శిష్యుడు ఉండేవాడు, అతనికి భగవంతునియందు ప్రేమ, భక్తి ఉండేవి. మనసా, వాచా, కర్మణా, రాముని పాద సేవకుడు. అతనికి రాముని పట్ల అమితమైన నమ్మకం, కలలో కూడా వేరే దైవాన్ని తలిచేవాడు కాదు.

424 కహ ముని ప్రభు సును బినతీ మోరీ. అస్తుతి కరౌం కవన బిధి తోరీ. 3.11.C1

425 జో కోసల పతి రాజివ నయనా. కరవు సో రామ హృదయ మమ అయనా. 3.11.C20

సుతీక్షణుడు అన్నాడు, "ఓ ప్రభు! నా ప్రార్థన ఆలకించండి. నేను ఏవిధంగా మిమ్మలను స్తుతించేది? హే కోశలపతి! ఓ కమలనయనా! మీరు నా హృదయమునందు సర్వదా నివసించండి."

426 అనుజ జానకీ సహిత ప్రభు చాప బాన ధర రామ. 3.11.D1
427 మమ హియ గగన ఇందు ఇవ బసహు సదా నిహకామ. 3.11.D2

"ఓ ప్రభు! తమ్ముడు లక్ష్మణునితో తల్లి సీతతో, ధనుస్సు-బాణములను ధరించి, నా హృదయమనే ఆకాశములో చంద్రునివలె ఎల్లప్పుడూ నివసించు."

428 ఏవమస్తు కరి రమానివాసా. హరషి చలే కుభంజ రిషి పాసా. 3.12.C1

"తథాస్తు" అని అంటూ లక్ష్మీపతి శ్రీరాముడు ప్రసన్నుడై అగస్త్య ఋషి సమీపానికి చేరారు.

429 అబ సో మంత్ర దేహు ప్రభు మోహీ. జేహి ప్రకార మారౌం మునిద్రోహీ. 3.13.C3
430 ముని ముసకానే సుని ప్రభు బానీ. పూఛేహు నాథ మోహి కా జానీ. 3.13.C4

అక్కడికి చేరుకొని రాముడన్నాడు, "ఓ ప్రభో! దయతలచి నాకు సలహా ఇవ్వండి, నేను ఏవిధంగా ముని ద్రోహులు లైన రాక్షసులను సంహరించును?" ప్రభువు మాటలు విని ముని నవ్వుతూ ఇలా అన్నారు, "ఓ నాథా! మీరు ఏమి ఆలోచించి ఈ ప్రశ్నను అడిగారు?"

431 తే తుమ్హ సకల లోకపతి సాయి. పూంఛేహు మోహి మనుజ కీ నాయి. 3.13.C9
432 సంతత దాసన్హ దేహు బడాయీ. తాతేం మోహి పూంఛేహు రఘురాయీ. 3.13.C14

"మీరు ముల్లోకాలకు స్వామి, కానీ సాధారణ మానవుని వలే అడుగుతున్నారు. మీరు సర్వద మీ సేవకులను ఉన్నత స్థాయి ప్రసాదిస్తారు, అందువల్ల ఓ రామా! నాతో ఇలా అడిగారు."

433 హై ప్రభు పరమ మనోహర ఠావూ. పావన పంచబటీ తేహి నావూ. 3.13.C15
434 దండక బన పునీత ప్రభు కరహూ. ఉగ్ర సాప మునిబర కర హరహూ. 3.13.C16

"ఓ ప్రభు, ఈ దండకవనంలో ఒక మనోహరమైన, పవిత్రమైన స్థలము పంచవటి అని ఉంది. ఈ ప్రాంతము శ్రేష్ఠమునివర్యులు గౌతమ ఋషి శాపానికి గురి అయింది. మీరు ఆ శాపాన్ని ఉపశమించి ఈ ప్రాంతమును పవిత్రం కావించండి."

435 బాస కరహు తహ రఘుకుల రాయా. కీజే సకల మునిన్హ పర దాయా. 3.13.C17
436 చలే రామ ముని ఆయసు పాయీ. తురతహిం పంచబటీ నిఅరాయీ. 3.13.C18

"ఓ రఘుకుల స్వామీ! మీరు అక్కడ నివసించి ఋషి-మునుల మీద దయ చూపండి." ముని అజ్ఞ తీసుకొని రాముడు అక్కడ నుండి నిష్క్రమించి శీఘ్రముగా పంచవటి చేరుకున్నారు.

437 గీధరాజ సైం భైంట భయి బహు బిధి ప్రీతి బఢాయి. 3.13.D1
438 గోదావరీ నికట ప్రభు రహే పరన గృహ ఛాయి. 3.13.D2
అక్కడ గృధ్ర రాజు జటాయువును కలిశారు. అతనితో ప్రేమ గా ఉంటూ, గోదావరీ నదీ తీరాన్న పర్ణకుటి వేసుకొని నివసించసాగారు.

439 సూపనఖా రావన కై బహినీ. దుష్ట హృదయ దారున జస అహినీ. 3.17.C3
440 పంచబటీ సో గయి ఏక బారా. దేఖి బికల భయి జుగల కుమారా. 3.17.C4
శూర్పణఖ అనే రావణుని సోదరి ఉండేది. ఆమె నాగుపాము వలె భయంకరమైన మరియు దుష్ట హృదయం కలిగినది. ఒకసారి ఆమె పంచవటి వెళ్లి అక్కడ ఉన్న అన్నదమ్ములను చూసి కామ పూరితమైంది.

441 రుచిర రుప ధరి ప్రభు పహిం జాయీ. బోలీ బచన బహుత ముసుకాయీ. 3.17.C7
442 తుమ్హ సమ పురుష న మో సమ నారీ. యహ సంజోగ బిధి రచా బిచారీ. 3.17.C8
మాయ తో ఆకర్షించే రూపము ధరించి రాముని చెంతకు చేరి నవ్వుతూ, "నిన్ను మించిన సుందరాంగుడు, నాలాంటి అందమైన స్త్రీ ఎవరు లేరు. బ్రహ్మదేవుడు చాలా అలోచించి మనిద్దరిని కలిపాడు."

443 సీతహి చితయి కహీ ప్రభు బాతా. అహయి కుఆర మోర లఘు భ్రాతా. 3.17.C11
సీత వైపు చూస్తూ ప్రభువు ఇలా అన్నారు, "నేను వివాహితుడను, కానీ నా చిన్న తమ్ముడు (వనములో) ఒంటరిగా ఉన్నాడు."

444 గయి లఛిమన రిపు భగినీ జానీ. ప్రభు బిలోకి బోలే మృదు బానీ. 3.17.C12
445 సుందరి సును మైం ఉన్హ కర దాసా. పరాధీన నహిం తోర సుపాసా. 3.17.C13
అపుడు ఆమె లక్ష్మణుడి వద్దకు చేరుకుంది. ఆమెను తన శత్రువు రావణుని సోదరి అని గుర్తించి, ప్రభువు వైపు చూసి కోమలమైన మాటలు అన్నారు, "ఓ సుందరీ! నేను అతడి దాసుడను, అతని అధీనం లో ఉన్నాను, నన్ను పెళ్లి చేసుకుంటే నీకు సుఖం ఉండదు."

446 పుని ఫిరి రామ నికట సో ఆయీ. ప్రభు లఛిమన పహిం బహురి పఠాయీ. 3.17.C17
447 లఛిమన కహ తోహి సో బరయీ. జో తృన తోరి లాజ పరిహర యీ. 3.17.C18
మరలా ఆమె రాముని వద్దకు చేరుకుంది. రాముడు మరలా ఆమెను లక్ష్మణుడి వద్దకు పంపాడు. లక్ష్మణుడు అన్నాడు, "సిగ్గు ను తునక వలే తెంచినవాడే నిన్ను పెళ్లి చేసుకోగలడు."

448 తబ ఖిసిఆని రామ పహిం గయీ. రూప భయంకర ప్రగట్ భయీ. 3.17.C19
449 సీతహి సభయ దేఖి రఘురాయీ. కహ అనుజ సన సయన బుఝాయీ. 3.17.C20
ముసి ముసి నవ్వుతో ఆమె రాముడి వద్దకు చేరుకుని అక్కడ తన అసలు రూపము దాల్చింది. భయపడుతున్న సీత ను చుసి రాముడు లక్ష్మణుడికి సౌగ్య చేశాడు.

450 లఛిమన అతి లాఘవ సో నాక కాన బిను కీన్హి. 3.17.D1
451 తాకే కర రావన కహ మనౌ చునౌతీ దీన్హి. 3.17.D2
లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు-చెవులు కోసి వేసాడు. తద్వారా రావణుడికి ఒక సంకేతాన్ని పంపాడు.

452 నాక కాన బిను భయి బికరారా. జను స్త్రవ సైల గైరు కై ధారా. 3.18.C1
453 ఖర దూషన పహిం గయి బిలపాతా. ధిగ ధిగ తవ పౌరుష బల భ్రాతా. 3.18.C2
చెవులు-ముక్కులు లేని సూర్పణఖ అత్యంత భీకరంగా కాన వచ్చింది. తన శరీరము నుండి రక్తము నల్లటి పర్వతము నుండి లావా వలే ప్రవహించినట్లు కానవస్తుంది, విలపిస్తూ ఖరదూషణ వద్దకు వెళ్ళింది, "ఓ సోదరులారా! మీ వీరత్వానికి, బలానికి, ధిక్కారం."

454 తేహి పూఛా సబ కహేసి బుఝాయీ. జాతుధాన సుని సేన బనాయీ. 3.18.C3
455 ధూరి పూరి నభ మండల రహా. రామ బోలాయి అనుజ సన కహా. 3.18.C10
వారి ప్రశ్నకు బదులిస్తూ సూర్పణఖా అన్ని విషయాలు వివరంగా చెప్పింది. అది విన్న ఖరదూషణుడు తన సైన్యం తో బయలుదేరేడు. ఆకాశము ధూళి ధూసరితము అయింది. అప్పుడు రాముడు తన సోదరుడు లక్ష్మణునీతో ఇట్లు అన్నాడు,

456 లై జానకిహి జాహు గిరి కందర. ఆవా నిసిచర కట కు భయంకర. 3.18.C11
457 దేఖి రామ రిపుదల చలి ఆవా. బిహసి కఠిన కోదండ చఢావా. 3.18.C13

"రాక్షసుల సైన్యం వస్తూ ఉంది. నువ్వు సీతను తీసుకుని పర్వత కందకము లోనికి వెళ్ళు." శత్రువుల సైన్యం దగ్గరకు వస్తూనే, రాముడు కఠోరమైన ధనుస్సు సంధానం చేసి రాక్షసులతో యుద్ధము చేశారు.

458 రామ రామ కహి తను తజహిం పావహిం పద నిర్బాన. 3.20a.D1
459 కరి ఉపాయ రిపు మారే ఛన మహుం కృపానిధాన. 3.20a.D2

రామ-రామ అంటూ రాక్షసులందరూ ప్రాణాలను విడిచి మోక్షము పొందారు. ఈ విధముగా కృపా సింధు రాముడు ఉపాయం తో శత్రువులను సంహారించాడు.

460 ధుఆ దేఖి ఖరదూషన కేరా. జాయి సుపనఖాం రావన ప్రేరా. 3.21.C5
461 బోలి బచన క్రోధ కరి భారీ. దేస కోస కై సురతి బిసారీ. 3.21.C6

ఖర-దూషణాల వినాశనాన్ని చూసిన శూర్పణఖ లంకకు వెళ్లి రావణుడిని దెప్పడం మొదలు పెట్టింది. ఆమె చాలా కోపంతో అంది, నీకు దేశం మరియు ఖజానా తప్ప వేరే చింత లేదు.

462 కహ లంకేస కహసి నిజ బాతా. కేం తవ నాసా కాన నిపాతా. 3.22.C2
463 అవధ నృపతి దసరథ కే జాయే. పురుష సింఘు బన ఖేలన ఆయే. 3.22.C3

లంకాపతి రావణుడు అడిగాడు, "నువ్వు నీ సంగతి చేప్పు, నీ ముక్కు-చెవులు, ఎవరు కోసివేసారు?" అపుడు ఆమె అంది, "అయోధ్య రాజు దశరథుని పుత్రుడు, పురుష సింహం వంటి వాడు, దండకారణ్యం లో వేటకు వచ్చారు."

464 సోభాధామ రామ అస నామా. తిన్హ కే సంగ నారి ఏక స్యామా. 3.22.C8
465 తాసు అనుజ కాటే శ్రుతి నాసా. సుని తవ భగిని కరహిం పరిహాసా. 3.22.C10

"అతను అందానికి ప్రతీక, అతని పేరు రాముడు. అతని తో పాటు ఒక సౌందర్య రాశి అయినా స్త్రీ కూడా ఉంది. అతని తమ్ముడు లక్ష్మణుడు నా ముక్కు-చెవులు కోసివేసాడు. నేను నీ చెల్లెలు అని విని వారిద్దరు నవ్వటం మొదలు పెట్టారు."

466 సుపనఖహి సముఝాయి కరి బల బోలేసి బహు భాంతి. 3.22.D1
467 గయవు భవన అతి సోచబస నీద పరయి నహిం రాతి. 3.22.D2

శూర్పణఖ కు నచ్చజెప్పి తన బల పరాక్రమాలను వివరిస్తూ రావణుడు తన మందిరములోనికి వెళ్ళాడు. అత్యంత చింత తో అతనికి రాత్రంతా నిద్ర పట్టలేదు.

468 సుర రంజన భంజన మహి భారా. జౌం భగవంత లీన్హ అవతారా. 3.23.C3
469 తౌ మై జాయి బైరు హఠి కరవూ. ప్రభు సర ప్రాన తజేం భవ తరవూ. 3.23.C4
అతను ఆలోచించ సాగాడు దేవతలకు ఆనందం ప్రసాదించడానికి, భూ భారాన్ని తగ్గించడానికి, భగవంతుడే అవతారం ఎత్తినట్లయితే అతనితో నేను శత్రుత్వం చేసి తీరవలసిందే. అతని బాణాలతో నేను ప్రాణాలను వదిలి సంసార సాగరాన్ని దాటవచ్చును కదా.

470 ఇహుం రామ జసి జుగుతి బనాయీ. సునహు ఉమా సో కథా సుహాయీ. 3.23.C8
పరమ శివుడు ఇట్లనెను, "ఓ పార్వతి! ఇక్కడ శ్రీరామచంద్రుడు ఒక అందమైన ప్రణాళిక రచించాడు, ఆ వృత్తాంతం విను."

471 సునహు ప్రియా బ్రత రుచిర సుసీలా. మైం కఛు కరబి లలిత నరలీలా. 3.24.C1
472 తుమ్హ పావక మహుం కరహు నివాసా. జౌ లగి కరౌం నిసాచర నాసా. 3.24.C2
ఒక రోజు రాముడు సీత తో ఇట్లనెను, "ఓ ప్రియే! పాతివ్రత్యాని పాటించే సుశీలా, కొన్ని లీలలు చేయనున్నాను. రాక్షసులందరినీ నేను మట్టు పెట్టే వరకు, నువ్వు అగ్నిలో నివసించు."

473 జబహిం రామ సబ కహా బఖానీ. ప్రభు పద ధరి హియ అనల సమానీ. 3.24.C3
474 నిజ ప్రతిబింబ రాఖి తహ సీతా. తైసయి సీల రుప సుబినీతా. 3.24.C4
ఈ విధంగా రాముడు పూర్తి ప్రణాలికను సీతకు వివరించాడు. సీత శ్రీరాముని పాదాలకు నమస్కరించి అగ్నిలో ప్రవేశించింది. ఆమె తన నీడను అక్కడ వదిలి వెళ్ళింది, ఆ నీడ తన రూపం లో, శీలం లో, వినయం లో ఆమె వలే ఉంది.

475 దసముఖ గయవు జహాం మారీచా. నాయి మాథ స్వారథ రత నీచా. 3.24.C6
476 హోహు కపట మృగ తుమ్హ ఛలకారీ. జేహి బిధి హరి ఆనౌ నృపనారీ. 3.25.C2
పూర్తి ప్రణాలికను రూపొందించిన రావణుడు తన మావయ్య మారీచుడి వద్దకు వెళ్ళాడు, తల వంచి, "నువ్వు మోసం చేసే మాయ జింకగా రూపం పొందు అప్పుడు నేను రాక్షస మాయతో సీతను హరిస్తాను."

477 తేహి బన నికట దసానన గయవూ. తబ మారీచ కపట మృగ భయవూ. 3.27.C1
478 సీతా పరమ రుచిర మృగ దేఖా. అంగ అంగ సుమనోహర బేషా. 3.27.C3

అపుడు రావణుడు రాముని కుటీరం ఉన్న వనానికి వెళ్ళాడు. మారీచుడు కపట్ తో మాయా జింక వలే రూపం ధరించాడు. సీత అత్యంత అందముగా ఉన్న ఆ జింకను చూసింది, దాని ప్రతి అంగము తన మనసును ఆకట్టుకుంది.

479 సత్యసంధ ప్రభు బధి కరి ఏహీ. ఆనహు చర్మ కహతి బైదేహీ. 3.27.C5
480 ప్రభుహి బిలోకి చలా మృగ భాజీ. ధాయే రాము సరాసన సాజీ. 3.27.C10

సీత రాముని తో అంది, “ఓ సత్యప్రతిగ్య ప్రభు! ఈ జింకను చంపి దాని చర్మాన్ని నాకు తెచ్చి ఇవ్వండి.” అపుడు రాముడు ఆ జింకను వెంబడించాడు. ప్రభును చూసిన జింక కాస్త ముందుకు పరిగెత్తింది. రాముడు తన ధనుస్సును సంధించి ఆ జింక వెంబడి పరిగెత్తాడు.

481 ప్రగటత దురత కరత ఛల భూరీ. ఏహి బిధి ప్రభుహి గయవు లై దూరీ. 3.27.C13
482 తబ తకి రామ కఠిన సర మారా. ధరని పరేవు కరి ఘోర పుకారా. 3.27.C14

ఈ విధంగా అప్పుడప్పుడూ కానవస్తు, కాన రాకుండా, దాగుని, మోసం చేస్తూ ఆ జింక రాముని చాలా దూరం తీసుకుని వెళ్ళింది. అపుడు రాముడు తన బాణాన్ని సంధించి వదిలాడు. బాణం తాకినంతనే, ‘లక్ష్మణా! లక్ష్మణా!’ అని అరుస్తూ ఆ మృగం భూమి పైన పడి పోయింది.

483 బిపుల సుమన సుర బరషహిం గావహిం ప్రభు గున గాథ. 3.27.D1
484 నిజ పద దీన్హ అసుర కహుం దీన బంధు రఘునాథ. 3.27.D2

దేవతలు ప్రభు గుణ గాథలు పాడుతూ-పాడుతూ పూల వర్షాన్ని కురిపించారు. దీన బంధు శ్రీరాముడు రాక్షసునికి కూడా ముక్తి ని ప్రసాదించారు.

485 ఆరత గిరా సునీ జబ సీతా. కహ లఛిమన సన పరమ సభీతా. 3.28.C2
486 జాహు బేగి సంకట అతి భ్రాతా. లఛిమన బిహసి కహా సును మాతా. 3.28.C3

అక్కడ సీత దుఃఖపూరితమైన రాముని స్వరము విని, భయపడుతూ లక్ష్మణుడితో ఇలా అంది, ”నువ్వు త్వరగా వెళ్ళు, మీ అన్నయ్య చాలా పెద్ద ఆపదలో ఉన్నారు.” లక్ష్మణుడు నవ్వుతూ అన్నాడు, ”ఓ మాతా! విను!”

487 భృకుటి బిలాస సృష్టి లయ హోయీ. సపనేహుం సంకట పరయి కి సోయీ. 3.28.C4
488 మరమ బచన జబ సీతా బోలా. హరి ప్రేరిత లఛిమన మన డోలా. 3.28.C5

“ఎవరి కను బొమ్మల కదలికలకి సృష్టి నాశనం పొందుతోందో, అతనికి కలలో నైన అపాయం సంభవిస్తుందా?” అపుడు సీత తనని నొప్పించే మాటలు అంది, ప్రభు ప్రేరణతో లక్ష్మణుడి మనసు చెదిరిపోయింది.

489 బన దిసి దేవ సౌంపి సబ కాహూ. చలే జహాం రావన ససి రాహూ. 3.28.C6
490 సూన బీచ దసకంధర దేఖా. ఆవా నికట జతీ కేం బేషా. 3.28.C7

సీతను అర్ధన్యాయానికి, దిక్పాలకులకు అప్పగించి లక్ష్మడు రావణుడు వంటి చంద్రుడను రాహువు వంటి రాముడు పీడించి నట్టు, తను నివసించే స్థానికి బయలుదేరాడు. నిర్జన ఆశ్రమాన్ని చూసిన రావణుడు సన్యాసి వేషం లో సీత వద్దకు వచ్చాడు.

491 నానా బిధి కరి కథా సుహాయీ. రాజనీతి భయ ప్రీతి దేఖాయీ. 3.28.C11
492 కహ సీతా సును జతీ గోసాయీ. బోలేహు బచన దుష్ట కీ నాయీ. 3.28.C12

రావణుడు అనేక రకమైన కథలు చెప్పాడు, సీతకు రాజనీతి, భయం మరియు ప్రేమ ప్రదర్శించసాగాడు. సీత అంది, ”ఓ సన్యాసీ! నువ్వు దుష్టుడి వలే మాట్లాడుతున్నావు.”

493 క్రోధవంత తబ రావన లీన్హిసి రథ బైఠాయి. 3.28.D1
494 చలా గగనపథ ఆతుర భయ రథ హాంకి న జాయి. 3.28.D2

అపుడు కుపితుడైన రావణుడు సీతను తన రథం మీద కూర్చోబెట్టకుని, ఆకాశ మార్గాన్న పయనించాడు. కానీ భయం తో రథాన్ని కదల్చలేకపోతున్నాడు.

495 బిబిధ బిలాప కరతి బైదేహీ. భూరి కృపా ప్రభు దూరి సనేహీ. 3.29.C4

సీత విలపిస్తూ అంది నామీద ప్రభు శ్రీరాముని కృప ఉంది, కానీ అతను ఇపుడు నాకు చాలా దూరం లో ఉన్నారు.

496 గీధరాజ సుని ఆరత బానీ. రఘుకులతిలక నారి పహిచానీ. 3.29.C7
497 ధావా క్రోధవంత ఖగ కైసేం. ఛూటయి పబి పరబత కహుం జైసే. 3.29.C10

పక్షిరాజు జటాయువు సీత దుఃఖం తో నిండిన ఆర్తనాదం విని, రఘుకుల తిలకము రాముని పత్ని గా గుర్తించాడు. కోపం తో పక్షిరాజు జటాయువు వజ్రాయుధం లాగా రావణుడి వైపు పరిగెత్తాడు.

498 తబ సక్రోధ నిసిచర ఖిసిఆనా. కాఢేసి పరమ కరాల కృపానా. 3.29.C21
499 కాటేసి పంఖ పరా ఖగ ధరనీ. సుమిరి రామ కరి అదభుత కరనీ. 3.29.C22
అపుడు కుపితుడైన రావణుడు తన పదునైన చంద్రహాసమనే ఖడ్గం తో జటాయువు యొక్క రెక్కలను నరికాడు. ప్రభు రాముని అద్భుతమైన లీలను స్మరిస్తూ జటాయువు భూమి మీద పడిపోయాడు.

500 సీతహి జాని చఢాయి బహోరీ. చలా ఉతాయిల త్రాస న థోరీ. 3.29.C23
సీతను మరలా రథం పైన కూర్చోబెట్టుకొని వాయు వేగము తో రావణుడు బయలుదేరాడు, తన మనసులో ఇంకా చాలా భయం ఉంది.

501 గిరి పర బైఠే కపిన్హ నిహారీ. కహి హరి నామ దీన్హ పట డారీ. 3.29.C25
502 ఏహి బిధి సీతహి సో లై గయవూ. బన అసోక మహఁ రాఖత భయవూ. 3.29.C26
మార్గమధ్యం లో ఒక పర్వతం మీద కూర్చొని ఉన్నకోతి మూకలను చూసి, సీత తన ప్రభు పేరు స్మరించి తన వస్త్రములను క్రింద పడేసింది. ఈ విధంగా రావణుడు సీతను హరించి తీసుకుని అశోక వనంలో ఉంచాడు.

503 జేహి బిధి కపట కురంగ సంగ ధాయి చలే శ్రీరామ. 3.29b.D1
504 సో ఛబి సీతా రాఖి ఉర రటతి రహతి హరినామ. 3.29b.D2
మాయా మృగం వెంట పరిగెత్తిన రాముని రూపమును మనసులో దాల్చి సీత రాముని పేరు స్మరిస్తూ ఉంది.

505 ఆశ్రమ దేఖి జానకీ హీనా. భయే బికల జస ప్రాకృత దీనా. 3.30.C6
506 లఛిమన సముఝాయే బహు భాంతీ. పూఛత చలే లతా తరు పాంతీ. 3.30.C8
ఇద్దరు అన్నదమ్ములు ఆశ్రమానికి తిరిగి వచ్చారు, సీత లేని ఆ ప్రాంతము చూచి రాముడు ఒక సాధారణ మనిషి వలె దుఃఖించాడు. లక్ష్మణుడు అతన్ని చాలా రకాలుగా సముదాయించారు కానీ అతను అక్కడ ఉన్న లతలను, వృక్షాలను సీత జాడ కొరకు అడుగుతూ ముందుకు బయలుదేరాడు.

507 ఆగే పరా గీధపతి దేఖా. సుమిరత రామ చరన జిన్హ రేఖా. 3.30.C18
508 తబ కహ గీధ బచన ధరి ధీరా. సునహు రామ భంజన భవ భీరా. 3.31.C1

ముందుకు వెళ్లిన అతనుకు పక్షిరాజు జటాయువు కనిపించాడు, అతను దేవాంశ భరితమైన రాముని చరణాలను స్మరిస్తూ పడి ఉన్నాడు. జటాయువు ధైర్యముగా అన్నాడు, "ఓ జన్మ-మృత్యు భయాలను నాశనం చేసే ఓ నాధా, ప్రభు రామా! వినండి."

509 నాథ దసానన యహ గతి కీన్హీ. తేహి ఖల జనకసుతా హరి లీన్హీ. 3.31.C2
510 దరస లాగీ ప్రభు రాఖేంవు ప్రానా. చలన చహత అబ కృపానిధానా. 3.31.C4

"దుష్టుడైన రావణుడు నాకు ఈ దుస్థితిని కల్పించాడు, అతనే సీతను అపహరించుకొని వెళ్ళాడు. ఓ కృపానిధాన! నేను మీ దర్శనం కొరకు నా ప్రాణాలను నిలిపి ఉంచుకున్నాను, ఇక అవి పోయేటట్లు ఉన్నాయి."

511 జల భరి నయన కహహిం రఘురాయీ. తాత కర్మ నిజ తే గతిం పాయీ. 3.31.C8
512 పరహిత బస జిన్హ కే మన మాహీం. తిన్హ కహుం జగ దుర్లభ కఛు నాహీం. 3.31.C9

అశ్రు పూరితమైన నేత్రాలతో రాముడు అన్నాడు, "ఓ తండ్రీ మీ పుణ్య కర్మలవల్ల మీకు సద్గతి సంభవించింది. ఎవరి మనసులో పరుల హితము కొరకు స్థానం ఉంటుందో ప్రపంచంలో వారికి లభ్యంకానిది ఏది ఉండదు."

513 తను తజి తాత జాహు మమ ధామా. దేవు కాహ తుమ్హ పూరనకామా. 3.31.C10
514 తాహి దేయి గతి రామ ఉదారా. సబరీ కేం ఆశ్రమ పగు ధారా. 3.34.C5

"తండ్రీ! మీరు శరీరాన్ని విడిచి నా ధామము చేరుకొండి. నేను మీకు ఇంకేమి ఇవ్వగలను? మీరు పూర్ణ కర్మలు చేసేవారు." అంటూ రాముడు అతనికి ఉత్తమ గతి కల్పించి, శబరీ ఆశ్రమం వైపు నడిచారు.

515 కంద మూల ఫల సురస అతి దియే రామ కహుం ఆని. 3.34.D1
516 ప్రేమ సహిత ప్రభు ఖాయే బారంబార బఖాని. 3.34.D2

శబరీ రస పూరితమైన కంద మూలములు, పళ్ళు, రామునికి ఇచ్చింది. శబరీ భక్తిని ప్రశంశిస్తూ శ్రీరాముడు వాటిని ఆరగించాడు.

517 కేహి బిధి అస్తుతి కరౌ తుమ్హారీ. అధమ జాతి మైం జడమతి భారీ. 3.35.C2

శబరీ అంది, "నేను ఏ విధంగా మిమ్ములను స్తుతించాలి? నేను నీచమైన జాతికి చెందిన దానిని, మంద బుద్ధి కలదానిని."

518 కహ రఘుపతి సును భామిని బాతా. మానవు ఏక భగతి కర నాతా. 3.35.C4
519 నవధా భగతి కహవు తోహి పాహీం. సావధాన సును ధరు మన మాహీం. 3.35.C7
రఘునాథుడు అన్నాడు, "ఓ భామిని! నా మాటలను జాగ్రత్తగా విను, నేను భక్తి నే నమ్ముతాను. నేను నీకు నవవిధ భక్తి గురించి చెబుతాను. దీన్ని శ్రద్ధగా విని మనసులో పదల పర్చుకో."

520 నవ మహుం ఏకవు జిన్హ కే హోయీ. నారి పురుష సచరాచర కోయీ. 3.36.C6
521 సోయి అతిసయ ప్రియ భామిని మోరే. సకల ప్రకార భగతి దృఢ తోరేం. 3.36.C7
"ఈ నవ విధ భక్తి మార్గాలలో ఎవరి వద్ద ఏ ఒక్కటి ఉన్నా, వారు చేతన-అచేతన, స్త్రీ-పురుషులు, ఎవరైన నాకు మిక్కిలి ప్రియమైనవారు. ఓ భామినీ! నాకు అత్యంత ప్రియమైనవారు. అన్ని విధమైన భక్తి నీలో కలిగి ఉన్నాయి."

522 జనకసుతా కయి సుధి భామినీ. జానహి కహు కరిబరగామినీ. 3.36.C10
523 పంపా సరహి జాహు రఘురాయీ. తహ హోయహి సుగ్రీవ మితాయీ. 3.36.C11
"ఓ భామినీ! ఇపుడు నువ్వు గజగామిని సీత గురించి ఏదైనా తెలిస్తే కొంచెం చెప్పగలవా?" శబరీ అంది, "ఓ రఘువీరా! మీరు పంపా అనే సరస్సు వద్దకు వెళ్ళండి. అక్కడ మీకు వానర రాజు అయినా సుగ్రీవునితో పరిచయం అవుతుంది, అతను అన్ని వివరాలు ఇవ్వగలడు."

524 జాతి హీన అఘ జన్మ మహి ముక్త కీన్హి అసి నారి. 3.36.D1
525 మహామంద మన సుఖ చహసి ఐసే ప్రభుహి బిసారి. 3.36.D2
తులసీదాస్ అంటారు, నీచ జాతి కి, పాపులకు జన్మభూమి, అటువంటి స్త్రీ కి ముక్తిని ప్రసాదించారు. ఓ మంద బుద్ధి కలవాడా! నీవు ప్రభువు ను మరచి సుఖాన్ని పొందాలని అనుకుంటున్నావా!

కిష్కింధ కాండ

526 ఆగేం చలే బహురి రఘురాయా. రిష్యమూక పరవత నిఅరాయా. 4.1.C1

రఘునాథుడు అలాగే ముందుకు ప్రయాణం కొనసాగించి ఋష్యమూక పర్వతానికి చేరుకున్నారు.

527 తహ రహ సచివ సహిత సుగ్రీవా. ఆవత దేఖి అతుల బల సీంవా. 4.1.C2

528 అతి సభీత కహ సును హనుమానా. పురుష జుగల బల రూప నిధానా. 4.1.C3

అక్కడ వానర రాజు సుగ్రీవుడు తన మంత్రులతో నివాసం ఉండేవాడు. అత్యంత బల పరాక్రమవంతులు అయినా రామ లక్ష్మణుల రాకతో భయానికి లోనైయ హనుమంతునితో ఇలా అన్నారు, "ఓ హనుమాన! వీరు ఇరువురు రూపానికి, బలానికి ప్రతిరూపము."

529 ధరి బటు రూప దేఖు తైం జాయీ. కహేసు జాని జియ సయన బుఝాయీ. 4.1.C4

"నువ్వు బ్రహ్మచారిలాగా వెళ్లి చూడు వారి మనసులోని భావాలను గ్రహించి నాకు తెలియజేయి."

530 బిప్ర రూప ధరి కపి తహ గయవూ. మాథ నాయి పూఛత అస భయవూ. 4.1.C6

531 కో తుమ్హ స్యామల గౌర సరీరా. ఛత్రీ రూప ఫిరహు బన బీరా. 4.1.C7

హనుమంతుడు బ్రాహ్మణుడి రూపము లో రాముని వద్దకు వెళ్ళాడు, తల వంచి ఇలా అడిగాడు, "ఓ వీరుల్లారా! గౌర-శ్యామ వర్ణం కలిగిన, క్షత్రియుల వలే అగుపించుచున్న మీరు ఎవరు?"

532 జగ కారన తారన భవ భంజన ధరనీ భార. 4.1.D1

533 కీ తుమ్హ అఖిల భువన పతి లీన్హ మనుజ అవతార. 4.1.D2

"మీరు ఈ జగత్తుకు కారణమైన మరియు ముల్లోకాలకు స్వామి అయినా భగవంతుని ప్రతిరూపము, ప్రజలను భవసాగరం నుండి తరింపచేయుటకు, భూ భారాన్ని తగ్గించుటకు మానవునిగా అవతరించిన మీరు ఎవరు?"

534 కోసలేస దసరథ కే జాయే. హమ పితు బచన మాని బన ఆయే. 4.2.C1

రాముడు అన్నాడు, "మేము కోశల దేశ రాజు దశరథుని పుత్రులము, వారి ఆజ్ఞ మేరకు ఇక్కడ అరణ్యానికి వచ్చాము."

535 నామ రామ లఛిమన దవూ భాయీ. సంగ నారి సుకుమారి సుహాయీ. 4.2.C2
536 ఇహాం హరి నిసిచర బైదేహీ. బిప్ర ఫిరహిం హమ ఖోజత తేహీ. 4.2.C3

"మేము ఇద్దరము అన్నదమ్ములము, మా పేర్లు రాముడు మరియు లక్ష్మణుడు. మాతో పాటు అందమైన, సుకుమారిం నా భార్య కూడా ఉండేది, ఆమె పేరు వైదేహీ. రాక్షసులు ఆమెను అపహరించారు. ఓ విప్రుడా! మేము ఆమెను వెతుకుతూ ఇక్కడికి వచ్చాము."

537 ప్రభు పహిచాని పరేవు గహి చరనా. సో సుఖ ఉమా జాయి నహిం బరనా. 4.2.C5
538 పుని ధీరజు ధరి అస్తుతి కీన్హీ. హరష హృదయ నిజ నాథహి చీన్హీ. 4.2.C7

తన ప్రభువును గుర్తించి హనుమంతుడు అతని చరణాల మీద పడ్డాడు. శివుడు ఇట్లనెను, "ఓ పార్వతీ! ఆ సుఖాన్ని వర్ణించతరము కాదు." తదుపరి ధైర్యం దాల్చి హనుమంతుడు అతనిని స్తుతించాడు. తన నాథుని దర్శించి అతనికి అత్యంత సంతోషం కలిగింది.

539 మోర న్యావు మైం పూఛా సాయీ. తుమ్హ పూఛహు కస నర కీ నాయీ. 4.2.C8
540 నాథ సైల పర కపిపతి రహయీ. సో సుగ్రీవ దాస తవ అహయీ. 4.4.C2

హనుమంతుడు అన్నాడు, "ఓ స్వామీ! నేను మిమ్ములను గుర్తించలేక పోయాను. అందువల్ల నేను అడిగింది న్యాయమే కదా, కానీ మీరు ఒక సాధారణ మనిషి వలే ఎలా అడుగుతున్నారు? ఓ నాథా! ఈ పర్వతం మీద వానర రాజు సుగ్రీవుడు నివసిస్తూ ఉన్నాడు, అతను మీ దాసుడు."

541 తేహి సన నాథ మయత్రీ కీజే. దీన జాని తేహి అభయ కరీజే. 4.4.C3
542 జబ సుగ్రీవ రామ కహుం దేఖా. అతిసయ జన్మ ధన్య కరి లేఖా. 4.4.C6

"మీరు అతనితో స్నేహం చేయండి అతన్ని దీనుడిగా భావిస్తూ నిర్భయంగా ఉండమని చెప్పండి." రాముని కలిసిన సుగ్రీవుడకు జన్మ ధన్యం అని భావించాడు.

543 తబ హనుమంత ఉభయ దిసి కీ సబ కథా సునాయి. 4.4.D1
544 పావక సాఖీ దేయి కరి జోరీ ప్రీతీ దృఢాయి. 4.4.D2

హనుమంతుడు ఇరుపక్షాల వివరాలు తెలిపాడు. అగ్ని సాక్షిగా వారి ఇద్దరి మధ్య స్నేహాన్ని కలిగించాడు.

545 నాథ బాలి అరు మైం ద్వౌ భాయీ. ప్రీతి రహీ కఛు బరని న జాయీ. 4.6.C1
546 రిపు సమ మోహి మారేసి అతి భారీ. హరి లీన్హేసి సర్బసు అరు నారీ. 4.6.C11
సుగ్రీవుడు అన్నాడు, "ఓ నాథా! నేను మరియు వాలి ఇద్దరము అన్నదమ్ములు. మా ఇద్దరి మధ్య ఉన్న ప్రేమను వర్ణించతరము కాదు. ఒక అపార్థం కారణంగా అదే అన్న నన్ను శత్రువు వలె దండించాడు. నా ఆస్తి పాస్తులను మరియు నా భార్యను కూడా వశపరచుకున్నాడు."

547 తాకేం భయ రఘుబీర కృపాలా. సకల భువన మైం ఫిరేవు బిహాలా. 4.6.C12
548 లై సుగ్రీవ సంగ రఘునాథా. చలే చాప సాయక గహి హాథా. 4.7.C25
"ఓ కృపా సింధు రఘువీరా! నేను అతని భయం చేత ముల్లోకాలలో తిరుగుతూ ఉన్నాను." సుగ్రీవుని మాటలు విని అతన్నితోడు తీసుకొని రాముడు ధనుస్సు-బాణాలను చెంత పట్టుకుని బయలుదేరాడు.

549 సునత బాలి క్రోధాతుర ధావా. గహి కర చరన నారి సముఝావా. 4.7.C27
550 భిరే ఉభౌ బాలీ అతి తర్జా. ముఠికా మారి మహాధుని గర్జా. 4.8.C2
సుగ్రీవుని కేకలు విని వాలి కోపంతో అతని వైపు పరిగెత్తాడు. అతని భార్య తార అతని కాళ్ళు పట్టుకుని యుద్ధానికి పాలుపడవద్దని ప్రాధేయ పడింది, కానీ అతను మాట వినలేదు. వాలి-సుగ్రీవులు యుద్ధం చేయనారంభించారు. వాలి సుగ్రీవుని భయపెట్టాడు, అతడిని ముష్టి ప్రహారం చేసి భీకరముగా గర్జించాడు.

551 తబ సుగ్రీవ బికల హోయి భాగా. ముష్టి ప్రహార బజ్ర సమ లాగా. 4.8.C3
552 మైం జో కహా రఘుబీర కృపాలా. బంధు న హోయి మోర యహ కాలా. 4.8.C4
వాలి ముష్టి ప్రహారానికి సుగ్రీవుడు ఖంగుతిన్నాడు. అతడు, రాముని వద్దకు చేరి, అన్నాడు, "ఓ కృపాలు! రఘువరా! నేను మీకు పూర్వమే చెప్పాను, యితడు నా అన్నకాదు మృత్యువు" అని అన్నాడు.

553 ఏకరూప తుమ్హ భ్రాతా దోవూ. తేహి భ్రమ తేం నహిం మారేవు సోవూ. 4.8.C5
554 మేలీ కంఠ సుమన కై మాలా. పఠవా పుని బల దేయి బిసాలా. 4.8.C7

రాముడు అతడిని ఓదారిస్తూ అన్నాడు, "మీరిద్దరూ ఒకే లా కనిపిస్తారు, అందు వల్ల నేను వాలిని వధించలేక పోయాను." తదుపరి సుగ్రీవుని మేడలో పూలమాలను వేసి, అతనిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మరలా యుద్ధానికి ప్రేరేపించాడు.

555 బహు ఛల బల సుగ్రీవ కర హియ హారా భయ మాని. 4.8.D1
556 మారా బాలి రామ తబ హృదయ మాఝ సర తాని. 4.8.D2

సుగ్రీవుడు అనేకరకాలైన మోసాలు చేసాడు, కానీ భయం వల్ల ఓటమిని అనుభవిస్తూ వచ్చాడు. అపుడు రాముడు వాలి ఛాతి పైన ఒక బాణం సంధించి వదిలారు, అది తగిలి తను భూమి పై పడిపోయాడు.

557 ధర్మ హేతు అవతరేహు గోసాయీ. మారేహు మోహి బ్యాధ కీ నాయీ. 4.9.C5
558 మైం బైరీ సుగ్రీవ పిఆరా. అవగున కబన నాథ మోహి మారా. 4.9.C6

వాలి అన్నాడు, "ఓ ప్రభు! మీరు ధర్మాన్ని రక్షించుటకై అవతరించారు, మరి నన్ను ఎందుకు వేటగాడివలే చెట్టుచాటు నుండి కొట్టారు? నేను శత్రువు మరియు సుగ్రీవుడు మిత్రుడా? హే నాథా! నాలోని ఏ అవగుణం చేత నన్ను మీరు చంపారు?"

559 అనుజ బధూ భగినీ సుత నారీ. సును సఠ కన్యా సమ యే చారీ. 4.9.C7
560 ఇన్హహి కుద్రష్టి బిలోకయి జోయీ. తాహి బధేం కఛు పాప న హోయీ. 4.9.C8

రాముడన్నాడు, "ఓరీ మూర్ఖుడా ! తమ్ముడి భార్య,, చెల్లెలు, కోడలు, కూతురు, వీరు నలుగురూ మనకు సమానమే. వీరిని చెడుదృష్టితో చూసే వారిని చంపటంలో పాపం లేదు."

561 సునహు రామ స్వామీ సన చల న చాతురీ మోరి. 4.9.D1
562 ప్రభు అజహూం మైం పాపీ అంతకాల గతి తోరి. 4.9.D2

వాలి అన్నాడు, "ఓ రామా! స్వామీ ముందు నా తెలివితేటలూ చెల్లలేదు. చివరి క్షణాలలో నేను మీ శరణాగతుడైనప్పటికీ నేను ఇంకనూ పాపినేనా?"

563 రామ చరన దృఢ ప్రీతి కరి బాలి కీన్హ తను త్యాగ. 4.10.D1
564 సుమన మాల జిమి కంఠ తే గిరత న జానయి నాగ. 4.10.D2

శ్రీరాముని చరణాల లో దృఢమైన ప్రీతి తో వాలి తన శరీరాన్ని విడిచి పెట్టాడు, ఏనుగు శరీరం నుండి పూలహారం జారింది తెలియనట్టు అనిపించింది.

565 లఛిమన తురత బోలాయే పురజన బిప్ర సమాజ. 4.11.D1
566 రాజు దీన్హ సుగ్రీవ కహ అంగద కహ జుబరాజ. 4.11.D2
రాముని ఆజ్ఞ తో లక్ష్మణుడు వెంటనే నగర ప్రజలను, బ్రాహ్మణులను పిలిచి సుగ్రీవునిని రాజు, అంగదుడిని యువరాజు చేసాడు.

567 జబ సుగ్రీవ భవన ఫిరి ఆయే. రాము ప్రబరషన గిరి పర ఛాయే. 4.12.C10
568 ఇహాం పవనసుత హృదయ బిచారా. రామ కాజు సుగ్రీవ బిసారా. 4.19.C1
రాజ్యాన్ని పొంది సుగ్రీవుడు తన మహాల కు వచ్చాడు. వర్షా కాలం ప్రారంభం అయిందని రాముడు ప్రవర్షణ అనే పర్వతము పై నివసించడం మొదలు పెట్టేరు. కొంత సమయం గడిచిన తరువాత హనుమంతుడికి సుగ్రీవుడు రాముని కార్యాన్ని మరచిపోయాడేమో అని అనిపించింది.

569 నికట జాయి చరనన్హి సిరు నావా. చారిహు బిధి తేహి కహి సముఝావా. 4.19.C2
సుగ్రీవుని వద్దకు వెళ్లి శిరస్సు వంచి పాదాభివందనం చేసుకున్నారు. హనుమంతుడు అతనికి (సామ, దామ, దండ, భేదాముల తో) విస్తారముగా చెప్పాడు.

570 సుని సుగ్రీవ పరమ భయ మానా. బిషయ మోర హరి లీన్హేవు గ్యానా. 4.19.C3
571 అబ మారుతసుత దూత సమూహా. పఠవహు జహ తహ బానర జూహా. 4.19.C4
విషయాలు తెలుసుకున్న సుగ్రీవుడు భీతి చెందాడు, "ఈ విషయాలు నా జ్ఞనాన్ని హరించాయి. ఓ హనుమా! ఎక్కడ-ఎక్కడ వానరులు నివసిస్తారో, అక్కడ-అక్కడ దూతలను పంపించి వారిని పిలవండి."

572 రామ కాజు అరు మోర నిహోరా. బానర జూథ జాహు చహుం ఓరా. 4.22.C6
573 జనకసుతా కహుం ఖోజహు జాయీ. మాస దివస మహ ఆఏహు భాయీ. 4.22.C7
గుమి కూడిన విశాల వానర సేన ను చూచి సుగ్రీవుడు అన్నాడు, "ఇది శ్రీరామచంద్ర కార్యము మరియు నా అభ్యర్థన గా భావించి, మీరందరూ నాలుగు దిక్కులలో వెళ్ళండి. ఓ సోదరులారా! జనకమాహారాజు గారి పుత్రీ జానకి ని వెతికి ఒక నెల రోజులలో తిరిగి రావాలి."

574 సునహు నీల అంగద హనుమానా. జామవంత మతిధీర సుజానా. 4.23.C1
575 సకల సుభట మిలి దచ్ఛిన జాహూ. సీతా సుధి పూంఛేవు సబ కాహూ. 4.23.C2

"ఓ ధీరబుద్ధి, బుద్ధిమంతుడు అయినా నీలుడు, అంగదుడు, హనుమంతుడు, జాంబవంతుడు! మీరందరూ దక్షిణదిక్కులో వెళ్లి, సీత జాడ కనిబెట్టి తిరిగిరండి."

576 పాఛేం పవన తనయ సిరు నావా. జాని కాజ ప్రభు నికట బోలావా. 4.23.C9
577 పరసా సీస సరోరుహ పానీ. కరముద్రికా దీన్హి జన జానీ. 4.23.C10

అందరి తరువాత హనుమంతుడు నమస్కరించాడు. హనుమంతుడు తన పని చేయగలడనే నమ్మకం తో ప్రభు హనుమంతుడను దగ్గరకు పిలిచాడు. తన కమలపూల వలే సుకోమలమైన చేతులతో హనుమంతుని శిరస్సును దువ్వి తనని సేవకుని వలె భావించి, తన చేతి ఉంగరాన్ని హనుమంతునకు ఇచ్చాడు.

578 చలే సకల బన ఖోజత సరితా సర గిరి ఖోహ. 4.23.D1
579 రామ కాజ లయలీన మన బిసరా తన కర ఛోహ. 4.23.D2

వానరులందరూ అరణ్యాలలో, నదులలో, సరస్సులో, పర్వతాలలో, గుహలో సీత జాడ వెతికారు. వారందరు రాముని పనిలో నిమగ్నమై వారిని వారు మరచిపోయారు.

580 ఇహాం బిచారహిం కపి మన మాహీం. బీతీ అవధి కాజ కఛు నాహీం. 4.26.C1

సమయం గడుస్తుండగా వానరులందరు విచారించారు, సమయం గడుస్తూ ఉన్నా సీత జాడ తెలియలేదు.

581 కహ అంగద లోచన భరి బారీ. దుహుం ప్రకార భయి మృత్యు హమారీ. 4.26.C3
582 ఇహాం న సుధి సీతా కై పాయీ. ఉహాం గయే మారిహి కపిరాయీ. 4.26.C4

అంగదుడు అశ్రు పూరితమైన నేత్రాలతో ఇలా అన్నాడు, "రెండు వైపులా నుండి మనకు మృత్యువు తప్పదు. ఇక్కడ సీత జాడ తెలియటం లేదు. తిరిగి వెళితే వానరారాజు సుగ్రీవుడు మనలను హతమారుస్తాడు."

583 హమ సీతా కై సుధి లిన్హేం బినా. నహిం జైంహైం జుబరాజ ప్రబీనా. 4.26.C9
584 జామవంత అంగద దుఖ దేఖీ. కహిం కథా ఉపదేస బిసేషీ. 4.26.C11

అంగదుని దుఃఖం చూసి వానరులు తనని ఓదారిస్తూ ఇలా అన్నారు, "ఓ యువరాజా! మనము సీత జాడ తెలుసుకోకుండా వెనుదిరిగి వెళ్లే ప్రసక్తే లేదు." జాంభవంతుడు కూడా విశేషమైన ఉపదేశాలను తెలుపుతూ ఇలా అన్నాడు,

585 నిజ ఇచ్చా ప్రభు అవతరయి సుర మహి గో ద్విజ లాగి. 4.26.D1
586 సగున ఉపాసక సంగ తహ రహహిం మోచ్ఛ సబ త్యాగి. 4.26.D2

"దేవతలు, భూమి, గోవులు, బ్రాహ్మణుల కొరకు ప్రభు తమ కోరిక మేరకు అవతారం ధరిస్తూ ఉంటాడు. సగుణోపాసకులు అన్నిరకాలైన మోక్షములను త్యజించి సదా అతని సేవలో ఉంటారు."

587 ఏహి బిధి కథా కహహి బహు భాంతీ. గిరి కందరాం సునీ సంపాతీ. 4.27.C1
588 బాహేర హోయి దేఖి బహు కీసా. మోహి అహార దీన్హ జగదీసా. 4.27.C2

ఈ విధముగా వానరులలో కథలు-వార్తలుగా అవుతుండగా, గుహ లో ఉన్న సంపాతీ అనే గద్ద వారి మాటలను విన్నాడు. బయటకు వచ్చి, అక్కడ ఉన్న వానరులను చూసి ఇలా అన్నాడు, "ఈ రోజు భగవంతుడు నాకు ఇంట్లో ఆహారాన్ని కలిపించాడు."

589 డరపే గీధ బచన సుని కానా. అబ భా మరన సత్య హమ జానా. 4.27.C5

గద్ద మాటలు విని అందరూ భయపడ్డారు నిజంగా ఈ రోజు వారికి మృత్యువు సంభవిస్తుంది అని అను కున్నారు.

590 కహ అంగద బిచారి మన మాహీం. ధన్య జటాయూ సమ కోవు నాహీం. 4.27.C7
591 రామ కాజ కారన తను త్యాగీ. హరి పుర గయవు పరమ బడ భాగీ. 4.27.C8

అంగదుడు మనసులో ఆలోచిస్తూ అన్నాడు జటాయు వంటి ధన్యుడు లేడని, అతను ప్రభు రాముని పని కి తన శరీరాన్ని త్యజించాడు. అతను చాలా అదృష్టవంతుడు, అతను భగవంతుని సన్నిధిని చేరుకున్నాడు.

592 తిన్హహి అభయ కరి పూఛేసి జాయీ. కథా సకల తిన్హ తాహి సునాయీ. 4.27.C10
593 గిరి త్రికూట ఊపర బస లంకా. తహ రహ రావన సహజ అసంకా. 4.28.C11

సంపాతి వానరులను నిర్భయపరుస్తూ జరిగినదంతా అడిగాడు. వారు జరిగిన వివరాలు చెప్పారు, "సముద్రానికి అటు పక్క త్రికూటమనే పర్వతముపై లంకా ఉంది. అక్కడ రావణుడనే నిర్భయుడైన రాక్షసుడు నివశిస్తూ ఉన్నాడు."

594 తహ అసోక ఉపబన జహ రహయీ. సీతా బైఠి సోచ రత అహయీ. 4.28.C12
595 జో నాఘయి సత జోజన సాగర. కరయి సో రామ కాజ మతి ఆగర. 4.29.C1

“అక్కడ అశోకవనం అనే ఒక వాటిక ఉన్నది, అక్కడ సీత ఆలోచనలో నిమగ్నమై కూర్చొని ఉంది. ఎవరైతే నూరు యోజనములు (ఎనిమిది వందల మైళ్ళు) ఉన్న ఈ సముద్రాన్ని దాటగలరో వారు మాత్రమే సీత జాడ కనిపెట్టగలరు.”

596 జరఠ భయవు అబ కహయి రిఛేసా. నహిం తన రహా ప్రథమ బల లేసా. 4.29.C7

ఎలుగుబంటి రాజు జాంబవంతుడు ఇట్లనెను, “నేను ముసలివాడైనను, నా శరీరంలో పూర్వము లాగా బలం లేదు.”

597 బలి బాంధత ప్రభు బాఢేవు సో తను బరని న జాయీ. 4.29.D1

598 ఉభయ ధరీ మహ దీన్హీ సాత ప్రదచ్ఛిన ధాయి. 4.29.D2

“రాక్షసరాజు బలి ని బంధించే సమయంలో ప్రభువు విశాల ఆకారాన్ని నేను వర్ణించలేను. ఆ సమయంలో నేను రెండు ఘడియలలో ఏడూ చుట్లు ప్రదక్షిణ చేసాను.”

599 అంగద కహయి జావు మైం పారా. జియ సంసయ కఛు ఫిరతీ బారా. 4.30.C1

అంగదుడన్నాడు, “నేను దాన్ని దాటగలను, కానీ తిరిగి రాగలననే నమ్మకం నాకు లేదు.”

600 కహయి రీఛపతి సును హనుమానా. కా చుప సాధి రహేహు బలవానా. 4.30.C3

601 పవన తనయ బల పవన సమానా. బుధి బిబేక బిగ్యాన నిధానా. 4.30.C4

జాంబవంతుడు హనుమంతునితో ఇట్లనెను, “ఓ బల పరాక్రమశాలి! నువ్వు ఎందుకు మౌనంగా ఉన్నావు? నీవు పవన కుమారుడవు, వారి బలానికి నీ బలం సరిసాటి. నువ్వు బుద్ధి, వివేకయు విజ్ఞానమునకు బాండాగారము.”

602 రామ కాజ లగి తబ అవతారా. సునతహిం భయవు పర్వతాకారా. 4.30.C6

603 సహిత సహాయ రావనహి మారీ. ఆనవు ఇహాం త్రికూట ఉపారీ. 4.30.C9

“నీ జన్మ రాముని కొరకు అయింది.” ఈ మాట వింటూనే హనుమంతుడు పర్వతాకారుడైనాడు, “నేను రావణుడిని సంహరించి త్రికూట పర్వతాన్ని ఎత్తుకుని రాగాలను.”

604 జామవంత మైం పూంఛవు తోహీ. ఉచిత సిఖావను దీజహు మోహీ. 4.30.C10

605 ఏతనా కరహు తాత తుమ్హ జాయీ. సీతహి దేఖి కహహు సుధి ఆయీ. 4.30.C11

"ఓ జాంబవంతా! నేను అడుగుతున్నాను, నాకు సరియయిన సలహా ఇవ్వండి." జాంబవంతుడన్నాడు, "ఓ తండ్రీ! నువ్వు సీతను చూసి ఆమె క్షేమ సమాచారాన్ని మాత్రమే తీసుకొని రమ్ము."

606 భవ భేషజ రఘునాథ జసు సునహి జే నర అరు నారి. 4.30a.D1
607 తిన్హ కర సకల మనోరథ సిద్ధ కరిహి త్రిసిరారి. 4.30a.D2

శ్రీరఘునాథుని యశోగాథ జన్మ-మరణ, అన్నిరోగాలకు అద్వితీయమైన ఔషధము. స్త్రీ-పురుషులు దీన్ని వింటే, ప్రభు శ్రీరాముడు వారి అన్ని ఆంక్షలు తీరుస్తారు.

సుందర కాండ

608 జామవంత కే బచన సుహాయే. సుని హనుమంత హృదయ అతి భాయే. 5.1.C1
609 తబ లగి మోహి పరిఖేహు తుమ్హ భాయీ. సహి దుఖ కంద మూల ఫల ఖాయీ. 5.1.C2

జాంబవంతుని మధుర వాక్కులు హనుమంతునికి హత్తుకు పోయాయి. అయన అన్నాడు, "ఓ అగ్రజా! మీరందరూ కందమూలములు, ఫలములు తింటూ దుఃఖాన్ని సహిస్తూ నా కోసం వేచి ఉడండి."

610 బార బార రఘుబీర సంభారీ. తరకేవు పవనతనయ బల భారీ. 5.1.C6
611 జేహిం గిరి చరన దేయి హనుమంతా. చలేవు సో గా పాతాల తురంతా. 5.1.C7

తదుపరి శ్రీరాముని స్మరిస్తూ అతి బలవంతుడైన హనుమంతుడు స్ఫూర్తి తో ఎగిరాడు. హనుమంతుడు ఆధారం తీసుకున్న పర్వతము ఒక్కసారిగా పాతాళములో నికి ఒరిగింది.

612 జిమి అమోఘ రఘుపతి కర బానా. ఏహీ భాంతి చలేవు హనుమానా. 5.1.C8
613 జలనిధి రఘుపతి దూత బిచారీ. తైం మైనాక హోహి శ్రమహారీ. 5.1.C9

ఏ విధముగా రాముని బాణములకు తిరుగు లేదో అదే విధముగా హనుమంతుడు బలంగా వాయు మార్గంలో ప్రయాణిస్తున్నాడు. సముద్రుడు హనుమంతునిని రాముని దూతగా భావించి, తన లో ఇమిడి ఉన్న మైనాక పర్వతం తో, "నువ్వు వెళ్లి హనుమంతుని అలసటను దూరం చేయి" అని అన్నాడు.

614 హనూమాన తేహి పరసా కర పుని కీన్హ ప్రనామ. 5.1.D1
615 రామ కాజు కీన్హేం బిను మోహి కహ బిశ్రామ. 5.1.D2

హనుమంతుడు తనను స్పృశించి అన్నాడు, "ప్రభు రాముని పని పూర్తి అవ్వందే నాకు విశ్రాంతి లేదు."

616 జాత పవనసుత దేవన్హ దేఖా. జానైం కహుం బల బుద్ధి బిసేషా. 5.2.C1
617 సురసా నామ అహిన్హ కై మాతా. పఠయన్హి ఆయి కహీ తేహిం బాతా. 5.2.C2

దేవతలందరూ హనుమంతుడను లంకవైపుకు వెళుతుండగా చూచి తన విశేష బలమును బుద్ధిని పరీక్షించాలనే ఉద్దేశ్యం తో సర్పమాత సురసను అక్కడికి పంపించారు. సురస వచ్చి హనుమంతునితో ఇట్లనెను,

618 ఆజు సురన్హ మోహి దీన్హ అహారా. సునత బచన కహ పవనకుమారా. 5.2.C3
619 రామ కాజు కరి ఫిరి మైం ఆవౌం. సీతా కయి సుధి ప్రభుహి సునావౌం. 5.2.C4

"ఈరోజు దేవతలందరూ నిన్ను నా భోజనం కొరకు పంపించారు." ఇది విని హనుమంతుడు ఇట్లనెను, "నేను శ్రీరాముని పని పూర్తి చేసి, సీతామాత సమాచారాన్ని తీసుకు వచ్చి, మీ వద్దకు తిరిగి వస్తాను."

620 తబ తవ బదన పైఠిహవు ఆయీ. సత్య కహవు మోహి జాన దే మాయీ. 5.2.C5
621 కబ నేహుం జతన దేయి నహిం జానా. గ్రససి న మోహి కహేవు హనుమానా. 5.2.C6

"అప్పుడు నేను వచ్చి మీ నోటిలోనికి చొచ్చుకు పోతాను. ఓ మాతా ! నేను నిజమే చెబుతున్నాను. నన్ను వెళ్లనివ్వండి." ఏ ఉపాయం పన్నినా ఆమె అతడిని వెళ్ళ నివ్వలేదు, అపుడు హనుమంతుడు ఇలా అన్నాడు, "నన్ను మీరు తినికూడదు?"

622 జోజన భరి తేహిం బదను పసారా. కపి తను కీన్హ దుగున బిస్తారా. 5.2.C7
623 జస జస సురసా బదను బఢావా. తాసు దూన కపి రూప దేఖావా. 5.2.C9

అపుడు సురస తన నోటిని ఒక యోజన వరకూ విస్తరించింది. హనుమంతుడు తన శరీరాన్ని అంతకన్నా రెండింతలు విస్తరించేడు. సురస తన నోటిని ఎంత విస్తరిస్తే హనుమంతుడు అంతకు విస్తరించేడు.

624 సత జోజన తేహిం ఆనన కీన్హా. అతి లఘు రూప పవనసుత లీన్హా. 5.2.C10
625 బదన పయఠి పుని బాహేర ఆవా. మాగా బిదా తాహి సిరు నావా. 5.2.C11

తదుపరి సురస తన నోటిని నూరు యోజనలు విస్తరించింది. ఇది చూచినా హనుమంతుడు అత్యంత సూక్ష్మమైన ఆకారాన్ని ధరించాడు. సురస నోటిలోనికి ప్రవేశించి వెంటనే బయటకు వచ్చి తల వంచి నమస్కరించి సెలవు అడిగాడు.

626 రామ కాజు సబు కరిహహు తుమ్హ బల బుద్ధి నిధాన. 5.2.D1
627 ఆసిష దేహ గయీ సో హరషి చలేవు హనుమాన. 5.2.D2

అందుకు సురస అంది, "నువ్వు బలము, బుద్ధి లో ప్రవీణుడవు, నువ్వు రామచంద్రుని పని చేయగల సమర్థుడవు." ఆశీర్వాదం ఇచ్చి సురస వెనుదిరిగింది. హనుమంతుడు సంతోషంతో ముందుకు సాగేడు.

628 నిసిచరి ఏక సింధు మహుం రహయీ. కరి మాయా నభు కే ఖగ గహయీ. 5.3.C1
629 సోయి ఛల హనూమాన కహ కీన్హా. తాసు కపటు కపి తురతహిం చీన్హా. 5.3.C4
ఆ సముద్రము లో ఒక రాక్షసి ఉండేది. ఆ రాక్షసి ఆకాశంలో ఎగిరే పక్షుల నీడను చూచి వాటిని పట్టుకుని భక్షించేది. ఆ రాక్షసి అదే మోసం హనుమంతునితో చేసింది. కానీ ఆమె కపటమును వెంటనే తెలుసుకున్నాడు.

630 తాహి మారి మారుతసుత బీరా. బారిధి పార గయవు మతిధీరా. 5.3.C5
ధీరబుద్ధి కలిగిన పవన పుత్రుడైన హనుమంతుడు ఆ రాక్షసిని సంహరించి సముద్రాన్ని దాటాడు.

631 మసక సమాన రూప కపి ధరీ. లంకహి చలేవు సుమిరి నరహరీ. 5.4.C1
632 నామ లంకినీ ఏక నిసిచరీ. సో కహ చలేసి మోహి నిందరీ. 5.4.C2
అక్కడ హనుమంతుడు దోమ వలె సూక్ష్మ ఆకారాన్ని దాల్చేడు. రామచంద్రుని స్మరిస్తూ లంక వైపుకు బయలు దేరాడు. అక్కడ లంకిణి అనే రాక్షసి లంకా నగరాన్ని రక్షిస్తూ ఉంది. హనుమంతుని చూచి అంది, "నన్ను తప్పించుకుని ఎక్కడికి వెళ్లుతున్నావు?"

633 ముఠికా ఏక మహా కపి హనీ. రుధిర బమత ధరనీం ఢనమనీ. 5.4.C4
634 పుని సంభారి ఉఠి సో లంకా. జోరి పాని కర బినయ సంసకా. 5.4.C5
అప్పుడు హనుమంతుడు ఒక్క ముష్టి ప్రహారం చేసాడు, దానితో తను రక్తం కక్కుకుని భూమి మీద పడిపోయింది. లంఖిణి తనను తాను సంభాళించుకుని లేచింది, భయముతో తన రెండు చేతులను జోడించి ప్రార్థించింది.

635 జబ రావనహి బ్రహ్మ బర దీన్హా. చలత బిరంచి కహా మోహి చీన్హా.5.4.C6
636 బికల హోసి తైం కపి కేం మారే. తబ జానేసు నిసిచర సంఘారే. 5.4.C7
"బ్రహ్మదేవుడు రావణుడకు వరాన్ని ప్రసాదించి, ఎప్పుడైతే నువ్వు ఒక వానరుని చేతిలో పరాభవం పొందుతావో, ఆ రోజు నుండి రాక్షసుల నాశనము అవుతుంది అని నాకు సూచించారు."

637 తాత స్వర్గ అపబర్గ సుఖ ధరిఅ తులా ఏక అంగ. 5.4.D1
638 తూల న తాహి సకల మిలి జో సుఖ లవ సతసంగ. 5.4.D2

"ఓ తండ్రి! సంతులనం లో ఒక వైపు స్వర్గ-మోక్షం సుఖాలను ఉంచి ఇంకో పక్క క్షణం సత్సాంగత్యంతో పొందిన సుఖాలను ఉంచినా అవి సాటిరావు."

639 ప్రబిసి నగర కీజే సబ కాజా. హృదయ రాఖి కౌసలపుర రాజా. 5.5.C1
640 అతి లఘు రూప ధరేవు హనుమానా. పైఠా నగర సుమిరి భగవానా. 5.5.C4

"మీరు కోసలరాజు రామచంద్రుని హృదయం లో పదిలేం పెట్టుకుని లంక లో ప్రవేశించి అన్ని పనులు నెరవేరచండి." ప్రభు రాముని స్మరిస్తూ హనుమంతుడు అతి సూక్ష్మ రూపములో లంక లోకి ప్రవేశించాడు.

641 గయవు దసానన మందిర మాహీం. అతి బిచిత్ర కహి జాత సో నాహీం. 5.5.C6
642 సయన కియే దేఖా కపి తేహీ. మందిర మహుం న దీఖి బైదేహీ. 5.5.C7

హనుమంతుడు రావణుడి మహల లోకి ప్రవేశించాడు, అది అందమైన భవనము, వర్ణనాతీతము, అక్కడ రావణుడు నిద్రిస్తూ ఉన్నాడు, కానీ సీత అక్కడ ఎక్కడా కనిపించలేదు.

643 భవన ఏక పుని దీఖ సుహావా. హరి మందిర తహ భిన్న బనావా. 5.5.C8

తదుపరి వారికి ఒక అందమైన భవనము కనిపించింది, అక్కడ భగవంతుని ఒక అపురూపమైన మందిరం నిర్మించబడి ఉంది.

644 రామాయుధ అంకిత గృహ సోభా బరని న జాయి. 5.5.D1
645 నవ తులసికా బృంద తహ దేఖి హరషి కపిరాయి. 5.5.D2

అక్కడ రాముని ధనుస్సు - బాణాలు అంకితమై ఉన్నాయి, ఆ భవనము శోభ వర్ణించడం అసాధ్యము. అక్కడ తులసీ మొక్కలను చూసి హనుమంతుడు చాలా సంతోషించాడు.

646 మన మహుం తరక కరై కపి లాగా. తేహీం సమయ బిభీషను జాగా. 5.6.C2
647 రామ రామ తేహిం సుమిరన కీన్హా. హృదయ హరష కపి సజ్జన చీన్హా. 5.6.C3

హనుమంతుడు మనసులో ఆలోచిస్తూ ఉండగా అంతలో విభీషణుడు నిద్ర నుండి మేల్కొన్నాడు. అతను రాముని ధ్యానించడం మొదలు పెట్టాడు. అతన్ని చూచి సజ్జనుడు అని భావించిన హనుమంతుడు సంతోషించాడు.

648 తబ హనుమంత కహా సును భ్రాతా. దేఖీ చహవు జానకీ మాతా. 5.8.C4
649 జుగుతి బిభీషన సకల సునాయీ. చలేవు పవనసుత బిదా కరాయీ. 5.8.C5
అపుడు హనుమంతుడు అడిగాడు, "ఓ సోదరా! విను, నేను సీతామాతను చూడాలి." విభీషణుడు సీతను దర్శించడానికి సకల ఉపాయములు హనుమంతునికి తెలిపాడు. హనుమంతుడు అతని వద్ధ సెలవు తీసుకుని బయలుదేరాడు.

650 కరి సోయి రూప గయవు పుని తహవాం. బన అసోక సీతా రహ జహవాం. 5.8.C6
మరలా హనుమంతుడు సూక్ష్మ రూపము దాల్చి. సీత ఉన్న ఆశోక వనానికి చేరారు.

651 నిజ పద నయన దియే మన రామ పద కమల లీన. 5.8.D1
652 పరమ దుఖీ భా పవనసుత దేఖి జానకీ దీన. 5.8.D2
అక్కడ సీత తన పాదాలు వైపు కను రెప్ప వాల్చకుండా చూస్తుంది, మనసులో ప్రభు రామునిని ధ్యానిస్తూ ఉంది. సీతను అట్టి పరిస్థితులలో చూచి హనుమంతునికి దుఃఖము కలిగినది.

653 తరు పల్లవ మహుం రహా లుకాయీ. కరయి బిచార కరౌం కా భాయీ. 5.9.C1
654 తేహి అవసర రావను తహవాం. సంగ నారి బహు కియే బనావా. 5.9.C2
చెట్టు పొదల నుండి చూస్తూ, ఇప్పుడు తను ఏమి చెయ్యాలో తోచలేదు. అదే సమయంలో రావణుడు అనేక స్త్రీలతో అక్కడికి వచ్చాడు.

655 బహు బిధి ఖల సీతహి సముఝావా. సామ దాన భయ భేద దేఖావా. 5.9.C3
656 కహేసి సకల నిసిచరిన్హ బోలాయీ. సీతహి బహు బిధి త్రాసహు జాయీ. 5.10.C8
ఆ దుష్టుడు సీతను ఎన్నో రకాలుగా ఒప్పించేందుకు ప్రయత్నించాడు. సామ, దామ, భేద దండోపాయలను ప్రదర్శించాడు. తిరిగి పోతూ అక్కడ ఉన్న రాక్షసీమణులను పిలచి, "సీతను రక-రకాలుగా భయపెట్టి-ఒప్పించండి" అని చెప్పాడు.

657 దేఖి పరమ బిరహాకుల సీతా. సో ఛన కపిహి కలప సమ బీతా. 5.12.C12
సీత విరహంలో గడుపుతున్న ఒక క్షణం హనుమంతునికి ఒక కల్పము వలే తోచింది.

658 కపి కరి హృదయ బిచార దీన్హి ముద్రికా డారీ తబ. 5.12.S1
659 జను అసోక అంగార దీన్హి హరషి ఉఠి కర గహేవు. 5.12.S2

అప్పుడు హనుమంతుడు హృదయములో విచారిస్తూ, రాముని ఉంగరమును సీత ముందు పడేశాడు. సీత అశోక వృక్షం నుంచి అగ్నికణం రాలినట్లు అనిపించింది. అలా ఆలోచిస్తూ మిక్కిలి సంతోషము తో ఉంగరాన్ని తీసుకుంది.

660 తబ దేఖీ ముద్రికా మనోహర. రామ నామ అంకిత అతి సుందర. 5.13.C1

అప్పుడు సీత రాముని పేరు అంకితమైన అందమైన ఉంగరాన్ని చూసింది.

661 రామ దూత మైం మాతు జానకీ. సత్య సపథ కరునానిధాన కీ. 5.13.C9
662 యహ ముద్రికా మాతు మైం ఆనీ. దీన్హి రామ తుమ్హ కహ సహిదానీ. 5.13.C10

హనుమంతుడు ఇట్లనెను, "ఓ మాత జానకి! నేను కృపానిధి ప్రభు రాముని మీద ప్రమాణం చేసి చెబుతున్నాను, నేను రామనిదూతను. హేమాతా! ఈ ఉంగరాన్ని నేనే తెచ్చాను, దీనిని సాక్షాత్తు ప్రభు రాముడు మీకు గుర్తుగా ఇవ్వమని పంపారు."

663 హరిజన జాని ప్రీతి అతి గాఢీ. సజల నయన పులకావలి బాఢీ. 5.14.C1
664 అబ కహు కుసల జావు బలిహారీ. అనుజ సహిత సుఖ భవన ఖరారీ. 5.14.C3

హనుమంతుడను రాముని సేవకునిగా తెలుసుకున్నసీత మనసులో అతని పట్ల ప్రేమ, మమకారం కలిగింది. సీత అశ్రుపూరితమైన నేత్రాలతో శరీరము పులకరించింది. ఆమె, "సోదరుడు లక్ష్మణుని సమేతముగా సుఖాన్ని ప్రాసాదించే రఘు రఘునాథుని కుశల సమాచారములను తెలుపుము" అని అడిగింది.

665 మాతు కుసల ప్రభు అనుజ సమేతా. తవ దుఖ దుఖీ సుకృపా నికేతా. 5.14.C9
666 జని జననీ మానహు జియ ఊనా. తుమ్హ తే ప్రేము రామ కేం దూనా. 5.14.C10

హనుమంతుడు అన్నాడు, "ఓ మాత! ప్రభు అనుజుడు లక్ష్మణుని సమేతముగా కుశలము గా ఉన్నారు. మీరు లేరని దుఃఖిస్తున్నారు. మీరు మనసులో దుఃఖించ వద్దు, ప్రభువు శ్రీ రాముని ప్రేమ మీకన్నారెండింతలు ఉంది."

667 రఘుపతి కర సందేసు అబ సును జననీ ధరి ధీర. 5.14.D1
668 అస కహి కపి గద గద భయవు భరే బిలోచన నీర. 5.14.D2

"ఓ మాత! మీరు ధైర్యముగా రఘునాథుని సందేశాన్ని వినండి," అంటూ హనుమంతుడు భావోద్రేకుడు అయ్యాడు, నేత్రాలు అశ్రుపూరితమైయ్యాయి.

669 కహేవు రామ బియోగ తవ సీతా. మో కహుం సకల భయే బిపరీతా. 5.15.C1
670 తత్వ ప్రేమ కర మమ అరు తోరా. జానత ప్రియా ఏకు మను మోరా. 5.15.C6
హనుమంతుడున్నాడు, "ప్రభు రాముడు ఇలా అన్నారు ఓ సీత! నీ వియోగం లో అన్ని నాకు విపరీతం అయ్యాయి. మన ప్రేమ తత్వము నా మనసు కు మాత్రమే తెలుసు."

671 సో మను సదా రహత్త తోహి పాహీం. జాను ప్రీతి రసు ఏతేనహి మాహీం. 5.15.C7
672 ప్రభు సందేసు సునత బైదేహీ. మగన ప్రేమ తన సుధి నహిం తేహీ. 5.15.C8
"నా మనసు సదా నీ చెంతనే ఉండును, నా ప్రేమ సారాంశాన్ని అర్థం చేసుకో." ప్రభు సందేశాన్ని విన్నసీత ప్రేమ లో నిమగ్నం అయి మైమరచిపోయింది.

673 కఛుక దివస జననీ ధరు ధీరా. కపిన్హ సహిత అయహహిం రఘుబీరా. 5.16.C4
674 నిసిచర మారి తోహి లై జైహహిం. తిహుం పుర నారదాది జసు గైహహిం. 5.16.C5
హనుమంతుడున్నాడు, "ఓ మాతా! మీరు కొద్ది రోజులు ధైర్యం వహించండి. ప్రభు రాముడు వానరమూకతో రానున్నారు, రాక్షసులను సంహరించి మిమ్మల్ని తీసుకు వెళ్తారు. నారదుడు సమేతంగా ఋషి-మునులందరూ ముల్లోకాల్లో యశోగానం చేయుదురు."

675 ఆసిష దీన్హి రామప్రియ జానా. హోహు తాత బల సీల నిధానా. 5.17.C2
676 అజర అమర గుననిధి సుత హోహూ. కరహుం బహుత రఘునాయక ఛోహూ. 5.17.C3
సీత హనుమంతుని రామునికి ప్రియమైనవానిగా భావించి ఆశీర్వదించెను, "ఓ పుత్ర! నీవు బలానికి చరిత్రకు ప్రతిరూపము. నువ్వు అజర-అమరవుడు కావాలి. రఘుకుల నాయకుడు ప్రభు రాముని కృప నీమీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను."

677 అబ కృతకృత్య భయవు మైం మాతా. ఆసిష తవ అమోఘ బిఖ్యాతా. 5.17.C6
678 సునహు మాతు మోహి అతిసయ భూఖా. లాగి దేఖి సుందర ఫల రూఖా. 5.17.C7
హనుమంతుడున్నాడు, "ఓ మాత! నేను కృతార్థుడనైనాను. మీ ఆశీర్వాదము బలమైనది. ఇది ప్రసిద్ధ కాంచిన విషయము. ఓ మాత! వినండి, ఈ చెట్ల యొక్క అందమైన ఫలములను చూచి నాకు ఆకలి అవుతున్నది."

679 దేఖి బుద్ధి బల నిపున కపి కహేవు జానకీం జాహు. 5.17.D1
680 రఘుపతి చరన హృదయ ధరి తాత మధుర ఫల ఖాహు. 5.17.D2

హనుమంతుని బుద్ధి, బలమును శ్రేష్ఠమైనవిగా భావించిన సీత ఇలా అంది, "ఓ తండ్రి! బయలుదేరు, రఘునాథుని హృదయమునందు భావించి, మధురమైన ఫలములను స్వీకరించు."

681 చలేవు నాయి సిరు పైఠేవు బాగా. ఫల ఖాఏసి తరు తోరైం లాగా. 5.18.C1

హనుమంతుడు సీతకు నమస్కరించి తోటలోనికి ప్రవేశించాడు, కొన్ని ఫలములను తిని, చెట్లను పెకిలించడం మొదలుపెట్టాడు.

682 సుని రావన పఠయే భట నానా. తిన్హహి దేఖి గర్జేవు హనుమానా. 5.18.C5
683 సబ రజనీచర కపి సంఘారే. గయే పుకారత కఛు అధమారే. 5.18.C6

ఈ విషయము తెలిసిన రావణుడు అనేకమంది యోద్ధాలును పంపాడు. వారిని చూస్తూనే హనుమంతుడు గర్జించాడు. రాక్షసుల అందరిని హనుమంతుడు హతమార్చాడు. గాయపడ్డ రాక్షసులు కేకలు పెట్టారు.

684 పుని పఠయవు తేహిం అచ్ఛకుమారా. చలా సంగ లై సుభట అపారా. 5.18.C7
685 ఆవత దేఖి బిటప గహి తర్జా. తాహి నిపాతి మహాధుని గర్జా. 5.18.C8

తదుపరి రావణుడు తన పుత్రుడైన అక్షయ కుమారుని పంపెను, అతను అనేకమంది యోద్ధులను తీసుకుని బయలుదేరాడు. వారిని చూచిన హనుమంతుడు ఒక వృక్షాన్ని పెకిలించి చేతిలోనికి తీసుకొని యుద్ధానికి నినాదము చేసాడు, అతనిని హతమార్చి గర్జించాడు.

686 చలా ఇంద్రజిత అతులిత జోధా. బంధు నిధన సుని ఉపజా క్రోధా. 5.19.C3
687 ఉఠి బహోరి కీన్హిసి బహు మాయా. జీతి న జాయి ప్రభంజన జాయా. 5.19.C9

సోదరుని మృత్యు వార్త విని యోధుడైన మేఘనాథునికి కోపము వచ్చింది, వెంటనే హనుమంతునితో యుద్ధము చేయుటకు సిద్ధమైయ్యాడు. అతను అనేక రకమైన మాయలు చేసినప్పటికీ పవన పుత్రుని జయించలేక పోయాడు.

688 బ్రహ్మ అస్త్ర తేహిం సాంధా కపి మన కీన్హ బిచార. 5.19.D1
689 జౌం న బ్రహ్మసర మానవు మహిమా మిటయి అపార. 5.19.D2

అప్పుడు మేఘనాథుడు బ్రహ్మాస్త్రాన్ని సంధించాడు. నేను బ్రహ్మాస్త్రాన్ని నమ్మకపోతే దాని శక్తి తగ్గుతుందని భావించి, బ్రహ్మాస్త్రము తగిలిన వెంటనే తన ఇష్టం తోనే మూర్ఛిల్లాడు.

690 తేహి దేఖా కపి మురుఛిత భయవూ. నాగపాస బాంధేసి లై గయవూ. 5.20.C2
691 కహ లంకేస కవన తైం కీసా. కేహిం కే బల ఘాలేహి బన ఖీసా. 5.21.C1
హనుమంతుడు మూర్ఛ పోవడంతో మేఘనాథుడు అతడిని నాగపాశము తో బంధించాడు. రావణుని సభకు తీసుకొని వెళ్లాడు. రావణుడు హనుమంతునితో ఇట్లనెను, “ఓ వానరా! నీవు ఎవరివి ? ఎవరి బలం చూసుకుని నీవు అశోక వనమును నాశనము చెసావు?”

692 సున రావన బ్రహ్మాండ నికాయా. పాయి జాసు బల బిరచిత మాయా. 5.21.C4
693 జాకేం బల బిరంచి హరి ఈసా. పాలత సృజత హరత దససీసా. 5.21.C5
694 ఖర దూషన త్రిసిరా అరు బాలీ. బధే సకల అతులిత బలసాలీ. 5.21.C9
హనుమంతుడున్నాడు, “ఓ రావణా! ఎవరి బలము తో మాయ సంపూర్ణ బ్రహ్మాండము ను రచిస్తుందో, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, సృష్టి, స్థితి, పాలన, లయను చేస్తారో, ఎవరైతే ఖర, దూషణ, త్రిశిరా, వాలి వంటి బలమైన యోద్ధులును సంహరించారో.”

695 జాకే బల లవలేస తేం జితేహు చరాచర ఝారి. 5.21.D1
696 తాసు దూత మైం జా కరి హరి ఆనేహు ప్రియ నారి. 5.21.D2
“ఎవరి లేశమాత్రమైన బలముతో నువ్వు చరాచర విశ్వాన్ని జయించగలిగావో, ఎవరి ప్రియ భార్య ను నువ్వు హరించుకొని వచ్చావో, అదే ప్రభు రాముని దూతను నేను.”

697 బినతీ కరవు జోరి కర రావన. సునహు మాన తజి మోర సిఖావన. 5.22.C7
698 రామ చరన పంకజ ఉర ధరహూ. లంకా అచల రాజ తుమ్హ కరహూ. 5.23.C1
“ఓ రావణా! నేను చేతులు జోడించి నిన్ను ప్రార్థిస్తున్నాను. నీ అహంకారాన్ని విడిచి నా మాట వినుము. ప్రభు రాముని చరణకమలములను హృదయమునందు నిలుపుకొని లంకను పాలించు.”

699 సుని కపి బచన బహుత ఖిసిఆనా. బేగి న హరహుం మూఢ కర ప్రానా. 5.24.C5
700 సునత నిసాచర మారన ధాయే. సచివన్హ సహిత బిభీషను ఆయే. 5.24.C6
హనుమంతుని మాటలు విన్నరావణుడు క్రుద్ధుడైనాడు, రాక్షసులతో అన్నాడు, ”ఈ మూర్ఖుని ప్రాణాలను త్వరగా ఎందుకు తీసుకోలేదు?” ఆ మాట వింటూనే రాక్షసులు హనుమంతుని హతమార్చాడానికి పరిగెత్తారు. అదే సమయములో విభీషణుడు తన మంత్రులతో సభ కు వచ్చాడు.

701 నాయి సీస కరి బినయ బహూతా. నీతి బిరోధ న మారిఅ దూతా. 5.24.C7
702 సునత బిహసి బోలా దసకంధర. అంగ భంగ కరి పఠయిఅ బందర. 5.24.C9
అత్యంత వినయముగా శిరస్సు వంచి విభీషణుడు పలికెను, "దూతను చంపుట నీతికి, న్యాయానికి విరుద్ధము." ఆ మాటలు విన్న రావణుడు నవ్వుతూ పలికెను, "సరే, ఈ కోతి అంగ భంగము కావించి వెనక్కు పంపండి."

703 కపి కేం మమతా పూంఛ పర సబహి కహవు సముఝాయి. 5.24.D1
704 తేల బోరి పట బాంధి పుని పావక దేహు లగాయి. 5.24.D2
"నేను మీ అందరికీ తెలుపుతున్నాను, కోతికి తన తోక ఎడల విశేష ప్రేమ కలిగి ఉంటుంది, అందువల్ల నూనె తో చుట్టిన బట్టను తోకకు కట్టి నిప్పు పెట్టండి."

705 పావక జరత దేఖి హనుమంతా. భయవు పరమ లఘు రుప తురంతా. 5.25.C8
706 జరయి నగర భా లోగ బిహాలా. ఝపట లపట బహు కోటి కరాలా. 5.26.C2
హనుమంతుడు తోక కు నిప్పు పెట్టడం చూసి వెంటనే సూక్ష్మ ఆకారాన్నిదాల్చి, అగ్నిని నలుమూలల ప్రసరించ సాగాడు. లంకానగరం భగ-భగ మండెను. ప్రజలందరూ భయభ్రాంతులకు గురి అయ్యారు. అగ్నియొక్క కోటి జ్వాలలు నలుదిక్కుల విస్తరించింది.

707 జారా నగరు నిమిష ఏక మాహీం. ఏక బిభీషన కర గృహ నాహీం. 5.26.C6
708 ఉలటి పలటి లంకా సబ జారీ. కూది పరా పుని సింధు మఝారీ. 5.26.C8
హనుమంతుడు విభీషణుని ఇల్లు విడిచి తక్కిన లంకా నగరాన్ని క్షణ మాత్రము లో దహించి వేసాడు. లంకానగరం అగ్నిజ్వాలలకు ఆహుతి చేసి హనుమంతుడు సముద్రములోనికి దూకాడు.

709 పూంఛ బుఝాయి ఖోయి శ్రమ ధరి లఘు రూప బహోరి. 5.26.D1
710 జనకసుతా కే ఆగేం ఠాఢ భయవు కర జోరి. 5.26.D2
సముద్రమందు తన తోకకు ఉన్న నిప్పును ఆపి, తన అలసటను దూరం చేసుకున్నాడు. తదుపరి సూక్ష్మ ఆకారాన్నిదాల్చి సీత ఎదుట చేతులు జోడించి నిలుచున్నాడు.

711 మాతు మోహి దీజే కఛు చీన్హా. జైసేం రఘునాయక మోహి దీన్హా. 5.27.C1
712 చూడామని ఉతారి తబ దయవూ. హరష సమేత పవనసుత లయవూ. 5.27.C2

హనుమంతుడన్నాడు, "ఓ మాతా! నాకు మీ గుర్తుగా, రఘుకుల నాయకుడు రామచంద్రుని కొరకు ఏదైనా ఇవ్వండి." అప్పుడు సీత తన వద్ద ఉన్నచూడామణిని హనుమంతునికి సంతోషముగా ఇచ్చింది.

713 కహేహు తాత అస మోర ప్రనామా. సబ ప్రకార ప్రభు పూరనకామా. 5.27.C3
714 దీన దయాల బిరిదు సంభారీ. హరహు నాథ మమ సంకట భారీ. 5.27.C4

సీత అంది, "ఓ తండ్రీ! ప్రభువుకు నా ప్రణామాలు అర్పిస్తూ చెప్పు- ఓ ప్రభు! మీరు అన్ని విధాలుగా పరిపూర్ణులు, దీనుల పట్ల మీ దయ చూపుట మీ యశస్సుకు ఉదాహరణ. అందువల్ల మీరు నాకు ఏర్పడిన భారీ సమస్య నుండి కాపాడండి."

715 జనకసుతహి సముఝాయి కరి బహు బిధి ధీరజు దీన్హ. 5.27.D1
716 చరన కమల సిరు నాయి కపి గవను రామ పహిం కీన్హ. 5.27.D2

హనుమంతుడు సీతను ఎన్నోరకాలుగా ఓదార్చి, ధైర్యం చెప్పాడు. సీత చరణకమలములకు నమస్కరించి రాముని వద్దకు బయలు దేరాడు.

717 పవనతనయ కే చరిత సుహాయే. జామ్వంత రఘుపతిహి సునాయే. 5.30.C6
718 సునత కృపానిధి మన అతి భాయే. పుని హనుమాన హరషి హియ లాయే. 5.30.C7

హనుమంతుడు చేసిన అన్ని పనుల గూర్చి జాంబవంతుడు రామునకు చెప్పెను. కృపానిధి రామునకు అవి చాలా హాయిని కలిగించాయి. పులకించిన హృదయం తో హనుమంతుని కౌగిట బంధించాడు.

719 చలత మోహి చూడామని దీన్హీ. రఘుపతి హృదయ లాయి సోయి లీన్హీ. 5.31.C1
720 సీతా కే అతి బిపతి బిసాలా. బినహిం కహేం భలి దీనదయాలా. 5.31.C9

హనుమంతుడన్నాడు, "నేను బయలుదేరినపుడు సీతా మాత ఈ చూడామణిని ఇచ్చింది." రాముడు దానిని గుండెకు హత్తుకున్నాడు. హనుమంతుడు ఇలా అన్నాడు, "దీనబంధు! ఆమె కష్టం పెద్దది, ఈ విషయంలో ఏమీ చెప్పక పోవటమే సరి అని నాభావన."

721 తబ రఘుపతి కపిపతిహి బోలావా. కహా చలైం కర కరహు బనావా. 5.34.C6
722 చలా కటకు కో బరనైం పారా. గర్జహి బానర భాలు అపారా. 5.35.C8

రఘుపతి వానర రాజు అయిన సుగ్రీవుని పిలిచి చెప్పారు, “బయలుదేరడానికి సిద్ధంకండి.” ఆజ్ఞ పొందిన వెంటనే విశాల సైన్యం బయలుదేరింది, అప్పటి శోభా వర్ణనాతీతము. అసంఖ్య వానర సైన్యము, ఎలుగుబంట్లు గర్జన చేస్తూ బయలుదేరారు.

723 ఏహి బిధి జాయి కృపానిధి ఉతరే సాగర తీర. 5.35.D1
724 జహ తహ లాగే ఖాన ఫల భాలు బిపుల కపి బీర. 5.35.D2

ఈ విధముగా కృపానిధీ రాముడు సముద్ర తీరం చేరుకున్నారు. వీర వానరులు, ఎలుగు బంట్లు ఎక్కడ దొరికితే అక్కడ ఫలములను భుజించసాగారు.

725 ఉహాం నిసాచర రహహిం ససంకా. జబ తే జారి గయవు కపి లంకా. 5.36.C1
726 అవసర జాని బిభీషను ఆవా. భ్రాతా చరన సీసు తేహిం నావా. 5.38.C2

హనుమంతుడు లంకను దగ్ధం చేసేక రాక్షలందరూ భయభ్రాంతులయ్యారు. అనుకూల సమయం చూసుకుని విభీషణుడు రావణుడి సభలోకి వచ్చాడు, అగ్రజుని పాదాలకు నమస్కరించాడు.

727 తాత రామ నహిం నర భూపాలా. భువనేస్వ ర కాలహు కర కాలా. 5.39.C1
728 దేహు నాథ ప్రభు కహుం బైదేహీ. భజహు రామ బిను హేతు సనేహీ. 5.39.C6

విభీషణుడన్నాడు, “ఓ అగ్రజుడా! శ్రీరామచంద్రుడు మనుషులకు మాత్రమే కాదు ముల్లోకాలకు ప్రభువు, మీరు ప్రభు రామునకు సీతను అప్పగించండి, స్వార్థరహితంగా స్నేహశీలి అయిన రాముని భజన చేయండి.”

729 సునత దసానన ఉఠా రిసాయీ. ఖల తోహి నికట మృత్యు అబ ఆయీ. 5.41.C2
730 అస కహి కీన్హేసి చరన ప్రహారా. అనుజ గహే పద బారహిం బారా. 5.41.C6

ఇది విన్న రావణుడు కుపితుడై అన్నాడు, ”ఓరీ దుష్టుడా! నీ మృత్యువు సమీపించింది.” అని విభీషనుని కాలితో తన్నాడు. కానీ తమ్ముడైన విభీషణుడు రావణుడి పాదాలను విడువలేదు.

731 రాము సత్యసంకల్ప ప్రభు సభా కాలబస తోరి. 5.41.D1
732 మై రఘుబీర సరన అబ జావు దేహు జని ఖోరి. 5.41.D2

అపుడు విభీషణుడు అన్నాడు, "శ్రీ రామచంద్రుడు సత్యసంకల్పమైన పరమేశ్వరుడు, మీ సభ కాలానికి వశమై ఉంది. నేను రఘువీరుని శరణం కోరుకుంటున్నాను, ఇందులో నా దోషం ఏమి లేదు."

733 శ్రవన సుజసు సుని ఆయవు ప్రభు భంజన భవ భీర. 5.45.D1
734 త్రాహి త్రాహి ఆరతి హరన సరన సుఖద రఘుబీర. 5.45.D2

శ్రీరామచంద్రుని వద్దకు వెళ్లి విభీషణుడన్నాడు, "ఓ ప్రభు! నేను మీ అందమైన కీర్తి విని, మీ వద్దకు వచ్చాను. మీరు జన్మ, మృత్యు భయాలను పోగొట్టగల సమర్థులు, శ్రీ రఘువీరా! రక్షించండి! రక్షించండి!"

735 సునహు సఖా నిజ కహవు సుభావూ. జాన భుసుండి సంభు గిరిజావూ. 5.48.C1

అందుకు రాముడు అన్నాడు, "ఓ మిత్రమా! కాకభుశుండి, శివ-పార్వతుల కు తెలిసిన నా స్వభావము నీకు తెలుపుతాను రా."

736 జౌం నర హోయి చరాచర ద్రోహీ. ఆవే సభయ సరన తకి మోహీ. 5.48.C2
737 తజి మద మోహ కపట ఛల నానా. కరవు సద్య తేహి సాధు సమానా. 5.48.C3

"సంపూర్ణ విశ్వములోని చేతనాచేతనములకు ద్రోహం చేసినవాడైనా భయము తో నన్ను శరణము వేడుదురు, వారి అహంకారాన్ని, మొహాన్ని, కపటాన్ని, మోసాలను త్యాగం చేయుదురో, నేను వారిని, అత్యంత శీఘ్రముగా సాధువు వలే మార్చి వేస్తాను."

738 అస కహి రామ తిలక తేహి సారా. సుమన బృష్టి నభ భయీ అపారా. 5.49.C10
739 సును కపీస లంకాపతి బీరా. కేహి బిధి తరిఅ జలధి గంభీరా. 5.50.C5

ఇలా అని రాముడు వారి నుదుట రాజతిలకం దిద్దాడు. ఆకాశం నుండి పూల వర్షం కురిసింది. అపుడు రాముడన్నాడు, "ఓ వీరుడైన వానర రాజా! సుగ్రీవులు, లంకాపతి విభీషణా! ఈ అగాధమైన సముద్రాన్ని దాటుట ఏలా?"

740 కహ లంకేస సునహు రఘునాయక. కోటి సింధు సోషక తవ సాయక. 5.50.C7
741 జద్యపి తదపి నీతి అసి గాయీ. బినయ కరిఅ సాగర సన జాయీ. 5.50.C8

విభీషణుడన్నాడు, "ఓ రఘునాయక! మీ ఒక్క బాణము కోటి సముద్రాలను నిర్జలం చేయగలదు, కానీ నీతిని అనుసరించి మీరు సముద్రుడి వద్దకు వెళ్లి అతనిని అభ్యర్థించండి."

742 ప్రథమ ప్రనామ కీన్హ సిరు నాయీ. బైఠే పుని తట దర్భ డసాయీ. 5.51.C7

వారి సలహా అనుసరించి రాముడు సముద్రునికి శిరస్సు వంచి నమస్కరించి, వడ్డున కుశాసనము పై కూర్చున్నాడు.

743 బినయ న మానత జలధి జడ గయే తీన దిన బీతి. 5.57.D1
744 బోలే రామ సకోప తబ భయ బిను హోయి న ప్రీతి. 5.57.D2

మూడు రోజులు గడిచినా రాముని ప్రార్థనను సముద్రుడు వినలేదు, అపుడు ప్రభు క్రుద్ధుడై అన్నాడు, "భయం లేకుండా ప్రేమ అసంభవం."

745 అస కహి రఘుపతి చాప చఢావా. యహ మత లఛిమన కే మన భావా. 5.58.C5
746 సంధానేవు ప్రభు బిసిఖ కరాలా. ఉఠీ ఉదధి ఉర అంతర జ్వాలా. 5.58.C6

ఇలా అన్న రాముడు తన ధనుస్సుని సంధించడం లక్ష్మణుడికి నచ్చింది. ప్రభువు యొక్క భయంకరమైన బాణము ధనస్సు పై సంధించగానే సముద్రుడి హృదయంలో అగ్ని జ్వాలలు రగిలాయి.

747 కనక థార భరి మని గన నానా. బిప్ర రూప ఆయవు తజి మానా. 5.58.C8
748 సభయ సింధు గహి పద ప్రభు కేరే. ఛమహు నాథ సబ అవగున మేరే. 5.59.C1

సముద్రుడు తన అహంకారాన్ని విడిచి, సువర్ణ పళ్ళెమును అనేక మణులతో నింపి, బ్రాహ్మణుడి రూపం లో అక్కడికి వచ్చాడు. భయపడుతూ ప్రభు రాముని చరణాలకు నమస్కరించి అన్నాడు, "ఓ నాథా! నా సకల అవగుణాలను క్షమించండి."

749 నాథ నీల నల కపి ద్వౌ భాయీ. లరికాయీ రిషి ఆసిష పాయీ. 5.60.C1
750 తిన్హ కే పరస కియే గిరి భారే. తరిహహిం జలధి ప్రతాప తుమ్హారే. 5.60.C2

"ఓ నాథా! మీ సైన్యం లో నలుడు, నీలుడు అనే ఇద్దరు వానర సోదరులు ఉన్నారు, చిన్నతనంలో ఋషులు వారికి ఒక వరం ప్రసాదించారు. వారి తాకిడికి మీ ప్రతాపము తో పెద్ద-పెద్ద పర్వతాలు సముద్రలో తేలిపోవును."

751 మైం పుని ఉర ధరి ప్రభుతాయీ. కరిహవు బల అనుమాన సహాయీ. 5.60.C3
752 ఏహి బిధి నాథ పయోధి బంధాయిఅ. జేహిం యహ సుజసు లోక తిహుం గాయిఅ. 5.60.C4

"నేను మీ గొప్పదనాన్ని హృదయం లో నిలుపుకుని, నా శక్తి కొలది మీకు సహాయం చేస్తాను. ఓ నాథా! మీరు సముద్రుడుని బంధించండి, ముల్లోకాలలో మీ కీర్తి ని పాడేటట్లు మీరు సముద్రాన్ని బంధించండి."

753 సకల సుమంగల దాయక రఘునాయక గున గాన. 5.60.D1

754 సాదర సునహిం తే తరహిం భవ సింధు బినా జలజాన. 5.60.D2

శ్రీరఘునాథుని గుణగానము సమస్త సుఖాలను కలిగించునది. ఎవరైతే దీనిని అత్యున్నత భక్తి, శ్రద్ధలతో వింటారో వారు పడవ సహాయం లేకుండ భవసాగరాన్ని దాటగలరు.

లంకా కాండ

755 సింధు బచన సుని రామ సచివ బోలి ప్రభు అస కహేవు. 6.0b.S1
756 అబ బిలంబు కేహి కామ కరహు సేతు ఉతరై కటకు. 6.0b.S2

సముద్రుడి మాటలను విని రాముడు తన మంత్రులను పిలిచి అన్నాడు, "ఇక ఆలస్యం దేనికి? వారధి నిర్మాణం కావిద్దాం, తద్వారా సముద్రాన్ని దాటవచ్చును."

757 అతి ఉతంగ గిరి పాదప లీలహిం లేహిం ఉఠాయి. 6.1.D1
758 ఆని దేహిం నల నీలహి రచహిం తే సేతు బనాయి. 6.1.D2

వానరులు-భల్లూకాలు, పెద్ద-పెద్ద పర్వతాలను, వృక్షాలను ఆడుతూ-పాడుతూ సమూలంగా తెచ్చి నలుడికి, నీలుడికి ఇవ్వడం మొదలు పెట్టారు. తద్వారా వాటి తో అందమైన వారధి నిర్మాణం మొదలు పెట్టారు.

759 దేఖి సేతు అతి సుందర రచనా. బిహసి కృపానిధి బోలే బచనా. 6.2.C2
760 కరిహవు ఇహుం సంభు థాపనా. మోరే హృదయ పరమ కలపనా. 6.2.C4

అందమైన వారధి నిర్మాణాన్ని చూచి కృపానిధి రాముడు నవ్వుతూ అన్నారు, "నేను ఇక్కడ శివుడిని స్థాపించాలని అనుకుంటున్నాను. నా హృదయంలో ఇదొక పెద్ద సంకల్పం ఉంది."

761 లింగ థాపి బిధివత కరి పూజా. సివ సమాన ప్రియ మోహి న దూజా. 6.2.C6
762 జే రామేస్వర దరసను కరిహహిం. తే తను తజి మమ లోక సిధరిహహిం. 6.3.C1

ప్రభు శివలింగాన్ని ప్రతిష్టించి, విధిగా పూజలను కావించి. తదుపరి ఇలా అన్నాడు, "నాకు శివుని కన్నాప్రియమైన వాడు లేడు, రామేశ్వరుడను దర్శించుకుని, దేహత్యాగము చేసిన వారు నా సన్నిధి కి చేరుతారు."

763 సేన సహిత ఉతరే రఘుబీరా. కహి న జాయి కపి జూథప భీరా. 6.5.C2
764 సునత శ్రవన బారిధి బంధానా. దస ముఖ బోలి ఉఠా అకులానా. 6.5.C10

సైన్యం సహాయము తో వారిది దాటిన రాముడు లంకా నగరాన్ని చేరుకున్నాడు. వానరుల సేనాపతుల దళమును వర్ణించుట అసాధ్యం. అక్కడ సముద్రం మీదుగా వారధి నిర్మాణ విషయం తెలిసిన రావణుడు ఆందోళన చెంది, ఒక్కసారిగా తన దశముఖాలతో ఇట్లనెను.

765 బాంధ్యో బననిధి నీరనిధి జలధి సింధు బారీస. 6.5.D1
766 సత్య తోయనిధి కంపతి ఉదధి పయోధి నదీస. 6.5.D2

“నిజముగానే వననిధి, జలధి, సింధు, వారీశుడు, తోయనిది, కంపతి, ఉదధి, పయోధి, నాదీశులను బంధించగలిగారా?”

767 మందోదరీం సున్యో ప్రభు ఆయో. కౌతుకహీం పాథోధి బంధాయో. 6.6.C2
768 తాసు బిరోధ న కీజిఅ నాథా. కాల కరమ జివ జాకేం హాథా. 6.6.C9

సముద్రుడిని బంధించి, వారధి కట్టి, దానిని దాటి వచ్చిన రాముని విషయం తెలిసిన మండోదరి రావణుడితో ఇలా అంది, ”ఓ నాథా! వారితో విరోధం వలదు, వారి చేతిలో కాలము, కర్మము, జీవము ఉన్నాయి.”

769 తాసు భజన కీజిఅ తహ భర్తా. జో కర్తా పాలక సంహర్తా. 6.7.C4
770 సును తై ప్రియా బృథా భయ మానా. జగ జోధా కో మోహి సమానా. 6.8.C2

“ఓ స్వామీ! మీరు అయినను భజించండి, అయిన సమస్త సృష్టిని రచించేవాడు, పాలించేవాడు, సంహరించేవాడు.” అందుకు రావణుడన్నాడు, ”ఓ ప్రియే ! విను, నువ్వు అనవసరముగా భయపడుతున్నావు, నావంటి యోధుడు ఈ ప్రపంచంలో ఎవరున్నారు చెప్పు?”

771 ఇహాం ప్రాత జాగే రఘురాయీ. పూఛా మత సబ సచివ బోలాయీ. 6.17.C1
772 మంత్ర కహవు నిజ మతి అనుసారా. దూత పఠాయిఅ బాలికుమారా. 6.17.C4

ఉదయాన్నే నిదుర లేచిన రఘునాథుడు, మంత్రులను పిలచి వారిని సలహా అడిగారు. జాంబవంతుడన్నాడు, ”నేను నా ఆలోచన మేరకు వాలి పుత్రుడైన అంగదుడునీ దూతగా రావణుడి వద్దకు పంపితే బాగుంటుంది.”

773 బాలితనయ బుధి బల గున ధామా. లంకా జాహు తాత మమ కామా. 6.17.C6
774 బంది చరన ఉర ధరి ప్రభుతాయీ. అంగద చలేవు సబహి సిరు నాయీ. 6.18.C1

రాముడు అంగదునితో ఇట్లనెను, ”ఓ బల, బుద్ధి, సుగుణాలకు నిధి అయినా వాలిపుత్రా! ఓ తండ్రీ! నువ్వు నా పని కొరకు లంకకు బయలుదేరు.” అంగదుడు శ్రీరాముని చరణాలకు నమస్కరించి, హృదయంలో ప్రభువును ధ్యానిస్తూ, అక్కడ ఉన్నవారందరికీ నమస్కరించి బయలుదేరాడు.

775 గయవు సభా దరబార తబ సుమిరి రామ పద కంజ. 6.18.D1
776 సింహ ఠవని ఇత ఉత చితవ ధీర బీర బల పుంజ. 6.18.D2
ప్రభు రాముని చరణ కమలములను స్మరిస్తూ అంగదుడు రావణుడి సభలోకి ప్రవేశించాడు. అక్కడికి చేరుకున్న ధీరుడు, వీరుడు, బలశాలియైన అంగదుడు, ఇటు-అటు చూసాడు.

777 కహ దసకంఠ కవన తైం బందర. మైం రఘుబీర దూత దసకంధర. 6.20.C1
778 అబ సుభ కహా సునహు తుమ్హ మోరా. సబ అపరాధ ఛమిహి ప్రభు తోరా. 6.20.C6
దశకంఠుడైన రావణుడు అన్నాడు, "ఓరీ వానరా! నువ్వు ఎవరు?" అంగదుడన్నాడు, "ఓ దశకంఠా! నేను రఘువీరుడైన శ్రీరామచంద్రుని దూతను. నువ్వు ఇప్పుడు ఈ మాటలను విను, నువ్వు వాటిని అమలుపరిచే నట్లయితే ప్రభువు నీ అపరాధమును క్షమించును."

779 దసన గహహు తృన కంఠ కుఠారీ. పరిజన సహిత సంగ నిజ నారీ. 6.20.C7
780 సాదర జనకసుతా కరి ఆగేం. ఏహి బిధి చలహు సకల భయ త్యాగేం. 6.20.C8
"నీ పంటిలో గడ్డిపూచ పెట్టుకుని, మెడలో గొడ్డలి ధరించి, నీ కుటుంబము, స్త్రీలతో కలసి, సీతను సగౌరవంగా ముందుకు నడిపిస్తూ, భయాలన్నీ తొలగించుకుని నాతో రా."

781 రే కపిపోత బోలు సంభారీ. మూఢ న జానేహి మోహి సురారీ. 6.21.C1
ఇది విన్నరావణుడన్నాడు, "ఓరీ వానర మూక! ఒళ్ళు జాగ్రత్త పెట్టుకుని మాట్లాడు, రే మూర్ఖుడా! దేవతల పరమ శత్రువైన నేను నీకు తెలియదా?"

782 పుని సకోప బోలేవు జుబరాజా. గాల బజావత తోహి న లాజా. 6.33.C3
783 రే త్రియ చోర కుమారగ గామీ. ఖల మల రాసి మందమతి కామీ. 6.33.C5
అంగదుడు కోపంతో అన్నాడు, "నిన్ను నీవే పొగుడుకుంటున్నావు సిగ్గు లేదూ! ఓరీ, స్త్రీని అపహరించేవాడా, చెడు మార్గాన్ని అనుసరించే వాడా, దుష్టుడా, మందబుద్ధి, కాముడా!"

784 సో నర క్యోం దసకంధ బాలి బధ్యో జేహిం ఏక సర. 6.33a.S1
785 బీసహుం లోచన అంధ ధిగ తవ జన్మ కుజాతి జడ. 6.33a.S2
"ఓరీ దశకంకంధా! వాలిని ఒకే బాణంతో సంహరించిన వాడు సామాన్యుడు ఎలా కాగలడు? ఓరీ కుజాతి, జడ బుద్ధి కలిగినవాడా! ఇరవై కళ్ళు ఉన్నానీవు అంధుడవు, నీ జన్మ వ్యర్థము."

786 సముఝి రామ ప్రతాప కపి కోపా. సభా మాఝు పన కరి పద రోపా. 6.34.C8

787 జౌం మమ చరన సకసి సఠ టారీ. ఫిరహిం రాము సీతా మైం హారీ. 6.34.C9

ప్రభు రాముని ప్రతాపమును స్మరిస్తూ అంగదుడు రావణుడి సభలో కోపం తో, దృఢమైన మనసు తో అన్నాడు, "ఓరీ మూర్ఖుడా! నువ్వు నా కాళ్ళు కదపగలిగితే, రాముడు వెనుదిరిగి వెళ్ళిపోతాడు, నేను సీతను ఓడిపోయాను అనుకుంటా."

788 ఝుపటహిం కరి బల బిపుల ఉపాయీ. పద న టరయి బైరహిం సిరు నాయీ. 6.34.C12
789 కపి బల దేఖి సకల హియ హారే. ఉఠా ఆపు కపి కేం పరచారే. 6.35.C1

రాక్షసులందరూ అంగదుని కాలు కదపడానికి ప్రయత్నం చేయసాగారు, కానీ అతని కాలు కదలలేదు, వారు తల దించుకుని తమ-తమ స్థానానికి వెళ్లిపోయారు. అంగదుని బలం చూచిన రాక్షసులు మనసు లో ఓటమి స్వీ కరించారు. అపుడు అంగదుని ఆహ్వానం పై రావణుడు రావటానికి సిద్ధపడ్డాడు.

790 గహత చరన కహ బాలికుమారా. మమ పద గహేం న తోర ఉబారా. 6.35.C2
791 గహసి న రామ చరన సఠ జాయీ. సునత ఫిరా మన అతి సకుచాయీ. 6.35.C3

అంగదుని కాలు పట్టుకొనటకు సిద్ధమవుతుండగా అంగదుడన్నాడు, "ఓరీ రావాణా! నా కాలు పట్టుకుంటే లాభము లేదు. ఓరీ మూర్ఖుడా! శ్రీరాముని కాళ్ళు పట్టుకో, అయిన నిన్ను ఉద్ధరిస్తాడు." ఈ మాటలు విన్న రావణుడు సిగ్గుతో, తల వంచి వెనుదిరిగాడు.

792 రిపు బల ధరషి హరషి కపి బాలితనయ బల పుంజ. 6.35a.D1
793 పులక సరీర నయన జల గహ రామ పద కంజ. 6.35a.D2

ఈ విధంగా శత్రువు బలాన్ని నాశనం చేసిన బలశాలీ అయినా అంగదుడు ప్రసన్నుడై రాముని వద్దకు చేరి పాదాలను నమస్కరించెను. అతని శరీరము పులకించింది, ఆనందభాష్పములు ఆగలేదు.

794 రిపు కే సమాచార జబ పాయే. రామ సచివ సబ నికట బోలాయే. 6.39.C1
795 లంకా బాంకే చారి దుఆరా. కేహి బిధి లాగిఅ కరహు బిచారా. 6.39.C2

అంగదునిచే శత్రువుల వార్త అందుకున్నరాముడు మంత్రులందరినీ సలహా కొరకు పిలిచాడు. రాముడు అన్నాడు, "లంకకు నాలుగు పెద్ద ద్వారాలు ఉన్నాయి, వాటిపై ఎలా దాడి చేయాలో ఆలోచించాలి."

796 కరి బిచార తిన్హ మంత్ర దృఢావా. చారి అనీ కపి కటకు బనావా. 6.39.C4

797 హరషిత రామ చరన సిర నావహిం. గహి గిరి సిఖర బీర సబ ధావహిం. 6.39.C7
అనేక విధములుగా విచారించి, బలంగా నిశ్చయించుకుని, సేనను నాలుగు భాగాలుగా విభజించాడు. వీరులందరూ ప్రభు రాముని చరణాలకు శిరస్సు వంచి నమస్కరిస్తూ ఉన్నారు, పర్వాతశిఖరములను తీసుకొని పరిగెత్తారు.

798 రామ ప్రతాప ప్రబల కపిజూథా. మర్దహిం నిసిచర సుభట బరూథా. 6.42.C1
799 నిజ దల బిచల సునీ తేహిం కానా. ఫేరి సుభట లంకేస రిసానా. 6.42.C6
ప్రభు రాముని ప్రతాపముతో బలశాలీ అయినా వానర మూక రాక్షసులందరినీ మట్టుబెట్టసాగేరు. అయోమయం స్థితిలో ఉన్న తన సైనికులను చూసిన రావణుడు, యుద్ధభూమికి నుండి పారిపోతున్న వీరులందరినీ కోపముతో తిరిగి యుద్ధానికి పంపించాడు.

800 నిసిచర అనీ దేఖి కపి ఫిరే. జహ తహ కటకటాయి భట భిరే. 6.46.C5
801 కోపి కపీన్హ్ దుర్ఘట గఢు ఘేరా. నగర కోలాహలు భయవు ఘనేరా. 6.49.C9
రాక్షసుల సేన రావటం చూసిన వానర సేన తిరిగి వారిపై దండెత్తింది. వారు కోపముతో అసాధ్యమైన కోటను చుట్టుముట్టారు, తద్వారా నగరమంతా అల్లకల్లోలం అయింది.

802 మేఘనాద సుని శ్రవన అస గఢు పుని ఛేంకా ఆయి. 6.49.D1
803 ఉతర్యో బీర దుర్గ తేం సన్ముఖ చల్యో బజాయి. 6.49.D2
తెల్లవారుఝామున కోటను చుట్టుముట్టిన వార్త విని మేఘనాథుడు యుద్ధభేరీ మ్రోగిస్తూ బయలుదేరాడు.

804 దస దస సర సబ మారేసి పరే భూమి కపి బీర. 6.50.D1
805 సింహనాద కరి గర్జా మేఘనాద బల ధీర. 6.50.D2
మేఘనాథుడు ఒకొక్కరికి పది-పది బాణాలను కొట్టసాగాడు, వాటి ధాటికి వానర వీరులందరూ భూమి మీదకు ఒరిగిపోయారు. బలవంతుడు, ధీరుడైన మేఘనాథుడు సింహము వలే గర్జించసాగాడు.

806 ఆయసు మాగి రామ పహిం అంగదాది కపి సాథ. 6.52.D1
807 లఛిమన చలే క్రుద్ధ హెూయి బాన సరాసన హాథ. 6.52.D2

అప్పుడు కోపముతో ఉన్నలక్ష్మణుడు ప్రభు రాముని ఆజ్ఞ తీసుకున్నాడు, అంగదుడు, ఇతర వీరుల తో కలిసి ధనుషబాణాలను చేత పట్టుకుని మేఘనాధునితో యుద్ధమునకు బయలుదేరాడు.

808 లఛిమన మేఘనాద ద్వౌ జోధా. భిర హిం పరసపర కరి అతి క్రోధా. 6.54.C2
809 బీరఘాతినీ ఛాడిసి సాంగీ. తేజ పుంజ లఛిమన ఉర లాగీ. 6.54.C7

లక్ష్మణుడు-మేఘనాథుడు ఇరువురు యుద్ధానికి పాలుపడ్డారు. ప్రాణాపాయ స్థితి లో ఉన్న మేఘనాథుడు తన 'వీరగాథిని' అనే శక్తిని ప్రయోగించాడు. ఆశక్తి వేగముగా లక్ష్మణుని హృదయములో చొచ్చుకుపోయింది. లక్ష్మణుడు మూర్ఛ చెందాడు.

810 బ్యాపక బ్రహ్మ అజిత భువనేస్వర. లఛిమన కహాం బూఝు కరునాకర. 6.55.C5
811 తబ లగి లై ఆయవు హనుమానా. అనుజ దేఖి ప్రభు అతి దుఖ మానా. 6.55.C6

సర్వ వ్యాపి అయినా బ్రహ్మ, అజేయుడు, ముల్లోకాలకు స్వామి అయినా కరుణానిధి రామచంద్రుడు ఇట్లడిగెను, "లక్ష్మణుడు ఏడి?" అప్పటికి హనుమంతుడు లక్ష్మణుని తీసుకువచ్చెను. తమ్ముడి మూర్ఛ తో ప్రభు రాముడు అత్యంత దుఃఖితుడై నాడు.

812 జామవంత కహ బైద సుషేనా. లంకాం రహయి కో పఠయీ లేనా. 6.55.C7
813 ధరి లఘు రూప గయవు హనుమంతా. ఆనేవు భవన సమేత తురంతా.6.55.C8

జాంబవంతుడు ఇట్లనెను, "లంకలో సుషేణుడు అనే వైద్యుడు ఉన్నాడు, అతనిని వెంట తీసుకుని రావాలి, అందుకు ఎవరిని పంపాలి?" అప్పుడు హనుమంతుడు సూక్ష్మరూపము దాల్చి లంకకు వెళ్లాడు. వైద్యుడు సుషేణుడుని తన ఇంటితోపాటు తీసుకొని వచ్చాడు.

814 రామ ఫ్దారబింద సిర నాయవు ఆయి సుషేన. 6.55.D1
815 కహా నామ గిరి ఔషధీ జాహు వనసుత లేన. 6.55.D2

వైద్యుడు సుషేణుడు రాముని పాదాలకు శిరస్సు వంచి ప్రణామాలు చేసాడు. అతను పర్వతం పేరు, ఔషధము పేరు తెలిపాడు, "ఓ పవనపుత్ర! నువ్వు ఔషధ మూలికలను తీసుకురా."

816 రామ చరన సరసిజ ఉర రాఖీ. చలా ప్రభంజన సుత బల భాషీ. 6.56.C1
817 దేఖా సైల న ఔషధ చీన్హా. సహసా కపి ఉపారి గిరి లీన్హా. 6.58.C7

ప్రభు రాముని హృదయమందు నిలిపి, పాదాలకు శిరస్సు వంచి నమస్కరించుకుని, అందరికీ హామీ ఇస్తూ అన్నాడు, "నేను ఔషధము తీసుకుని శీఘ్రముగా వచ్చెదను," అని పవనపుత్ర హనుమంతుడు బయలుదేరాడు. అక్కడికి చేరిన హనుమంతుడు పర్వాతాన్నిగుర్తు పట్టాడు కానీ ఔషధమును గుర్తించలేకపోయాడు. అందువల్ల హనుమంతుడు పర్వతమును సమూలంగా తీసుకుని తిరుగు ప్రయాణం ఆరంభించాడు.

818 ఉహాం రామ లఛిమనహిం నిహారీ. బోలే బచన మనుజ అనుసారీ. 6.61.C1
819 జౌం జనతేవు బన బంధు బిఛోహూ. పితా బచన మనతేవు నహిం ఓహూ. 6.61.C6
తమ్ముడు లక్ష్మణుని పరిస్థితి చూసిన రాముడు, సామాన్య మానవుని వలే దుఃఖితుడై విలపించాడు. "వనము లో తమ్ముడు దూరము అవుతాడు అని తెలిస్తే, తండ్రి మాటను మన్నించి వనముకు వచ్చి ఉండేవాడినే కాదు."

820 ప్రభు ప్రలాప సుని కాన బికల భయే బానర నికర. 6.61.S1
821 ఆయి గయవు హనుమాన జిమి కరునా మహ బీర రస. 6.61.S2
ప్రభు నిట్టూర్పు విన్న వానరులంతా కలవరము చెందారు. అదే సమయములో హనుమంతుడు రాక కరుణ రసము నందు వీర రసము తోడైనట్లు అనిపించింది.

822 తురత బైద తబ కీన్హ ఉపాయీ. ఉఠి బైఠే లఛిమన హరషాయీ. 6.62.C2
823 యహ బృత్తాంత దసానన సునేవూ. అతి బిషాద పుని పుని సిర ధునేవూ. 6.62.C5
వైద్యుడు సుశేణుడు వెంటనే ఉపచారము అరంభించాడు. లక్ష్మణుడు ప్రసన్నుడై మూర్ఛ నుంచి తేరుకున్నాడు. ఈ వార్త విన్న రావణుడు దుఃఖంతో తల బాదుకున్నాడు.

824 బ్యాకుల కుంభకరన పహిం ఆవా. బిబిధ జతన కరి తాహి జగావా. 6.62.C6
825 కుంభకరన దుర్మద రన రంగా. చలా దుర్గ తజి సేన న సంగా. 6.64.C2
దుఃఖముతో తన తమ్ముడైన కుంభకర్ణుని వద్ద కు వెళ్ళాడు. అనేకరకాలైన ఉపాయములతో అతడిని నిద్ర నుండి మేలుకొలపి తన దుఃఖాన్ని తెలిపాడు. యుద్ధము పట్ల ఉత్సాహముతో, మదంతో కూడి కుంభకర్ణుడు కోటను విడిచి సైన్యం లేకుండగానే యుద్ధానికి బయలుదేరాడు.

826 కుంభకరన కపి ఫౌజ బిడారీ. సుని ధాయీ రజనీచర ధారీ. 6.67.C7
827 దేఖి రామ బికల కటకాయీ. రిపు అనీక నానా బిధి ఆయీ. 6.67.C8

కుంభకర్ణుడు వానర సేనను చెల్లా చెదురు చేసాడు. ఇది విని రాక్షస సైన్యం కూడా దాడికి ఉత్సాహంతో ఉరికింది. శత్రువుల దాడులతో వానర సైన్యం అధైర్యం చెందుతున్నట్టు రాముడు గమనించాడు.

828 తబ ప్రభు కోఽపి తీవ్ర సర లీన్హా. ధర తే భిన్న తాసు సిర కీన్హా. 6.71.C4
829 బహు బిలాప దసకంధర కరయీ. బంధు సీస పుని పుని ఉర ధరయీ. 6.72.C4

కోపముతో తన బాణాలను తీసుకున్నాడు, కుంభకర్ణుని మొండెమును వేరు చేసాడు. రావణుడు విలపిస్తూ తమ్ముని శిరస్సును హృదయానికి హత్తుకున్నాడు.

830 మేఘనాద తేహి అవసర ఆయవు. కహి బహు కథా పితా సముఝాయవు. 6.72.C6
831 దేఖేహు కాలి మోరి మనుసాయీ. అబహిం బహుత కా కరౌం బడాయీ. 6.72.C7

ఆ సమయంలో మేఘనాథుడు అక్కడికి వచ్చాడు. తన తండ్రితో ఇట్లనెను, "రేపటిదినం నా పరాక్రమాన్ని చూడండి, ఇప్పుడు నా గొప్పతనము గూర్చి ఏమి చెప్పగలను?"

832 ఏహి బిధి జల్పత భయవు బిహానా. చహుం దుఆర లాగే కపి నానా. 6.72.C9

ఈ విధంగా తెల్లవారిపోయింది. లంక నలుదిక్కులా వానరసైన్యం చుట్టుముట్టింది.

833 మేఘనాద మాయామయ రథ చఢి గయవు అకాస. 6.72.D1
834 గర్జేవు అట్టహాస కరి భయి కపి కటకహి త్రాస. 6.72.D2

మేఘనాథుడు తన మాయారథం మీద బయలుదేరి ఆకాశంలో ఒక్కసారిగా అట్టహాసము తో గర్జించాడు. ఆ గర్జన విని వానరసైన్యం భీతి చెందింది.

835 తుమ్హ లఛిమన మారేహు రన ఓహీ. దేఖి సభయ సుర దుఖ అతి మోహీ. 6.75.C8
836 జౌం తేహి ఆజు బధేం బిను ఆవౌం. తౌ రఘుపతి సేవక న కహావౌం. 6.75.C13

అపుడు రఘునాథుడన్నాడు, "ఓ లక్ష్మణా! వెళ్ళు,, ఈ రోజు మేఘనాథుని యుద్ధంలో హతమార్చు, భీతి చెందిన దేవతలను చూసి నాకు మిక్కిలి దుఃఖముగా వున్నది." అపుడు లక్ష్మణుడు అన్నాడు, "ఓ ప్రభు! ఈ రోజు అతనిని హతమార్చుకుండా తిరిగి వచ్చినట్లయితే నేను మీ సేవకుడిని కాను."

837 సుమిరి కోసలాధీస ప్రతాపా. సర సంధాన కీన్హ కరి దాపా. 6.76.C15
838 ఛాడా బాన మాఝ ఉర లాగా. మరతీ బార కపటు సబ త్యాగా. 6.76.C16

కౌశలపతి రాముని ప్రతాపమును స్మరిస్తూ లక్ష్మణుడు వీరోచితముగా బాణాన్ని మేఘనాథుని మీద కు వదిలాడు, అది సూటిగా మేఘనాథుని హృదయాన్నిచొచ్చుకు పోయింది. చనిపోతూ తను తన కపటాలని వదిలేసాడు.

839 సుత బధ సునా దసానన జబహీం. మురుఛిత భయవు పరేవు మహి తబహీం. 6.77.C6
840 చలేవు నిసాచర కటకు అపారా. చతురంగినీ అనీ బహు ధారా. 6.79.C1

కుమారుని మృత్యువార్త విన్నరావణుడు మూర్ఛపోయాడు. తదుపరి తన చతురంగ సైన్యంతో యుద్ధానికి బయలుదేరాడు.

841 ఇత ఉత ఝపటి దపటి కపి జోధా. మర్దై లాగ భయవు అతి క్రోధా. 6.82.C5
842 పాహి పాహి రఘుబీర గోసాయీ. యహ ఖల ఖాయి కాల కీ నాయీ. 6.82.C7

అత్యంత కోపముతో వానర సేన పైకీ దూసుకుపోయాడు, భయభ్రాంతులకు లోనైనా వానర-భల్లూకాలు ప్రభు రాముని చెంతకు చేరి విన్నవించుకున్నారు, "ఓ ప్రభు! రక్షించండి, రక్షించండి, ఈ దుష్టుడు మమ్మలను కాలం వలే భక్షిస్తున్నాడు."

843 బహురి రామ సబ తన చితయి బోలే బచన గంభీర. 6.89.D1
844 ద్వందజుద్ధ దేఖహు సకల శ్రమిత భయే అతి బీర. 6.89.D2

అందరి వైపు చూసి రాముడు గంభీరంగా అన్నాడు, "ఓ వీరులారా! మీరందరూ బాగా అలిసి పోయారు, ఇపుడు న మరియు రావణుని మధ్య ద్వంద్వ యుద్ధాన్ని చూడండి."

845 దస దస బాన భాల దస మారే. నిసరి గయే చలే రుధిర పనారే. 6.92.C8
846 తీస తీర రఘుబీర పబారే. భుజన్హి సమేత సీస మహి పారే. 6.92.C10

రాముడు రావణుని పది తలలను గురి చేసి పది బాణాలను వదిలాడు, అవి తగిలి పది తలల నుండి రక్తం ప్రవహించింది. తదుపరి రాముడు ముప్పై బాణాలను విడిచి రావణుడి పది తలలు, ఇరువది భుజములను ఖండించి భూమి మీద పడేసాడు.

847 కాటత బఢహిం సీస సముదాయీ. జిమి ప్రతి లాభ లోభ అధికాయీ. 6.102.C1
848 మరయి న రిపు శ్రమ భయవు బిసేషా. రామ బిభీషన తన తబ దేఖా. 6.102.C2

పిసినారికి లోభత్వమును ఏ విధంగా వృద్ధి చెందుతాయో అదే విధంగా రావణుని శరీరం శిరస్సులు మరలా అతనికి శరీరాన్ని చేర సాగేయి. ఎంత ప్రయత్నించినా రావణుని మీద ప్రభావం చూపక పోవటంతో రాముడు విభీషణుడి వైపు చూసాడు.

849 ఉమా కాల మర జాకీం ఈఛా. సో ప్రభు జన కర ప్రీతి పరీఛా. 6.102.C3
850 నాభికుండ పియూష బస యాకేం. నాథ జిఅత రావను బల తాకేం. 6.102.C5
మహేశ్వరుడు ఇట్లలెను, "ఓ పార్వతీ! ఎవరి సంకల్పం తో మృత్యువు కూడా నశిస్తుందో అతను తన సేవకుడైన విభీషణుడి పరీక్ష చేస్తూ ఉన్నారు." విభీషణుడన్నాడు, "ఓ నాథా! రావణుడి నాభిలో అమృత బండారం ఉంది, అతని జీవిత రహస్యం కూడా ఇదే."

851 ఖైచి సరాసన శ్రవన లగి ఛాడే సర ఏకతీస. 6.102.D1
852 రఘునాయక సాయక చలే మానహుం కాల ఫనీస. 6.102.D2
అపుడు తన ధనస్సును తన చెవుల వరకు లాగుతూ రాముడు ఇరవై ఒకటి బాణాలను వరుసగా వదిలాడు. అతని బాణాలు కాలసర్పముల వలే దూసుకొని వెళ్లాయి.

853 సాయక ఏక నాభి సర సోషా. అపర లగే భుజ సిర కరి రోషా. 6.103.C1
854 ధరని ధసయి ధర ధావ ప్రచండా. తబ సర హతి ప్రభు కృత దుయి ఖండా. 6.103.C3
ఒక బాణం అతని నాభిలోని అమృతకుండాన్ని చీల్చివేసింది. మిగిలిన బాణాలు అతని శిరస్సులు, భుజములకు తగిలాయి. తన మొండెము అతి వేగముతో భూమి పైన దొల్లింది, దానితో భూమి చొచ్చుకుపోయింది. అప్పుడు ప్రభు తన మొండెమును రెండు ముక్కలు గా చీల్చివేసారు.

855 గర్జేవు మరత ఘోర రవ భారీ. కహుం రాము రన హతౌం పచారీ. 6.103.C4
మరణిస్తూన్న రావణుడు గర్జిస్తూ ఇలా అన్నాడు, "రాముడు ఎక్కడ ఉన్నాడు? నేను అతడిని వధించి తీరేదను."

856 తాసు తేజ సమాన ప్రభు ఆనన. హరషే దేఖి సంభు చతురానన. 6.103.C9
857 బరషహి సుమన దేవ ముని బృందా. జయ కృపాల జయ జయతి ముకుందా. 6.103.C11
మరణిస్తూ అతని దివ్య తేజము రాముని ముఖాన్ని గ్రహించింది. ఇది చూసిన బ్రహ్మ-మహేశ్వరులు ఆనందం పొందేరు. దేవతలు, ఋషి-మునులందరూ పూలవర్షం కురుపించారు. వారన్నారు, "ఓ కృపాలు! మీకు జయం కలుగు కాక, హే ముకుందా! మీకు జయం కలుగుకాక."

858 కృపాదృష్టి కరి ప్రభు అభయ కియే సుర బృంద. 6.103.D1
859 భాలు కీస సబ హరషే జయ సుఖ ధామ ముకంద. 6.103.D2

ప్రభు రాముడు తాన కృపాదృష్టి తో దేవతలను నిర్భయం చేసారు. వానరులు-భల్లూకాలు, సుఖానికి, సంతోషానికి ధాముడైన ముకుంద రామునికి జయజయకారాలు చేసారు.

860 సబ మిలి జాహు బిభీషన సాథా. సారేహు తిలక కహేవు రఘునాథా. 6.106.C3
861 సాదర సింహాసన బైఠారీ. తిలక సారి అస్తుతి అనుసారీ. 6.106.C6

రఘుకుల ధాముడు అన్నాడు, "మీరందరూ విభీషణుని తో వెళ్లి అతడికి రాజతిలకం దిద్దండి." అందరూ విభీషణుడిని లంకా సింహాసనము పై కూర్చుండబెట్టి అతడి నుదుటిన తిలకం దిద్ది ప్రశంసించారు.

862 పుని ప్రభు బోలి లియవు హనుమానా. లంకా జాహు కహేవు భగవానా. 6.107.C1
863 సమాచార జానకిహి సునావహు. తాసు కుసల లై తుమ్హ చలి ఆవహు. 6.107.C2

పిమ్మట ప్రభువు హనుమంతుని పిలిచి అన్నారు, "లంకకు వెళ్లి సీతకు ఈ సమాచారాన్ని తెలుపుము మరియు ఆమె కుశల సమాచారాన్ని తీసుకొని రమ్ము."

864 సబ బిధి కుసల కోసలాధీసా. మాతు సమర జీత్యో దససీసా. 6.107.C7

సీత వద్దకు వెళ్లి హనుమంతుడిట్లలెను, "ఓ మాతా! కొసలపతి రాముడు క్షేమముగా ఉన్నారు, అతను యుద్ధములో దశస్కందుడు రావణుడిని జయించారు."

865 సును సుత సదగున సకల తవ హృదయ బసహుం హనుమంత. 6.107.D1
866 సానుకూల కోసలపతి రహహుం సమేత అనంత. 6.107.D2

సీత, "ఓ పుత్రా! విను, నీలో అన్ని సద్గుణాలు ఇమిడి ఉండాలి, లక్ష్మణ సమేతముగా కోసలపతి ప్రభు దయ నీ మీద సర్వదా కలిగి ఉండాలి," అని అంది.

867 అబ సోయి జతన కరహు తుమ్హ తాతా. దేఖౌం నయన స్యామ మృదు గాతా. 6.108.C1
868 తబ హనుమాన రామ పహిం జాయీ. జనకసుతా కై కుసల సునాయీ. 6.108.C2

"ఓ తండ్రీ! నువ్వు ఇపుడు కోమలమైన శ్యామ శరీరం కలవాడైన రాముని దర్శనం చేసుకోగలిగే ఉపాయం సూచించు." అపుడు రాముని చెంతకు వెళ్లి హనుమంతుడు సీత క్షేమ సమాచారం అందించాడు.

869 సుని సందేసు భానుకులభూషన. బోలి లియే జుబరాజ బిభీషన. 6.108.C3
870 మారుతసుత కే సంగ సిధావహు. సాదర జనకసుతహి లై ఆవహు. 6.108.C4

సమాచారం అందిన సూర్యవంశపు భూషణుడు రాముడు యువరాజు అంగదుడిని, విభీషణుడిని పిలిపించి అన్నాడు, "నీవు పవనపుత్ర హనుమంతుని తో పాటు వెళ్లి సీతను సగౌరవంగా తీసుకురండి."

871 సీతా ప్రథమ అనల మహుం రాఖీ. ప్రగట కీన్హి చహ అంతర సాఖీ. 6.108.C14

సీత వచ్చిన పిమ్మట ఆమెను తన నిజ స్వారూపము దాల్చటానికి అగ్ని ప్రవేశము చేయమని అన్నాడు.

872 జౌం మన బచ క్రమ మమ ఉర మాహీం. తజి రఘుబీర ఆన గతి నాహీం. 6.109.C7
873 తౌ కృసాను సబ కై గతి జానా. మో కహుం హెూవు శ్రీఖండ సమానా. 6.109.C8

అందుకు సీత, "మనసా, వాచా, కర్మణా నా హృదయములో శ్రీరాముని తప్ప నా మాది లో వేరేవరి ఆలోచన లేదు, అగ్నిదేవుడకి అందరి మనస్తత్వము తెలుసు, నాకై వారి జ్వాలలు చందనము వలే శీతలముగా అగు గాకా," అని అంది.

874 ధరి రూప పావక పాని గహి శ్రీ సత్య శ్రుతి జగ బిదిత జో. 6.109.X13
875 జిమి ఛీరసాగర ఇందిరా రామహి సమర్పీ ఆని సో. 6.109.X14

అప్పుడు అగ్నిదేవుడు మానవ రూపము ధరించి, క్షీరసాగరమధనం లో విష్ణువుకు లక్ష్మి దేవిని అప్పగించినట్లు, వేదాలను, ప్రపంచము లో ప్రసిద్ధ కాంచిన సీతా దేవీని రాముని కి అప్పగించారు.

876 సో రామ బామ బిభాగ రాజతి రుచిర అతి సోభా భలీ. 6.109.X15
877 నవ నీల నీరజ నికట మానహుం కనక పంకజ కీ కలీ. 6.109.X16

సీత శ్రీరామునికి ఎడమ ప్రక్కన కూర్చొని ఉండగా, నీల కమలము పక్క స్వర్ణ కమలం జతపరిచినట్లు అగుపించింది.

878 జనకసుతా సమేత ప్రభు సోభా అమిత అపార. 6.109b.D1
879 దేఖి భాలు కపి హరషే జయ రఘుపతి సుఖ సార. 6.109b.D2

సీతా సమేతముగా రాముని శోభను తిలకించిన వానర-భల్లూకాలు హర్షించారు. ఆనందానందుడు రఘునాథుడు కి జయజయకారులు పలికారు.

880 అనుజ జానకీ సహిత ప్రభు కుసల కోసలాధీస. 6.112.D1
881 సోభా దేఖి హరషి మన అస్తుతి కర సుర ఈస. 6.112.D2

అనుజుడైన లక్ష్మణుని, సీతతో కలిసి అమిత శోభతో విరాజిల్లుతున్నరామచంద్రుని చూసి దేవరాజు ఇంద్రుడు మనసు లోనే ప్రసన్నుడై అతనిని స్తుతించాడు.

882 అబ కరి కృపా బిలోకి మోహి ఆయసు దేహు కృపాల. 6.113.D1
883 కాహ కరౌం సుని ప్రియ బచన బోలే దీనదయాల. 6.113.D2

ఆయన అన్నాడు, " ఓ కృపాలు! నన్ను ఆగ్యాపించండి, నేను మీకు ఏ విధముగా సహాయపడగలను?" ఇంద్రుని మధురమైన మాటలు విని దీనబంధు ప్రభు అన్నాడు,

884 సును సురపతి కపి భాలు హమారే. పరే భూమి నిసచరన్హి జే మారే. 6.114.C1
885 మమ హిత లాగి తజే ఇన్హ ప్రానా. సకల జిఆవు సురేస సుజానా. 6.114.C2

"ఓ దేవరాజు ఇంద్రా! వినండి, రాక్షసులచే మరణించిన వానర-భల్లూకాలు భూమి పైన పడి ఉన్నారు. వారు నా హితము కొరి సహాయము చేశారు, ప్రాణాలు పోగొట్టుకున్నారు, ఓ ఇంద్రా! వారికి పునర్జీవితం ప్రసా దించండి."

886 ప్రభు సక త్రిభుఅన మారి జిఆయీ. కేవల సక్రహి దీన్హి బడాయీ. 6.114.C4
887 సుధా బరషి కపి భాలు జిఆయే. హరషి ఉఠే సబ ప్రభు పహిం ఆయే. 6.114.C5

ముల్లోకాలను హతమార్చి పునర్జీవితం ప్రసాదించగల స్తోమత ఉన్న రాముడు ఇంద్రునికి అవకాశాన్ని ఇచ్చాడు. ఇంద్రుడు అమృతాన్ని వర్షించి వానర-భల్లూ భల్లూకాలకు పునర్జీవితం ప్రసాదించాడు. వారందరు పునర్జీవితం పొంది హర్షించి, ప్రభు చెంతకు చేరారు.

888 రామ సరిస కో దీన హితకారీ. కీన్హే ముకుత నిసాచర ఝారీ. 6.114.C9
889 ఖల మల ధామ కామ రత రావన. గతి పాయీ జో మునిబర పావ న. 6.114.C10

రాముని వలె దీనుల మంచి కోరేవారు ఇంకెవరున్నారు వారు రాక్షసులకు కూడా ముక్తిని ప్రసాదించారు. దుష్టుడు, పాపి, కాముకుడు అయినా రావణుడికి సద్గతి ప్రసాదించారు, అది ఋషి-మునులకు కూడా పొందలేరు.

890 సుమన బరషి సబ సుర చలే చఢి చఢి రుచిర బిమాన. 6.114a.D1
891 దేఖి సుఅవసరు ప్రభు పహిం ఆయవు సంభు సుజాన. 6.114a.D2

పూలవర్షాన్ని కురిపిస్తూ దేవతలందరూ తమ-తమ విమానాలలో తిరిగి వెళ్లారు. మంచి సమయము చూచి, పరమ శివుడు రాముని సమీపించేరు.

892 పరమ ప్రీతి కర జోరి జుగ నలిన నయన భరి బారి. 6.114b.D1
893 పులకిత తన గదగద గిరాం బినయ కరత త్రిపురారి. 6.114b.D2

అత్యంత ప్రేమతో రెండు చేతులూ జోడించి, తన అశ్రు పూరితమైన నేత్రాలతో పులకించిన శివుడు, గదగద కంఠం తో విన్నవించుకున్నారు.

894 కరి బినతీ జబ సంభు సిధాయే. తబ ప్రభు నికట బిభీషను ఆయే. 6.116.C1
895 దీన మలీన హీన మతి జాతీ. మో పర కృపా కీన్హి బహు భాంతీ. 6.116.C4

శివుడు స్తుతించి తిరిగి పయనించేక, విభీషణుడు ప్రభువు వద్దకు వచ్చి ఇలా అన్నాడు, "ఓ ప్రభు! మీరు నావంటి దీనుడికి, పాపికి, తక్కు జాతి వాడినైనను దయ చూపించావు."

896 సునత బచన మృదు దీనదయాలా. సజల భయే ద్వౌ నయన బిసాలా. 6.116.C8

విభీషణుడి కోమలమైన మాటలు విని దీనుల మీద దయ చూపి రాముని విశాల నేత్రాలు అశ్రు పూరితమైయ్యాయి.

897 బహురి బిభీషన భవన సిధాయో. మని గన బసన బిమాన భరాయో. 6.117.C3
898 చఢి బిమాన సును సఖా బిభీషన. గగన జాయి బరషహు పట భూషన. 6.117.C5

పిమ్మట విభీషణుడు తన భవనములోకి వెళ్ళి, మణులతో, వస్త్రములతో నిండిన పుష్పక విమానమును తెప్పించాడు. రాముడన్నడు, "ఓ మిత్రమా! విమానాన్ని ఆకాశములోకి తీసుకుపోయి ఈ వస్త్రాల, నగలు వర్షం కురిపించు."

899 భాలు కపిన్హ పట భూషన పాయే. పహిరి పహిరి రఘుపతి పహిం ఆయే. 6.118.C1

వానరులు, భల్లూకాలు పొందిన వస్త్రాలు, నగలను ధరించి రఘునాథుని వద్దకు వచ్చారు.

900 తుమ్హరేం బల మైం రావను మార్యో. తిలక బిభీషన కహ పుని సార యో. 6.118.C4
901 నిజ నిజ గృహ అబ తుమ్హ సబ జాహూ. సుమిరేహు మోహి డరపహు జని కాహూ. 6.118.C5

ప్రభు అన్నారు, "నేను మీ సహాయముతో రావణుడిని హతమార్చాను, విభీషణుడికి రాజతిలకం దిద్ధగలిగాను. ఇక మీరందరూ మీ-మీ గృహాలకు తిరిగి వెళ్ళండి. నన్ను స్మరిస్తూ ఉండండి, చింతించకుండా జీవించండి."

902 ప్రభు ప్రేరిత కపి భాలు సబ రామ రూప ఉర రాఖి. 6.118a.D1
903 హరష బిషాద సహిత చలే బినయ బిబిధ బిధి భాషి. 6.118a.D2

ప్రభు రాముని ఆజ్ఞ మేరకు వానరులు-భల్లూకాలు రాముని స్వరూపమును పదులుపర్చుకుని, రామునితో అనేక రకాలుగా వినతి చేస్తూ హర్షము, శోకముతో కూడి తమ-తమ గృహాలకు మరలి వెళ్లారు.

904 కపిపతి నీల రీఛపతి అంగద నల హనుమాన. 6.118b.D1
905 సహిత బిభీషన అపర జే జూథప కపి బలవాన. 6.118b.D2
906 కహి న సకహిం కఛు ప్రేమ బస భరి భరి లోచన బారి. 6.118c.D1
907 సన్ముఖ చితవహిం రామ తన నయన నిమేష నివారి. 6.118c.D2

వానరరాజు సుగ్రీవుడు, నీలుడు, జాంబవంతుడు, అంగదుడు, నలుడు, హనుమంతుడు, విభీషణుడు, బలశాలీ అయినా వానర సేనాపతుల ప్రేమ తో ఏమి మాట్లాడలేక పోయారు. వారు అశ్రు పూరితమైన నేత్రాలతో రామచంద్రుడిని కను రెప్ప వాల్చకుండా చూస్తూ ఉండిపోయారు.

908 అతిసయ ప్రీతి దేఖి రఘురాయీ. లిన్హే సకల బిమాన చఢాయీ. 6.119.C1
909 సింహాసన అతి ఉచ్చ మనోహర. శ్రీ సమేత ప్రభు బైఠై తాపర. 6.119.C4

వారి అతిశయ ప్రేమకు పులకించిన రఘునాథుడు వారిని పుష్పక విమానంలో కూర్చొబెట్టుకున్నారు. విమానంలో ఒక ఎత్తైన సింహాసనం ఉంది, దానిపైన సీతా సమేతముగా రాముడు ఆసీనుడైనాడు.

910 రుచిర బిమాను చలేవు అతి ఆతుర. కీన్హీ సుమన బృష్టి హరషే సుర. 6.119.C6
911 కహ రఘుబీర దేఖు రన సీతా. లఛిమన ఇహుం హత్యో ఇంద్రజీతా. 6.119.C9

అందమైన విమానము వేగముగా ప్రయాణిస్తోంది. అది చూసి దేవతలందరూ అత్యంత సంతోషముగా పూలవర్షాన్ని కురిపించారు. రాముడన్నాడు, "హే సీతా! క్రింద రణరంగం చూడు, లక్ష్మణుడు మేఘనాధుడిని ఇక్కడే సంహరించాడు."

912 హనూమాన అంగద కే మారే. రన మహి పరే నిసాచర భారే. 6.119.C10
913 కుంభకరన రావన ద్వౌ భాయీ. ఇహాం హతే సుర ముని దుఖదాయీ. 6.119.C11

"హనుమంతుడు, అంగదుడు హతమార్చిన పెద్ద-పెద్ద రాక్షసులు ఇక్కడే పడి ఉన్నారు, దేవతలకు, మునులకు దుఃఖాన్ని కలిగించిన రావణ-కుంభకర్ణులను ఇక్కడే మరణించారు."

914 ఇహాం సేతు బాంధ్యో అరు థాపేవు సివ సుఖ ధామ. 6.119a.D1
915 సీతా సహిత కృపానిధి సంభుహి కీన్హ ప్రనామ. 6.119a.D2

"ఇక్కడ సముద్రం మీద వారధి కట్టబడింది. సుఖాలకు పుట్టినిల్లు శివును ప్రతిష్ఠించాము," అని చెప్పి సీతా సమేతముగా రాముడు శివునిని నమస్కరించారు.

916 తురత బిమాన తహాం చలి ఆవా. దండక బన జహ పరమ సుహావా. 6.120.C1
917 సకల రిషిన్హ సన పాయి అసీసా. చిత్రకూట్ ఆయే జగదీసా. 6.120.C3

అత్యంత అందమైన దండాకారణ్యం వైపు విమానము త్వరిత గతిన చేరింది. ఋషులు-మునులందరి ఆశీర్వాదాలు తీసుకొని ప్రభు రాముడు చిత్రకూటకు చేరుకున్నాడు.

918 తీరథపతి పుని దేఖు ప్రయాగా. నిరఖత జన్మ కోటి అఘ భాగా. 6.120.C7
919 పుని దేఖు అవధపురీ అతి పావని. త్రిబిధ తాప భవ రోగ నసావని. 6.120.C9

తదుపరి సీతకు ప్రయాగరాజు నీ చూపించారు. దీనిని దర్శించుకున్నవారు కోటి జన్మల పాపము నుండి ముక్తి పొందుతారు. తదుపరి అత్యంత పవిత్ర మైన, మూడు తాపములను, భవరోగాలను హరించే అయోధ్యానగరాన్ని దర్శించుకున్నారు.

920 ప్రభు హనుమంతహి కహా బుఝాయీ. ధరి బటు రూప అవధపుర జాయీ. 6.121.C1
921 భరతహి కుసల హమారి సునాఏహు. సమాచార లై తుమ్హ చలి ఆఏహు. 6.121.C2

ప్రభు హనుమంతుని తో ఇట్లనెను, "నువ్వు బ్రహ్మచారిగా అయోధ్య నగరానికి వెళ్ళు. భరతునికి మా కుశల సమాచారాన్ని అందించి, వారి సమాచారాన్ని తీసుకుని రా."

922 సమర బిజయ రఘుబీర కే చరిత జే సునహిం సుజాన. 6.121a.D1
923 బిజయ బిబేక బిభూతి నిత తిన్హహి దేహిం భగవాన. 6.121a.D2

బుద్ధిమంతులైన ప్రజలు యుద్ధములో శ్రీరాముని విజయ్ చరిత్రను వింటారో, వారు విజయం, వివేకం, ఐశ్వర్యం పొందుతారు.

ఉత్తర కాండ

924 రహా ఏక దిన అవధి కర అతి ఆరత పుర లోగ. 7.0a.D1
925 జహా తహా సోచహిం నారి నర కృస తన రామ బియోగ. 7.0a.D2

రాముని వనవాసం నుండి తిరిగి రావటానికి కేవలం ఒక దినం శేషముంది. ఆ రోజు కోసం అయోధ్యావాసులందరూ వేచి ఉన్నారు. ప్రభువు వియోగం లో బలహీనులైన స్త్రీ-పురుషులు ఆలోచనలో మునిగి తేలుతూ ఉన్నారు.

926 రామ బిరహ సాగర మహం భరత మగన మన హోత. 7.1a.D1
927 బిప్ర రూప ధరి పవన సుత ఆయి గయవు జను పోత. 7.1a.D2

రాముని విరహ-సముద్రం లో భరతుడు మునిగి తేలుతున్నాడు. అదే సమయం లో నీట మునిగేవానికి ఓడ తోడు అయినట్టు, పవనపుత్ర హనుమాన్ ఒక బ్రాహ్మణుడి వలే అక్కడికి వచ్చాడు.

928 దేఖత హనూమాన అతి హరషేవు. పులక గాత లోచన జల బరషేవు. 7.2.C1
929 రఘుకుల తిలక సుజన సుఖదాతా. ఆయవు కుసల దేవ ముని త్రాతా. 7.2.C4

భరతుణ్ణి చూసి హనుమంతుడు అత్యంత సంతుష్టుడైనాడు. అతని శరీరము పులకించి పోయింది. అశ్రుధారలు ప్రవహించసాగాయి, ఆయన ఇట్లనెను, "సజ్జనులకు సుఖాలను ఇచ్చే, దేవతలను, మునులను రక్షించునట్టి ప్రభు రాముడు సకుశలముగా వెను దిరిగి వచ్చుచున్నారు."

930 హరషి భరత కోసలపుర ఆయే. సమాచార సబ గురహి సునాయే. 7.3.C1

భరతుడు ప్రసన్నుడై అయోధ్యాపురిలోనికి వచ్చాడు. అతను తన గురువుకు ఈ సమాచారాన్ని తెలిపాడు.

931 సునత సకల జననీం ఉఠి ధాయీ. కహి ప్రభు కుసల భరత సముఝాయీ. 7.3.C3
932 సమాచార పురబాసింహ పాయే. నర అరు నారి హరషి సబ ధాయే. 7.3.C4

ఈ వార్త విన్న తల్లులందరూ పరిగెత్తుకుని వచ్చారు. భరతుడు ప్రభువు కుశల సమాచారాన్ని అందరికి తెలిపాడు. నగరవాసులందరికీ ఈ వార్త తెలిసిన వెంటనే స్త్రీ-పురుషులందరూ పరుగులు తీసారు.

933 ఆవత దేఖి లోగ సబ కృపాసింధు భగవాన. 7.4a.D1
934 నగర నికట ప్రభు ప్రేరేవు ఉతరేవు భూమి బిమాన. 7.4a.D2

ప్రజలందరి రాక చూచిన కృపా సింధు రాముడు, పుష్పకవిమానాన్ని నగర సరిహద్దులోని భూమిపైనా దించారు.

935 ఆయే భరత సంగ సబ లోగా. కృస తన శ్రీరఘుబీర బియోగా. 7.5.C1
936 బామదేవ బసిష్ఠ మునినాయక. దేఖే ప్రభు మహి ధరి ధను సాయక. 7.5.C2

భరతుని వెంట వచ్చిన ప్రజలందరు బలహీనులు అయ్యారు. వామదేవుడు, వశిష్ఠ లాంటి ఋషు-మునులను చూసిన ప్రభు తన ధనస్సు-బాణాలను భూమి పై పెట్టాడు.

937 ధాయి ధరే గుర చరన సరోరుహ. అనుజ సహిత అతి పులక తనోరుహ. 7.5.C3
938 సకల ద్విజన్హ మిలి నాయవు మాథా. ధర్మ ధురంధర రఘుకులనాథా. 7.5.C5

పులకితుడై అనుజుడు లక్ష్మణుని తో కలిసి పరుగులు తీసి గురువుల చరణకమలములను పట్టుకున్నాడు. రఘుకులమునకు స్వామి, ధర్మమునకు ప్రతీక అయిన రామచంద్రుడు, బ్రాహ్మణులందరికీ శిరస్సు వంచి నమస్కరించాడు.

939 గహే భరత పుని ప్రభు పద పంకజ. నమత జిన్హహి సుర ముని సంకర అజ. 7.5.C6
940 పరే భూమి నహిం ఉఠత ఉఠాయే. బర కరి కృపాసింధు ఉర లాయే. 7.5.C7

ఎవరి చరణకమలములను సమస్త దేవతలు, మునులు, బ్రహ్మ, సేవలు అందజేస్తారో, అట్టి ప్రభువు యొక్క చరణ కమలములను భరతుడు పట్టుకున్నాడు. భరతుడు భూమి పై వొరిగిపోయాడు, లేపినప్పటికీ, లేవలేదు. కృపాసింధు రాముడు భరతుణ్ణి బలవంతంగా లేపి తన హృదయానికి హత్తుకున్నారు.

941 పుని ప్రభు హరషి సత్రుహన భేంటే హృదయ లగాయి. 7.5.D1
942 లఛిమన భరత మిలే తబ పరమ ప్రేమ దోవు భాయి. 7.5.D2

తదుపరి ప్రభువు శత్రుఘ్నుడను హృదయానికి హత్తుకున్నారు. భరతుడు-లక్ష్మణుడు ఒకరితో ఒకరు ప్రేమతో కలుసుకున్నారు.

943 అమిత రూప ప్రగటే తేహి కాలా. జథాజోగ మిలే సబహి కృపాలా. 7.6.C5
944 కృపాదృష్టి రఘుబీర బిలోకీ. కియే సకల నర నారి బిసోకీ. 7.6.C6

ఆ సమయంలో కృపానిధీ రాముడు అనేక రూపాలు దాల్చేరు, అందరితో ఒకేసారి కలిశారు. రాముడు స్త్రీ-పురుషులందరినీ కృపా దృష్టి తో చూసి వారిని శోక ముక్తులుగా చేసాడు.

945 పుని రఘుపతి సబ సఖా బోలాయే. ముని పద లాగహు సకల సిఖాయే. 7.8.C5
946 గుర బసిష్ట కులపూజ్య హమారే. ఇన్హ కీ కృపాం దనుజ రన మారే. 7.8.C6
పిమ్మట అతను తన మిత్రులందరినీ పిలిచి మునుల పాదాలకు నమస్కరించమని చెప్పాడు. "గురు వశిష్ఠుడు మన కుల గురువు, పూజ్యుడు, వీరి కృపా దృష్టి వల్లనే మేము యుద్ధభూమియందు రాక్షసులను సంహారం చేయగలిగాము."

947 యే సబ సఖా సునహు ముని మేరే. భయే సమర సాగర కహ బేరే. 7.8.C7
పిమ్మట రాముడు గురువు తో అన్నాడు, "ఓ ముని! వినండి, వీరందరూ నా మిత్రులు, యుద్ధమనే సాగరమందు నాకు వీరు ఓడలవలె ఆదుకున్నారు."

948 ప్రభు జానీ కైకేయీ లజానీ. ప్రథమ తాసు గృహ గయే భవానీ. 7.10.C1
949 తాహి ప్రబోధి బహుత సుఖ దీన్హా. పుని నిజ భవన గవన హరి కీన్హా. 7.10.C2
శివుడు ఇట్లనెను, "ఓ పార్వతి! కైకేయి తానూ చేసిన నిర్వాకానికి చాలా సిగ్గు పడుతోందని తెలిసిన ప్రభువు మొదట ఆమె భవనములోకి వెళ్ళాడు. ఆమెను ఓదార్చి సంతోషాన్ని కలిగించారు. తరువాత తన భవనములోకి వెళ్ళాడు."

950 గుర బసిష్ట ద్విజ లియే బులాయీ. ఆజు సుఘరీ సుదిన సముదాయీ. 7.10.C4
గురు వశిష్ఠుడు బ్రాహ్మణులను పిలిచి ఇట్లనెను, "ఈ రోజు శుభ గడియలే, సుదినము, అన్ని శుభములకు యోగ్యమైనది."

951 సును ఖగేస తేహి అవసర బ్రహ్మా సివ ముని బృంద. 7.11c.D1
952 చఢి బిమాన ఆయే సబ సుర దేఖన సుఖకంద. 7.11c.D2
కాకభుశుండి అన్నాడు, "ఓ పక్షిరాజ గరుడా! ఆ సమయములో బ్రహ్మ, శివుడు, ఋషి-మునులు సమూహంగా, దేవతలందరూ విమానాల్లో రామచంద్రుని దర్శనం కొరకు వేంచేశారు."

953 ప్రభు బిలోకి ముని మన అనురాగా. తురత దిబ్య సింఘాసన మాగా. 7.12.C1
954 రబి సమ తేజ సో బరని న జాయీ. బైఠే రామ ద్విజన్హ సిరు నాయీ. 7.12.C2

గురు రాముని పిలిపించారు, అతడిని చూసిన వెంటనే ప్రేమ పొంగినది. ఆయన వెంటనే సూర్యకాంతి వలే ధగధగా మెరిసే ఒక దివ్య సింహాసనాన్ని తెప్పించాడు. ఆ సింహాసనము యొక్క వర్ణన చేయతరము కాదు. బ్రాహ్మణులందరికీ శిరస్సు వంచి నమస్కరించి రాముడు దానిపైన ఆసీనులయ్యాడు.

955 ప్రథమ తిలక బసిష్ఠ ముని కీన్హా. పుని సబ బిప్రన్హ ఆయసు దీన్హా. 7.12.C5
956 సుత బిలోకి హరషీం మహతారీ. బార బార ఆరతీ ఉతారీ. 7.12.C6

ముందుగా గురు వశిష్ఠుడు రాముడికి తిలకాన్ని దిద్దారు. పిమ్మట తక్కిన బ్రాహ్మణులందరినీ తిలకం దిద్దమని ఆగ్యాపించారు. రాజసింహాసనం పై కూర్చున్న పుత్రుడిని చూసిన రాజమాతలందరూ చాలా సంతోషము పొందారు. వారు పదే-పదే హారతులు ఇచ్చారు.

957 బైనతేయ సును సంభు తబ ఆయే జహ రఘుబీర. 7.13b.D1
958 బినయ కరత గదగద గిరా పూరిత పులక సరీర. 7.13b.D2

కాకభుశుండి అన్నారు, "ఓ గరుడా! వినండి, ఆ సమయంలో శివుడు రఘువీరుడి వద్దకు వెళ్ళారు. ఆయన శరీరము పులకించింది. గద్గదమైన కంఠం తో స్తుతించసాగారు."

959 బార బార బర మాగవు హరషి దేహు శ్రీరంగ. 7.14a.D1
960 పద సరోజ అనపాయనీ భగతి సదా సతసంగ. 7.14a.D2

"ఓ శ్రీపతే! నేను ముమ్మాటికీ మీ చరణకమలముల పట్ల అచంచలమైన భక్తి కలిగి ఉండేలా, మీ భక్తుల సత్సాంగత్యం నాకు సర్వదా ఉండాలని కోరుకుంటా, నాకు ఆనందముగా ప్రసాదించండి."

961 బ్రహ్మానంద మగన కపి సబ కేం ప్రభు పద ప్రీతి. 7.15.D1
962 జాత న జానే దివస తిన్హ గయే మాస షట బీతి. 7.15.D2

వానరులందరూ ప్రభువు పాదాలలో ప్రేమ కారణంగా బ్రహ్మానందంలో పొందుతున్నారు. గడుస్తున్నా రోజులను ఎవరు గమనించలేదు. ఈ విధంగా ఆరు నెలలు గడిచిపోయాయి.

963 తబ రఘుపతి సబ సఖా బోలాయే. ఆయి సబన్హి సాదర సిరు నాయే. 7.16.C2

అపుడు రాముడు తన మిత్రులందరినీ పిలిపించాడు. వచ్చినవారందరూ శిరస్సు వంచి నమస్కరించారు.

964 పరమ ప్రీతి సమీప బైఠారే. భగత సుఖద మృదు బచన ఉచారే. 7.16.C3
965 తుమ్హ అతి కీన్హ మోరి సేవకాయీ. ముఖ పర కేహి బిధి కరౌం బడాయీ. 7.16.C4
మిక్కిలి మక్కువతో ప్రభువు వారందరినీ తన వద్ద కోర్చోబెట్టుకున్నాడు. భక్తులకు సుఖాన్ని కలిగించే మాటలు పలికారు, "మీరందరూ నా కోసం శ్రమించారు, మీ గూర్చి మీ ఎదుట ఎలా ప్రశంసించేది."

966 తాతే మోహి తుమ్హ అతి ప్రియ లాగే. మమ హిత లాగి భవన సుఖ త్యాగే. 7.16.C5
967 సబ కే ప్రియ సేవక యహ నీతీ. మోరేం అధిక దాస పర ప్రీతీ. 7.16.C8
"నా హితము కొరి మీరు మీ ఇల్లు, సుఖాలన్నీ వదిలి వచ్చారు. అందువల్ల మీరు నాకు అత్యంత ప్రియమైనవారు అయ్యారు. సేవకులు అందరికీ ప్రియమైనప్పటికీ, అది సహజమే అయినా నాకు మాత్రము వారి పై విశేషమైన ప్రేమ ఉంది."

968 తబ ప్రభు భూషన బసన మగాయే. నానా రంగ అనూప సుహాయే. 7.17.C5
పిమ్మట ప్రభువు వారికందరి కొరకు రంగు-రంగుల అందమైన దుస్తులు, ఆభరణములను తెప్పించారు.

969 జామవంత నీలాది సబ పహిరాయే రఘునాథ. 7.17a.D1
970 హియ ధరి రామ రూప సబ చలే నాయి పద మాథ. 7.17a.D2
జాంబవంతుడు మరియు నీలునికి, మిగతా వారందరికీ రాముడు స్వయముగా ఆభరణములను, వస్త్రములను అలంకరించారు. వారందరూ హృదయములో రాముని స్వరూపాన్ని పదులు పరుచుకుని, అతని పాదాలు కు శిరస్సు వంచి నమస్కరించుకుని వారి-వారి నివాసములకు బయలుదేరారు.

971 తబ సుగ్రీవ చరన గహి నానా. భాంతి బినయ కీన్హే హనుమానా. 7.19.C7
972 దిన దస కరి రఘుపతి పద సేవా. పుని తవ చరన దేఖిహవు దేవా. 7.19.C8
అపుడు వానరరాజు సుగ్రీవుని పాదాలను పట్టుకొని అనేకరకాలుగా ప్రార్థిస్తూ హనుమంతుడన్నాడు, "ఓ దేవా! పది రోజులు రఘునాథుడి పాద సేవ చేసే భాగ్యం కలిగించండి, పిమ్మట నేను మీ పాదాలను దర్శించుకుంటాను."

973 పున్య పుంజ తుమ్హ పవనకుమారా. సేవహు జాయి కృపా ఆగారా. 7.19.C9
సుగ్రీవుడన్నాడు, "ఓ పవనపుత్రా! నీవు పుణ్యాత్ముడవు, వెళ్లి కృపానిధి రామచంద్రుని సేవ చేసుకో."

974 పుని కృపాల లియో బోలి నిషాదా. దీన్హే భూషన బసన ప్రసాదా. 7.20.C1
975 తుమ్హ మమ సఖా భరత సమ భ్రాతా. సదా రహేహు పుర ఆవత జాతా. 7.20.C3
పిమ్మట కృపాలు రాముడు నిషాదరాజు అయిన గుహుడిని పిలిపించి, అతడికి ఆభరణములను, వస్త్రములను ప్రసాదించి అన్నాడు, "నీవు నా మిత్రుడవు, భరతుని వలే సోదరుడవు, అయోధ్యాపురమునకు ఎల్లప్పుడూ వస్తూ-పోతూ ఉండు."

976 రామ రాజ బైఠేం త్రైలోకా. హరషిత భయే గయే సబ సోకా. 7.20.C7
రామచంద్రుడు రాజు కావటం తో ముల్లోకాల లో ప్రజలందరూ పులకించారు. వారి సమస్త దుఃఖములు, శోకములు నశించాయి.

977 బరనాశ్రమ నిజ నిజ ధరమ నిరత బేద పథ లోగ. 7.20.D1
978 చలహిం సదా పావహిం సుఖహి నహిం భయ సోక న రోగ. 7.20.D2
అందరూ వారి-వారి వర్ణము, ఆశ్రమ ధర్మములను ఆచరించి ఉంటారు. వేదాల సూచనలను అనుసరిస్తూ సర్వదా సుఖాన్ని అనుభవిస్తూ ఉంటారు. వారికి భయము కానీ శోకము కానీ రోగము కానీ ఉండవు.

979 రామ రాజ నభగేస సును సచరాచర జగ మాహిం. 7.21.D1
980 కాల కర్మ సుభావ గున కృత దుఖ కాహుహి నాహిం. 7.21.D2
కాకభుశుండి అన్నాడు, "ఓ పక్షిరాజా గరుడా! వినండి! రాముని రాజ్యములో చేతనాచేతనముల జగత్తులో కాలము, కర్మము, స్వభావము, గుణములతో కలిగే దుఃఖములు ఎవరినీ బాధించవు."

981 భూమి సప్త సాగర మేఖలా. ఏక భూప రఘుపతి కోసలా. 7.22.C1
982 రామ రాజ కర సుఖ సంపదా. బరని న సకయి ఫనీస సారదా. 7.22.C6
భూమి కి సప్త సముద్రాలు మేఖలా వలే ఉంటాయి, అట్టి భూమి లో, కొసలదేశం లో రాముడు ఒక్కగానొక్క రాజుగా ప్రసిద్ధి చెందాడు. రామరాజ్యంలోని సుఖ-సమృద్ధిని శేషుడు, సరస్వతి కూడా వర్ణించలేరు.

983 సబ ఉదార సబ పర ఉపకారీ. బిప్ర చరన సేవక నర నారీ. 7.22.C7
984 ససి సంపన్న సదా రహ ధరనీ. త్రేతాం భయి కృత్జుగ కై కరనీ. 7.23.C6

అందరు స్త్రీ-పురుషులు ఉదారులు, పరోపకారులు, బ్రాహ్మణుల పాదాలకు సేవకులు వలే ఉంటారు. ఇక్కడి పొలాలు శస్యశ్యామలముగా ఉంటాయి. త్రేతాయుగము లో సత్యయుగము వంటి వాతావరణము ఏర్పడింది.

985 రామ కరహిం భ్రాతన్హ పర ప్రీతీ. నానా భాంతి సిఖావహిం నీతీ. 7.25.C3
986 హరషిత రహహిం నగర కే లోగా. కరహిం సకల సుర దుర్లభ భోగా. 7.25.C4

రాముడు తన అన్నదమ్ములను అమితముగా ప్రేమిస్తాడు. వారికి ఎన్నో విధాలైన నీతులను బోధిస్తాడు. నగరవాసులందరూ ఆనందముగా ఉంటారు. వారు, దేవతలకు కూడా దుర్లభమైన సుఖములను పొందుతున్నారు.

987 దుయి సుత సుందర సీతాం జాయే. లవ కుస బేద పురానన్హ గాయే. 7.25.C6
988 దోవ్ బిజయీ బినయీ గున మందిర. హరి ప్రతిబింబ మనహుం అతి సుందర. 7.25.C7

సీత, లవ, కుశ అనే ఇద్దరు పుత్రులకు జన్మనిచ్చింది, వేదాలు వారిని గూర్చి వర్ణిస్తుంది. ఇరువురు యోధులు, వినయశీలులు, సద్గుణములు కలిగినవారు, సుందరాంగులు, రాముని ఛాయ వలె అగుపిస్తారు.

989 గ్యాన గిరా గోతీత అజ మాయా మన గున పార. 7.25.D1
990 సోయి సచ్చిదానంద ఘన కర నర చరిత ఉదార. 7.25.D2

ఎవరైతే జ్ఞానము, వాక్, ఇంద్రియాలకు అతీతముగా ఉంటాడో, మాయా, మనసు, గుణములకు అతీతుడైనవాడో, అట్టి సచ్చిదానంద భగవంతుడు శ్రేష్ఠమైన మానవలీలలు చేస్తాడు.

991 గిరిజా సునహు బిసద యహ కథా. మైం సబ కహీ మోరి మతి జథా. 7.52.C1
992 రామ చరిత సత కోటి అపారా. శ్రుతి సారదా న బరనై పారా. 7.52.C2

శివుడు, "ఓ పార్వతి! నేను నీకు ఈ నిర్మలమైన కథను నా బుద్ధిని అనుసరించి చెప్పాను. రామచంద్రుని చరితము నూరు కోట్లు, అనగా అనంతమైనది, వేదములు, సాక్షాత్తూ శారదాదేవి కూడా వాటి వ్యక్త పరచటానికి అసమర్థులు అవుతారు," అని అన్నారు.

993 రామ అనంత అనంత గునానీ. జన్మ కర్మ అనంత నామానీ. 7.52.C3
994 బిమల కథా హరి పద దాయనీ. భగతి హెూయి సుని అనపాయనీ. 7.52.C5
రాముడు అతని గుణములు అనంతము, జన్మ-కర్మములు, అతని నామము కూడా అనంతము. ఈ పవిత్ర కథ ప్రభువు యొక్క పరమపదమునకు చేర్చునట్టిది. ఈ కథా శ్రవణము తో అమిత భక్తి కలుగుతుంది.

995 భవ సాగర చహ పార జో పావా. రామ కథా తా కహ దృఢ నావా. 7.53.C3
996 రామ కథా గిరిజా మైం బరనీ. కలి మల సమని మనోమల హరనీ. 7.129.C1
భవసాగరాన్ని ఈదుటకై రామకథ ఒక దృఢమైన ఓడ వలే సహాయపడుతుంది. శివుడన్నాడు, "ఓ గిరిజా! నేను కలియుగములో పాపములను నాశనము చేసే, మనసు లోని మాలిన్యమును దూరం చేయగల రామకథ ను వర్ణించాను."

997 రఘుబంస భూషన చరిత యహ నర కహహిం సునహిం జే గావహీం. 7.130.X13
998 కలి మల మనోమల ధోయి బిను శ్రమ రామ ధామ సిధావహీం. 7.130.X14
ఎవరైతే రఘువంశ భూషణుడు రామచంద్రుడి కథను చెబుతాడో, వింటాడో, పాడుతాడో, రాస్తాడో, వారు కలియుగమునందు పాపము, మాలిన్యమును కడిగి, శ్రమ లేకుండగానే ప్రభు రాముని చరణాలకు చేరుకొనెదరు.

999 సత పంచ చౌపాయి మనోహర జాని జో నర ఉర ధరై. 7.130.X15
1000 దారున అబిద్యా పంచ జనిత బికార శ్రీరఘుబర హరై. 7.130.X16
ఎవరైతే ఐదు లేక ఏడు చౌపాయిలను హృదయంగం చేసుకుంటారో, వారికి ఐదు రకాల అవిద్యలు (కామం, క్రోధం, లోభం, మోహం, మత్సరం) నుండి వచ్చే వికారాలను రామచంద్రుడు ముక్తి ని కలిగిస్తాడు.

1001 సుందర సుజాన కృపా నిధాన అనాథ పర కర ప్రీతి జో. 7.130.X17
1002 సో ఏక రామ అకామ హిత నిర్బాన ప్రద సమ ఆన కో. 7.130.X18
తులసీదాసు అంటారు, "అందమైన, సుశీలుడు, కృపానిధీ, అనాథాలపై ప్రేమ చూపేవాడు కేవలం ప్రభు రాముడు. వీరి వలే నిస్వార్థమైన హితము కోరువారు, మోక్షాన్ని కలిగించేవాడు ఇంకొకరు లేరు?"

1003 జాకీ కృపా లవలేస తే మతిమంద తులసీదాసహూం. 7.130.X19
1004 పాయో పరమ బిశ్రాము రామ సమాన ప్రభు నాహీం కహూం. 7.130.X20

అతి స్వల్ప బుద్ధి, మందబుద్ధి కలవాడిని నేను, తులసీదాస్ కు పరమ శాంతి ని ప్రసాదించేరు. ఆ ప్రభు రాముని సమానమైన వాడు ఇంకొకరు లేరు.

1005 మో సమ దీన న దీన హిత తుమ్హ సమాన రఘుబీర. 7.130a.D1
1006 అస బిచారి రఘుబంస మని హరహు బిషమ భవ భీర. 7.130a.D2

ఓ రఘువీరా! నా వంటి దీనుడు ఎవడు లేడు, మీ వంటి దీనబంధు కూడా ఎవరూ లేరు. ఈ విధంగా ఆలోచించి హే రఘువంశపు మణి! నా జన్మ-మృత్యు గల దుఃఖ భయాలను హరించండి.

1007 కామిహి నారి పిఆరి జిమి లోభహి ప్రియ జిమి దామ. 7.130b.D1
1008 తిమి రఘునాథ నిరంతర ప్రియ లాగహు మోహి రామ. 7.130b.D2

ఏ విధముగా కాముకుడైన పురుషుడికి స్త్రీ ప్రియమైనదో, లోభికి ధనము ప్రియమైనదో, ఓ రఘునాథ! అదేవిధముగా మీరు నాకు ప్రియముగా ఉండాలి.

శ్రీరామాయణ హారతి

ఆరతి శ్రీరామాయనజీ కీ. కీరతి కలిత లలిత సియ పీ కీ.

గావత బ్రహ్మాదిక ముని నారద. బాలమీక బిగ్యాన బిసారద.
సుక సనకాది సేష అరు సారద. బరని పవనసుత కీరతి నీకీ. 1
ఆరతి శ్రీరామాయనజీ కీ ...

గావత బేద పురాన అష్టదస. ఛఓ స్సాస్త్ర సబ గ్రంథన్ కో రస.
ముని జన ధన సంత్న కో సరబస. సార అంస సంమత సబ హీ కీ. 2
ఆరతి శ్రీరామాయనజీ కీ ...

గావత సంతత సంభు భవానీ. అరు ఘటసంభవ ముని బిగ్యానీ.
బ్యాస ఆది కబిబర్జ బఖానీ. కాగభుసుండి గరుడ కే హీ కీ. 3
ఆరతి శ్రీరామాయనజీ కీ ...

కలిమల హరని బిషయ రస ఫీకీ. సుభగ సింగార ముక్తి జుబతీ కీ.
దలన రోగ భవ మూరి అమీ కీ. తాత మాత సబ బిధి తులసీ కీ. 4
ఆరతి శ్రీరామాయనజీ కీ ...

శ్రీరామాయణ హారతి

ఇది రామాయణం హారతి, సీతాపతి రాముని అందమైన, మధురమైన కీర్తి.

ఈ హారతిని బ్రహ్మాది దేవతలు, ఋషి నారదుడు, అత్యున్నత శాస్త్రవేత్త వాల్మీకి, శుకదేముడు, సనకాది, శేషనాగు, సరస్వతి పాడారు, వీరి కీర్తిని హనుమంతుడు అందంగా వర్ణించాడు, మేము ఆ రామాయణం హారతి ని పాడుతున్నాము. 1

నాలుగు వేదాలు, పద్దెనిమిది పురాణాలు, ఆరు శాస్త్రాలు, అన్ని గ్రంధాల సారాంశము ఇందులో ఇమిడి ఉంది, ఇది ఋషుల సంపద, సాధువుల సమస్తము, అందరి సారాంశము, అభిప్రాయాలు కలిగి ఉన్నాయి, అలాంటి రామాయణం హారతి మేము చేస్తాము. 2

శివ-పార్వతులు ప్రతిరోజూ దీన్నిపాడుతారు, గ్యాని ముని శ్రేష్ఠుడైన అగస్త్యుడు, వ్యాసులు వారు, శ్రేష్ఠ కవులచే స్తుతించబడ్డా, కాగభుశుండి, గరుడు హృదయంలో ఎల్లప్పుడూ నివసించే, శ్రీరాముని రామాయణం హారతి మేము చేస్తాము. 3

ఈ హారతి మానవులను కలియుగ ఇంద్రియ సుఖాల నుండి విముక్తి చేస్తుంది, ఇది ముక్తి రూపము పొందిన స్త్రీ యొక్క అందమైన అలంకరణ, అంటే ఇది మానవులను బాహ్యాడంబరాల నుండి విముక్తి చేసి, అంతర్గత సౌందర్యాన్ని ఇస్తుంది మరియు అన్ని రోగాల నుండి మానవులను విముక్తి చేసే అమృత మూలిక వంటిది. తులసీదాస్ ఇట్లనెను- ఈ హారతి ని నేను అన్నివిధాలుగా తల్లిదండ్రులుగా భావిస్తాను, అందుకే మేము రామాయణం హారతి చేస్తాము. 4

శ్రీ రామ స్తుతి

శ్రీ రామచంద్ర కృపాళు భజు మన హరణ భవ భయ దారుణం.
నవకంజ లోచన కంజ ముఖ కర కంజ పద కంజారుణం. 1

కందర్ప అగణిత అమిత ఛవి నవ నీల నీరజ సుందరం.
పటపీత మానహు తడిత రుచి శుచి నౌమి జనక సుతావరమ్. 2

భజు దీన బంధు దినేశ దానవ దైత్యవంశనికందనం.
రఘునంద ఆనందకంద కౌశల చంద దశరథ నందనం. 3

శిర ముకుట కుండల తిలక చారు ఉదార అంగ విభూషణం.
ఆజానుభుజ శరచాపధర సంగ్రామ జిత కరదూషణం. 4

ఇతి వదతి తులసీదాస శంకర శేష ముని మాన రంజనం.
మమ హృదయకంజ నివాస కురు కామాదిఖలమంజనం. 5

మను జాహీ రచేయు మిల్హి సో బరు సహజ సుందర సావరో.
కరునా నిధాన సుజాన సీలు సానేహు జానత రావ్రో. 6

ఏహి భాంతి గౌరి ఆసీస సుని సియ సహిత హియ హారశీ అలీ.
తులసీ భవానీహి పూజి పూని పూని ముదిత మన మందిర చలీ. 7

జాని గౌరి అనుకూల సియ హియ హారశు న జాయి కహి.
మంజుల మంగళ బామ అంగ ఫర్కాన లగే.

సియావర రామచంద్ర జీ కీ జై

శ్రీ రామ స్తుతి

ఓ మనసా! దయామయుడైన శ్రీ రామచంద్రుని ఆరాధించు. అతను ప్రపంచంలోని జనన-మరణాల దారుణ మైన భయాన్ని తొలిగిస్తారు. అతని నేత్రాలు నవ వికసించిన కమలం వంటివి. ముఖము-చేతులు, పాదాలు ఎర్ర కమలం లాంటివి. 1

అతని సౌందర్యం శతకోటి మన్మథుల కంటే గొప్పది. అతని శరీరము కొత్త నీలి మేఘంలా అందంగా ఉంది. పీతాంబరుని మేఘంలాంటి శరీరం మెరుపులా మెరుస్తోంది. జనక రాజు కుమార్తె సీతాపతి రాముని పవిత్ర రూపమునకు నమస్కారాలు చేస్తున్నాను. 2

ఓ మనసా! దీనబంధువు, సూర్యుని వంటి ప్రకాశవంతుడు, దానవులు, రాక్షసుల వంశాన్ని సమూలంగా నాశానం చేసినవారు, ఆనందకందుడు కోసల దేశం వలె ఆకాశంలో స్వచ్ఛమైన చంద్రుని వలె దశర్థానంద రాముని పూజించండి. 3

అతని నుదుట రత్నాలు పొదిగిన కిరీటం, చెవిపోగులు, నుదుట తిలకం, శరీరంలోని ప్రతి అంగము అందమైన ఆభరణాలతో అలంకరించి ఉన్నాయి. అతని చేతులు మోకాళ్ల వరకు పొడవుగా ఉన్నాయి. వారు విల్లు-బాణాలు ధరించివున్నారు, యుద్ధంలో ఖర-దూషణను జయించినవారు. 4

శివుడు, శేషుడు, ఋషుల హృదయాలను ప్రసన్నం చేసినవారు, కామ, క్రోధ, లోభ అనే శత్రువులను నాశనం చేసేవాడు. రఘునాధుడు ఎల్లప్పుడూ నా హృదయమనే కమలంలో నివసించాలని తులసీదాస్ ప్రార్థిస్తున్నాడు. 5

గౌరీ సీత తో ఇట్లనెను- ఎవరిలో ని మనసు ముడిపడి ఉన్నదో, అదే అందమైన శ్యామ వర్ణ వరుడను (రామచంద్రుడు) నీవు పొందుతావు. దయా మయుడు, సర్వజ్ఞుడు అయినవాడు, శీలము స్నేహము తెలిసినవాడు. 6

ఈ విధముగా గౌరీ దేవీ దీవెనలు విని జానకీ సమేతముగా స్నేహితులందరూ తమ హృదయాల్లో ఆనందాన్ని పొందారు. తులసీదాస్ అంటారు- భవానీ ని పదే-పదే ఆరాధించిన తదుపరి సీత సంతోషకరమైన హృదయంతో రాజభవనానికి తిరిగి వచ్చింది. 7

గౌరీ దేవీ అనుకూలమని తెలిసినప్పుడు సీత హృదయంలో కలిగిన ఆనందం చెప్పలేనిది. అందమైన శుభాలకు మూలమైన ఆమె ఎడమ భాగము అదురుతున్నాయి.

పుస్తకం లో వచ్చిన పేర్ల పట్టిక

అంగదుడు : వాలి కుమారుడు

అగస్తి (అగస్త్యుడు) : ఒక ఋషి

అచ్చా కుమార్ (అక్షయ కుమార్) : రావణుని ఒక కుమారుడు

అజ : బ్రహ్మ

అత్రి : ఒక ఋషి

అనంత : లక్ష్మణుడు

అనసూయ : అత్రి భార్య

అవధ్ : అయోధ్యా, రాముని జన్మస్థలం

అవధ్పూర్ : అయోధ్యా

అవధాపూరీ : అయోధ్యా

అశోక్ బన్ : అశోకవనం (రావణుడు సీతను ఉంచిన స్థలం)

అహల్యా : గౌతమ ఋషి భార్య

ఇంద్రజిత్తు :మేఘనాథుడు

ఇందిరా : విష్ణుపత్ని లక్ష్మి

ఇందు : చంద్రుడు

ఇంద్రజిత్తు : మేఘనాథుడు

ఈసా(ఈష్): శివుడు

ఉమా : పార్వతి

కపట మృగం : మారీచుడు కపట వేషంలో ఉన్న జింక

కపిరాయ్ : కపిరాజు, వానరుల రాజు, సుగ్రీవుడు

కపీష్ : సుగ్రీవుడు, హనుమంతుడు

కాకభుశుండి : కాకి రూపం లోని రాముని భక్తుడు, ఇతను గరుడునికి రాముని కథ వినిపించాడు.

కుంభకర్ణుడు : రావణుడి చిన్న తమ్ముడు

కుంబజుడు : అగస్త్య ఋషి

కుశ : సీతా-రాముల పెద్ద కుమారుడు

కేవట్ : రాముని గంగ దాటించిన నావికుడు

కైకేయి : దశరథ మహారాజు చిన్న భార్య, భరతుని తల్లి

కైకేయ సుత : కైకేయి

కోసలపతి : రాముడు

కోసలపురం : కోసల రాజధాని అయోధ్య

కోసలాధీశుడు : రాముడు

కోసలేసుడు : కోసలదేశ రాజు, దశరథుడు, రాముడు

కౌశిక్ : విశ్వామిత్రుడు

ఖగేశుడు : పక్షుల రాజు, విష్ణు భగవానుని వాహనం, గరుడు

ఖరుడు : ఒక రాక్షసుడు

ఖర దూషణులు : ఖరుడు మరియు దూషణుడు అనే రాక్షసులు

ఖరారీ : ఖర రాక్షసుని శత్రువు, రాముడు

గణ నాయకుడు : గణేశుడు, వినాయకుడు

గణపతి : గణేశుడు

గణేశు : శివ పార్వతుల పుత్రుడు, తొలి పూజ అధికారి దేవుడు

గాధి తనయుడు : గాధి పుత్రుడు విశ్వామిత్రుడు

గిరిజా : పార్వతి

గిరివర రాయ్ : హిమాలయాలు

గీదపతి : గద్ద రాజు, జటాయువు

గీధరాజు : జటాయువు

గుహుడు: శృంగవేర్పుర రాజు

గోదావరి : ఒక నది, ఈ నది తీరాన రాముని పంచవటి నిర్మించబడింది
గౌతముడు : ఒక ఋషి
గౌరీ : పార్వతి

చతురాననుడు : బ్రహ్మ, నాలుగు ముఖములు కలిగిన వాడు
చిత్రకూట పర్వతం : రాముని నివాసం చేయబడ్డ ప్రదేశం లోని పర్వతం
చూడామణి : తల మీద ధరించు ఒక ఆభరణం, సీత దాన్ని తన గుర్తుగా హనుమంతునికి ఇచ్చింది
క్షీర సాగరం: భగవంతుడు విష్ణు, లక్ష్మి ల నివాస స్థానం
జటాయు : ఒక గద్ద, సీతను రావణుని నుండి రక్షించేందుకు ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయిన పక్షి
జనకుడు : సీత తండ్రి
జానకి : సీత
జాంబవంతుడు : ఋక్ష జాతి రాజు, రాముని సైన్యం లోని అనుభవం కలిగిన యోధుడు

తాటకి : ఒక రాక్షసి పేరు
తులసీదాసు : రామచరితమానస్ రచయిత
తులసీ : తులసీదాసు
త్రికూట : మూడు పర్వతముల సమూహము, దాని మీద లంక నిర్మించబడింది
త్రిపురారి : శివుడు
త్రిశిరా : ఒక రాక్షసుడు
త్రిశిరారి : త్రిశిరా అనే రాక్షసుని శత్రువు శ్రీ రాముడు
దండకవనం: ఈ అడవి లోనే రాముని నివాస స్థానం అయిన పంచవటి ఉండేది.
దశకంఠుడు : రావణుడు
దశరథుడు : రాముని తండ్రి
దశరథు : రాముని తండ్రి

దశ శిరస్సు: రావణుడు
దిగ్గజులు : దిశల లోని ఏనుగులు
దూషణుడు : ఒక రాక్షసుడు
నంది గ్రామం : అయోధ్య సమీపం లోని ఒక పల్లె, భరతుడు రాముని వనవాస సమయం లో 14 సంవత్సరాలు నివసించిన ప్రదేశం
నభగేశుడు: గరుడు
నలుడు : విశ్వకర్మ యొక్క వానర పుత్రుడు, తన సోదరుడు నీలుని తో కలసి సముద్రానికి సేతువు కట్టాడు / వంతెన నిర్మించాడు

పంచవటి: గోదావరి తీరాన ఒక ప్రదేశం, రాముని ఆశ్రమం ఉన్న ప్రదేశం, ఇక్కడి నుండి రావణుడు సీతను అపహరించింది
పంపా : ఒక సరోవరం పేరు
పరశురాముడు : విష్ణువు యొక్క ఆరవ అవతారం
పవన కుమారుడు : హనుమంతుడు
పవనసుతుడు : హనుమంతుడు
పురారి : త్రిపురారి, శివుడు
ప్రవర్షణుడు : ఒక పర్వతం పేరు
ప్రభంజనుడు : వాయువు
ప్రభంజన సుతుడు : ఆంజనేయుడు
ప్రయాగ : గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ స్థలం
ఫణీశుఁడు : శేషుడు
వశిష్ఠుడు : ఒక ఋషి, శ్రీరాముని గురువు, అయోధ్య రాజగురువు
వశిష్ఠుడు : ఒక ఋషి
వామదేవుడు : ఒక ఋషి
వాల్మీకి : ఆదికవి, శ్రీ రామాయణం రచించిన కవి
వాలి: కిష్కింద రాజు, సుగ్రీవుని అన్న, అంగదుడి తండ్రి

బాలికుమారుడు : అంగదుడు

బాలి : వాలి

బాలి తనయుడు : అంగదుడు

విదేహ నగరం: జనకపురం

విభీషణుడు: రావణుడి చిన్న సోదరుడు

విరించి : బ్రహ్మ

విరాధుడు : ఒక రాక్షసుడు

విశ్వామిత్రుడు: ఒక ఋషి, ఇతను శ్రీరాముని తన ఆశ్రమ రక్షణ కొరకు తీసుకొని వెళ్ళాడు

వీర ఘాతిని : ఒక శస్త్రము పేరు

వైదేహి : సీత

వైనతేయుడు : గరుడు

బ్రహ్మ : పరమ సత్యం, జగత్తు లోని సారం

భరతుడు : కైకేయి పుత్రుడు

భరతు : భరతుడు

భరద్వాజుడు : ఒక ఋషి

భవానీ : పార్వతి

భృగుపతి : పరుశురాముడు

భౌముడు : మంగళవారం

మంధర : కైకేయి దాసి

మందాకినీ : ఒక నది పేరు, ఈ నది తీరాన శ్రీరాముడి ఆశ్రమం ఉండేది

మధుమాసం: కాచిత్రమాసం

మదనుడు : కామదేవుడు

మహేశుడు : శివుడు

మారీచుడు: ఒక రాక్షసుడు, తాటకి పుత్రుడు, రావణుడి మామ

మారీచా : మారీచుడు

మారుసుతుడు: హనుమంతుడు

మిథిలాపతి: రాజా జనకుడు
మిథిలేశుడు: జనకుడు
మేఘనాథుడు: రావణుడి కుమారుడు
మైనాకుడు: ఒక పర్వతం పేరు, సముద్రం లోని పర్వతం

రఘుకుల నాథుడు: శ్రీరాముడు
రఘుకుల భానుడు : శ్రీరాముడు
రఘునాయకుడు: శ్రీరాముడు
రఘుపతి: శ్రీ రాముడు
రఘువరుడు: శ్రీరాముడు
రఘువీరుడు: శ్రీ రాముడు
రఘురాయి : శ్రీ రాముడు
రామానివాసా : శ్రీరాముడు
రామాపతి: శ్రీరాముడు
రాముడు: విష్ణువు అవతారం, శ్రీ రామాయణం యొక్క నాయకుడు
శ్రీరామచంద్రుడు: శ్రీరాముడు
రామచరితమానస్ : తులసీదాస్ ద్వారా లిఖించబడిన మహాకావ్యం
రాము : రాముడు
రామేశ్వరం: రాముడు ప్రతిష్ఠించిన శివ లింగం, జ్యోతిర్లింగాలలో ఒకటి
రావణ్ : రావణుడు
రాహువు : ఒక గ్రహం పేరు, చంద్రుని కప్పివేసే గ్రహం
రిపు దమనుడు: శత్రుఘ్నుడు
ఋష్యమూక : ఒక పర్వతం పేరు, సుగ్రీవుడి నివాస స్థలం
రీచపతి : ఎలుగుబంటి రాజు, జాంబవంతుడు
రీచేషుడు : జాంబవంతుడు
లంక : రావణుడు పరిపాలించు ఒక ద్వీపము

లంకాపతి : రావణుడు, విభీషణుడు
లంకిణి : రావణుడి ద్వారపాలిక
లఖన్ : దశరథుడి పుత్రుడు, సుమిత్ర పెద్ద కొడుకు, రాముని తమ్ముడు
లక్షను : లక్ష్మణుడు
లచిమన్ : లక్ష్మణుడు
లవ : సీతా రాముల చిన్న కొడుకు
లింగ: శివలింగం

శ్రీ: సీత
శృతి : వేదములు
షడాననుడు : శివుని కుమారుడు కార్తికేయ, తారకాసుర సంహారం చేసిన వారు
శంకరుడు : శివుడు
సంపాతీ : జటాయువు యొక్క అగ్రజుడు (అన్న)
శంభు : శివుడు
శృంగబేర్పూర్ : ఒక నగరం పేరు, నిషాదరాజు గుహుడు ఇక్కడ రాజు గా ఉండేవాడు
శృంగి : ఒక ఋషి పేరు, ఇతను దశరథ మహారాజు చేత పుత్రకామేష్టి యజ్ఞం చేయించాడు, దశరథుని అల్లుడు
శుక్రుడు : ఇంద్రుడు
సత్యానంద్ : జనక మహారాజు గారి పురోహితుడు
శత్రుఘ్ను : సుమిత్ర చిన్న కొడుకు, రామ, లక్ష్మణ్, భరతునికి తమ్ముడు
శబరి : శ్రీరాముని భక్తురాలు, రాముని ద్వారా నవవిధ భక్తి ఉపదేశం పొందిన భక్తురాలు
సరయు : సరయు నది
సహస్ర బాహు : వెయ్యి భుజాలు కలిగిన ఒక రాజు, అతడిని పరశురాముడు వధించాడు
శారదా : సరస్వతి
సియా : సీత
సియాపతి : శ్రీరాముడు

శివ: శివుడు

సుగ్రీవా: సుగ్రీవుడు

సుతీక్షన్ : అగస్త్య ఋషి యొక్క ఒక శిష్యుడు

సూర్పణఖ: రావణుడి చెల్లెలు

సుబాహు : ఒక రాక్షసుడు

సుమంత్రు : సుమంత్రుడు

సుమిత్ర : దశరథుని రెండవ భార్య

సురపతి : ఇంద్రుడు

సరసరి : గంగా నది

సురసా : పాముల మాత

సురేష్ : ఇంద్రుడు

సుషేణుడు : లంక వైద్యుడు

సుషేనా : సుషేణుడు

సూపణఖా : శూర్పణఖ

సౌమిత్రి : లక్ష్మణుడు

హనుమంతుడు : ఆంజనేయుడు

హనుమంతా : ఆంజనేయుడు

హనుమాన్: హనుమంతుడు

హర : శివుడు

హరి : భగవంతుడు, విష్ణువు, పరమాత్మ

రమణీయం ..కమనీయం

రాముడు నడచిన ధర్మ మార్గమే 'శ్రీమద్రామాయణం'. అన్ని యుగాలలో, అన్ని తరాల వారూ అనుసరించాల్సిన మార్గదర్శకాలు రామ కథ లో ఉన్నాయి. వాటిలో మహా భక్తులు తులసీ దాసు గారు రాసిన 'రామచరితమానస్' అనేక శతాబ్దాలు గడచినా ప్రజల నాల్కల మీద నిలిచిపోయింది. నిత్య పారాయణ గ్రంథంగా పూజలందుకుంటోంది. కారణం- అది పరిపూర్ణ భక్తి, సంపూర్ణ శరణాగతి, అనన్యసామాన్య అంకిత భావాల త్రివేణీసంగమం! పండితుల మెప్పు కోసమో, పాండిత్య ప్రదర్శన కోసమో కాకుండా తులసీదాసు గారు తాను త్రికరణ శుద్ధిగా నమ్మిన రాముడి కథను జనసామాన్యానికి చేరువ చేస్తూ, 'అవధి' మాధ్యమంలో ఆవిష్కరించడం వల్ల, ఔత్తరాహికుల ఇంటింటి పారాయణ గ్రంథంగా 'రామచరితమానస్' నేటికీ పూజలందుకుంటోంది. అటువంటి బృహత్కావ్యాన్ని మాన్యులు శ్రీ ఓం ప్రకాష్ గుప్తా గారు ఏడు కాండల లోని ఆణిముత్యాలను 1008 పంక్తులలో ఏర్చి, కూర్చి, క్లుప్తంగా అందించారు. ఆ మూలాన్ని శ్రీమతి సి.కామేశ్వరి, శ్రీమతి ఆర్. ఉమా శర్మగార్లు తెలుగులో అనువదించారు. ఆ ప్రయత్నంలో భాగంగా, జన సామాన్యానికి తన రామాయణ కృతి అర్థం కావాలన్న తులసీ దాసు గారి సంకల్పాన్ని వీరు సంపూర్ణంగా దృష్టిలో ఉంచుకున్నారు. ఆ మహానుభావుడి మార్గాన్ని అనుసరిస్తూ- సామాన్య పాఠకులకు సైతం సుబోధకమయేలాగా, సులభ సుందరమైన తెలుగులో మనకు అందించారు. వీరి ప్రయత్నాన్ని అభినందిస్తూ, ఆశీర్వదిస్తూ,

శ్రీరామ రక్ష......... సర్వ జగద్రక్ష.........

ఓలేటి శ్రీనివాసభాను
హైదరాబాద్

US $5.45

ISBN 978-1-960627-01-8
9 781960 627018